ఆంధ్రజ్యోతి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
బుధవారం 16 ఆగస్టు 2017 16



దుత్తలూరులో 100 అడుగుల జెండాతో ప్రదర్శన

ప్రజల భాగస్వామ్యంతో

ప్రగతి పరుగులు



- రెండంకెల వృద్ధిరేటును సాధించాం
- రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో జిల్లా
- పరిశ్రమల రాకతో యువతకు ఉపాధి
- విద్యానామ సంవత్సరం.. ఉత్తమ ఫలితాలు
- స్వాతంత్ర్య వేడుకల్లో ఇన్‌చార్జి మంత్రి అమరనాథ్‌రెడ్డి

- వివరాలు లోపలి పేజీల్లో

జెండాను ఎగరేసి వందనం చేస్తున్న మంత్రి, కలెక్టర్, ఎస్పీ

జిల్లావాసుల సహకారంతో ప్రగతిని పరుగులు పెట్టిస్తామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి ఎన్. అమరనాథ్‌రెడ్డి హామీ ఇచ్చారు. జిల్లాలో రెండంకెల వృద్ధి రేటును సాధించి రాష్ట్రంలోనే ప్రథమంగా నిలిచినట్లు ఆయన వెల్లడించారు. నెల్లూరులోని పోలీసు మైదానంలో జరిగిన 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం 2016-17లో జిల్లా స్థూల ఉత్పత్తి రూ.46,310 కోట్లు సాధించామని తలసరి ఆదాయం రూ.1.37 లక్షలు ఉందని అన్నారు. వృద్ధి రేటు 12.35 శాతం సాధించి రాష్ట్రంలో ప్రథమంగా నెల్లూరు జిల్లా నిలిచిందని, ఇందుకు శ్రమించిన అధికారులను ఆయన ప్రశంసించారు. అనంతరం జిల్లాలో జరుగుతున్న వివిధ పథకాలపై సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా 473 మంది అధికారులకు ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. అనంతరం రూ.51 కోట్ల ఆస్తులను లబ్ధిదారులకు అందించారు.

నెల్లూరు పోలీస్ పరేడ్ మైదానంలో విద్యార్థుల ప్రదర్శన

సూళ్లూరుపేటకు

త్రిసభ్య కమిటీ

సూళ్లూరుపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నేతల తీరు అధిష్ఠానానికి తలనొప్పిగా మారింది. ఆ నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి పరసారత్నం పూర్తిగా పట్టుకోల్పోతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో త్రిసభ్య కమిటీ వేయనున్నట్లు సమాచా రం. ఇటీవల జరిగిన సర్వే ఫలితాలను పరిశీలిస్తే నియోజకవర్గంలో టీడీపీ గ్రాఫ్ పడిపోతుండటం ఆందోళన కలిగిస్తోంది. పార్టీ తలపెట్టిన కార్యక్రమాలు సజావుగా జరపలేకపోవడం, నేతల మధ్య సమన్వయ లోపం.. వెరసి ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. పనుల పందేరం, ఉద్యోగుల బదిలీలలో పెద్ద ఎత్తున ముడుపులు ముట్టాయని ఆరోపణలు అధినేత చంద్రబాబు దృష్టికి వెళ్లాయి. ఇటీవల పార్టీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్రతో చంద్రబాబు చర్చించి అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. నంద్యాల ఉప ఎన్నికల అనంతరం త్రిసభ్య కమిటీని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

7లో..

టీడీపీ బలోపేతానికి అధిష్ఠానం నిర్ణయం?

పట్టుకోల్పోతున్న పరసా

సజావుగా సాగని టీడీపీ కార్యక్రమాలు

నేతల్లో సమన్వయ లోపం

పనుల పందేరం, ఉద్యోగుల బదిలీలలో విమర్శలు

పార్టీ గ్రాఫ్ పడిపోతుందన్న ఆందోళన



నమో.. లక్ష్మీ నరసింహ

శ్రీకృష్ణాష్టమి సందర్భంగా పెంచలకోనలో లక్ష్మీనరసింహుడు కృష్ణావతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవేరులతో శేషవాహనంపై ఊరేగుతూ కటాక్షించారు.

నలుగురు అంతర్జాతీయ

బుకీల వేట

- కృష్ణసింగ్‌తో వారికి సన్నిహిత బంధం
- శరత్‌చంద్ర, సుభాష్‌ల కోసం గాలింపు
- నేడు పోలీసు కస్టడీకి 'కావలి' బుకీలు
- ఇక విచారణల పర్వం ముగింపు

14లో..

దేశస్థాయి క్రికెట్‌గా బుకీగా ఎదిగిన కృష్ణసింగ్‌తో సన్నిహిత సంబంధాలు కొనసాగించిన నలుగురు అంతర్జాతీయ బుకీల కోసం వేట ముమ్మరంగా సాగుతోంది. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ఈ నలుగురి కోసం పోలీసులు రహస్యంగా గాలింపు సాగిస్తున్నారు. అలాగే పరారీలో ఉన్న బుకీలు శరత్‌చంద్ర అతని తనయుడు సుభాష్‌లను అదుపులోకి తీసుకునే ప్రయత్నాలూ ముమ్మరమయ్యాయి. వీరందరి విచారణతో ఈ క్రికెట్ బెట్టింగ్ కేసుల వ్యవహారం ఓ కొలిక్కి వస్తుంది. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న మరో నలుగురు బుకీలను బుధవారం పోలీసు కస్టడీకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే రాబట్టాల్సిన సమాచారాన్ని పూర్తిగా పోలీసులు సేకరించి పలు అభియోగాలతో త్వరలో చార్జిషీట్ వేసేందుకు సిద్ధమవుతున్నారు.



మోగింది కల్యాణ వీణ!

5 రోజుల్లో 5 వేల పెళ్లిళ్లు

కళకళలాడుతున్న పెళ్లి మండపాలు

- వివరాలు 14లో

'పసుపు' భోక్తలను సస్పెండ్ చేయండి!

- వారికి మద్దతు పలకడం బాగోలేదు!
- ఎమ్మెల్యే బొల్లినేని తీరుపై కార్యకర్తల అసహనం
- వరికుంటపాడు మండలం జడదేవి గ్రామంలో చేదు అనుభవం

7

ఆంధ్రజ్యోతి
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
బుధవారం, 16 ఆగస్టు 2017



తిరుపతిలో త్రివర్ణ శోభ







స్వతంత్ర స్ఫూర్తితో మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. తిరుపతి వేదికగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 71వ స్వాతంత్ర్య దిన వేడుకలు అంబరాన్నంటాయి. పోలీసు, ఎక్సైజ్, సైనిక్ స్కూలు, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్, సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు, రెడ్‌క్రాస్, మాజీ సైనిక బృందాల కవాతుతో ఎస్వీయూనివర్శిటీ స్టేడియం కొత్త శోభను సంతరించుకుంది. సంప్రదాయ నృత్యాలు, వాహన విన్యాసాలు ప్రేక్షకులను అలరించాయి.



నెల్లూరులో డీజీపీ

నెల్లూరు (క్రైం) : జిల్లా పోలీసు అతిథి గృహానికి రాష్ట్ర డీజీపీ సాంబశివరావు వచ్చారు. తిరుపతిలో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకలకు హాజరైన ఆయన తిరిగి విజయవాడకు వెళుతూ మార్గమధ్యంలో నెల్లూరు చేరుకున్నారు. ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ ఆయనకు స్వాగతం పలకగా డీజీపీ అరగంటసేపు నగరంలో బస చేశారు. అనంతరం విజయవాడకు వెళ్లిపోయారు. ఈ సందర్భంగా పలువురు పోలీసు అధికారులు డీజీపీని కలిశారు.



ఐపీఎంకు ఎంపికైన సాయిప్రసాద్‌ను సన్మానిస్తున్న ఎస్ఐ, పోలీసుసిబ్బంది

ఏఎస్ఐ సాయిప్రసాద్‌కు ఇండియన్ పోలీస్ మెడల్

ఆత్మకూరు: స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల సందర్భంగా ఆత్మకూరు పోలీసుస్టేషన్‌లో ఏఎస్ఐగా పని చేస్తున్న ఎస్. సాయిప్రసాద్ ఇండియన్‌పోలీస్‌మెడల్(ఐపిఎం)కు ఎంపికయ్యారు. ఆయన 2014 నుంచి ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తూ ఎలాంటి రిమార్క్‌లు లేకుండా విధులు నిర్వహిస్తున్నారు. పోలీసుశాఖలో ఉత్తమ సేవలు, వివిధ కేసుల్లో ప్రతిభ కనపరచడంతో పాటు విధుల్లో ఎలాంటి రిమార్క్ నమోదు కాని వారికి ఇండియన్‌పోలీస్ మెడల్ అందచేస్తారు. ఈ నేపథ్యంలో సాయి ప్రసాద్‌కు ఆ విశిష్టత గౌరవం దక్కింది. ఇప్పటివరకు ఆయన 18 రివార్డులు సాధించారు. మూడు కమాండేషన్స్ సాధించగా, రెండు ఎస్పీ ద్వారా, మరొకటి డీజీపీ ద్వారా అందుకున్నారు. ఈ ఏడాది ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఎంపికైన సాయిప్రసాద్ జనవరి 26న జరిగే రిపబ్లిక్‌డే సందర్భంగా రాష్ట్రముఖ్యమంత్రి చేతుల మీదుగా మెడల్ అందుకోనున్నారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ సాయి ప్రసాద్ మాట్లాడుతూ ఇండియన్ పోలీస్ మెడల్ ఎంపికకు సహకరించిన ఉన్నత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఐపీఎంకు ఎంపికైన ఏఎస్ఐ సాయి ప్రసాద్‌ను మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ ఖాజిబాబు, పోలీసు సిబ్బంది సన్మానించారు. డీఎస్పీ కెఎస్ ఎస్‌వి సుబ్బారెడ్డి, సీఐ ఖాజావలి అభి నందనలు తెలిపారు.

జిల్లా నీటియాజమాన్య సంస్థ :: శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా, నెల్లూరు.

ఆర్.సి.నెం.ఎ3/99/2016 తేది.08.08.2017

స్వల్పకాలిక టెండరు ప్రకటన

జిల్లా నీటి యాజమాన్య సంస్థ ద్వారా జాతీయ గ్రామీణ ఉపాధి హామి పధకం నందు పనిచేయుచున్న ఉపాధి హామీ సిబ్బందకి ఆఫీసుకు ఉపయోగించు ఫర్నిచర్‌ను సరఫరా చేయుటకు ఆసక్తి గల వారి నుండి స్వల్పకాలిక సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరు దారులు షెడ్యూలు ఫారము మరియు పూర్తి వివరములు డ్వామా కార్యాలయము **రూ.5,000/-** ప్రాజెక్టు డైరెక్టరు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పేరిట ఏదైన నేషనలైజ్డ్ బ్యాంక్ నుండి డి.డి. చెల్లించి **తేది.17.08.2017 నుండి తేది.30.08.2017** లలోగా కార్యాలయ పనివేళలలో పొందవచ్చును. పూర్తి చేసిన టెండర్లుతో **తేది.31.08.2017 12** PM గం.లలోగా టెండరు షెడ్యూలు నందలి నియమ నిబంధనల మేరకు డ్వామా కార్యాలయము నందు దాఖలు చేయవలెను. టెండర్లు శ్రీయుత జాయింట్ కలెక్టరు/ ఛైర్మన్ జిల్లా కొనుగోలు కమిటీ నెల్లూరు వారిచే హాజరయిన టెండరు దారుల సమక్షంలో **తేది.31.08.2017**న గురువారము **సాయంత్రం 4.00** PM శ్రీయుత జాయింట్ కలెక్టరు గారి చాంబరు, జిల్లా కలెక్టరు వారి కార్యాలయము, నెల్లూరు నందు తెరువబడును.

సం/- డి.హరిత
పధక సంచాలకులు
జిల్లా నీటి యాజమాన్య సంస్థ,
యస్.పి.యస్.ఆర్.నెల్లూరు

సం/- ఎ.యం.డి. ఇంతియాజ్
జాయింట్ కలెక్టర్ / ఛైర్మన్
జిల్లా కొనుగోలు కమిటీ,
యస్.పి.యస్.ఆర్.నెల్లూరు

HDB FINANCIAL SERVICES

నమోదిత కార్యాలయం: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవ్‌రంగ్‌పుర, అహ్మదాబాద్-380009, ప్రాంతీయ కార్యాలయం: కమలా మిల్స్ కాంపౌండ్, సేనాపతి బాపెట్ మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబై-400013, టెలిఫోన్: 022-39586300, ఫ్యాక్స్ : 022-39586666, వెబ్: www.hdbfs.com, ఇ-మెయిల్ ID: compliance@hdfs.com

ఇ-వేలం అమ్మకం ప్రకటన
రుణగ్రహీత/సహ - దరఖాస్తుదారు/సాధారణ ప్రజలకు.
(SARFAESI యాక్ట్, 2002లోని రూల్ 9(1)తో చదువబడే రూల్ 8(6) క్రింద)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద, **ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా ప్రాతిపదికన & అక్కడ ఏమున్నదో అది ప్రాతిపదికన** వాటిని విక్రయించు హక్కుతో దిగువ తెలిపిన రుణఖాతాల కొరకు దిగువ ఆస్తిని **HDB ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు.

దరఖాస్తుదారు & సహ దరఖాస్తుదారుని పేరు & చిరునామా: 1) శ్రీ ఈశ్వరవాక శ్రీనివాస్ & 2. ఈశ్వరవాక శ్రీలత, ఇద్దరి డోర్ నం. 24/2/1426, మెయిన్ రోడ్, CCS నగర్, LIC బిల్డింగ్ ఎదురు లేన్, నెల్లూరు-3, రుణ ఖాతా నం. **327964.**

బకాయి మొత్తం: 12.09.2016 నాటికి రూ. 2,61,32,490/- (రూపాయలు రెండు కోట్ల అరవై ఒక్క లక్షల ముప్పై రెండు వేల నాలుగు వందల తొంభై మాత్రమే), పూర్తిగా చెల్లింపు తేదీ వరకు **తదుపరి వడ్డీ/అనుషంగిక ఖర్చులు/వ్యయాలతో.**

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసినంతవరకు తాకట్టు రుణ భారాల వివరాలు: లేవు.

స్థిరాస్తుల వివరాలు: CCS నగర్, నెల్లూరు-524003, దర్గామిట్ట రోడ్, LIC డివిజినల్ కార్యాలయం ఎదురుగా, L.P.నం. 33/69, S.No. 1875, కొత్త డోర్ నం. 24/2/1426, డోర్ నం. 24-2-976, ప్లాట్ నం. 31 కలిగిన ఆస్తి యావత్తు, గ్రౌండ్ & మొదటి అంతస్తు కలిగిన ఆస్తి 352 చ.గజాల విస్తీర్ణం కలిగిన భూమి. సరిహద్దులు: ఉత్తరం: 30అ. రోడ్, దక్షిణం: రిజర్వ్‌డ్ ఖాళీ స్థలం, తూర్పు: 30అ. రోడ్, పశ్చిమం: ప్లాట్ నం. 30.

రిజర్వు ధర:	బయానా	బిడ్ పెరుగుదల మొత్తం	వేలం తేదీ, సమయం	బయాన చివరి తేదీ & సమయం
రూ.1,50,00,000/-	రూ.15,00,000	రూ.1,00,000/-	06.09.2017న మ.3.00 గం.నుండి సా.4.00 గం.వరకు (ప్రతీదానికి 5 నిమిషాల అపరిమిత విస్తరణతో)	05.09.2017న మ.3.00 గం.వరకు

అమ్మకం నియమ నిబంధనలు

● HDB ఫైనాన్షియల్ సర్వీసెస్ అధీకృత పర్యవేక్షణ క్రింద ఆమోదిత ఇ-వేలం సర్వీస్‌ప్రొవైడర్ **M/s ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (Auction tiger) శ్రీ పార్థివ్ త్రివేది: 079-41072407/405, 09979543878 & శ్రీ రవి చుక్క: 08008617666. ఇ-మెయిల్ parthiv@auctiontiger.net & ap@auctiontiger.net లేదా టోల్ ఫ్రీ నం.1800 103 5342** ద్వారా ఇ-వేలంలో ఆస్తులు విక్రయించబడును.

● ఇ-వేలం వెబ్ పోర్టల్ **https://sarfaesi.auctiontiger.net**లో నిర్వహించబడును. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం అమ్మకం సాధారణ నియమ నిబంధనలు వెబ్‌పోర్టల్‌లో లభిస్తాయి.

● ఇందులో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులకు సంబంధించిన వివరాలు దిగువ సంతకందారు ఉత్తమ సమాచారం మేరకు తెలియజేయబడినవి. సదరు వివరాలలో ఏదేని తప్పు, తప్పుడు నివేదిక, లేదా వదిలిపెట్టిన దానికి వారు బాధ్యతవహించరు. టెండరుదారులు/కాగోరు కొనుగోలుదారులు టెండర్లు దాఖలు చేయుటకు ముందు పైన తెలిపిన ఆస్తికి సంబంధించి ఇతర సంబంధిత వివరాలు, పన్నులు, చార్జీలు మరియు పై వాటికి సంబంధించి తమకు తాము/వారికి వారు సొంత ఆసక్తితో సంతృప్తి చెందవలసిందిగా కోరబడుతున్నారు.

● అమ్మకం ఖచ్చితంగా ఈ ఇ-వేలం ప్రకటనలో పొందుపరచిన నియమ నిబంధనలకు లోబడి ఉంటుంది. ఆస్తి తదుపరి వివరాలు మరియు టెండరు ఫారాలు **HDB ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, # 15/343, 1వ అంతస్తు, KVR ఎన్‌క్లేవ్, కనకమహల్ సెంటర్, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524001,** ఫోన్ నం. **0861-2356747 వారి నుండి పని రోజులలో ఉ. 10 గం. నుండి సా. 5.00 గం.** మధ్య పొందవచ్చును మరియు కాగోరు బిడ్డరు ఆస్తి తనిఖీ కొరకు **15.08.2017 నుండి 05.09.2017 వరకు కంపెనీ పని వేళల్లో ఉ.11.00 గం. మరియు సా.4.00 గం.** మధ్య ఆస్తి తనిఖీ కొరకు శాఖను సంప్రదించవచ్చును.

● ఎటువంటి కారణాలు తెలియజేయకుండా ఏదేని లేదా అన్ని బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా విక్రయాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు హక్కు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

● తదుపరి వివరాలకు సంప్రదించండి: అధీకృత అధికారి, సంప్రదించు నంబరు: 9742627666.

తేది: 16.08.2017
ప్రదేశం: నెల్లూరు

అధీకృత అధికారి,
HDB ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

టీడీపీకి మమ్మల్ని దూరం చేయవద్దు

కావలి: టీడీపీ అంటే గౌరవం ఉందని తమపై వైసీపీ నాయకులు బురద చల్లి టీడీపీకి దూరం చేయవద్దని కాపు, బలిజ సంక్షేమ సంఘ కావలి శాఖ అధ్యక్షుడు తోట వెంకటశేషయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2017 ఫిబ్రవరిలో కాపు, బలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్య ఉపకార వేతనాల పంపిణీకి మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావును ఆహ్వానించి ఆయనను సంక్షేమ సంఘం తరుపున సన్మానించామన్నారు. మున్సిపల్, అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల విజయానికి కాపు సంక్షేమ సంఘం కృషి చేసిందని ఆయన అన్నారు.


జెండా వందనంలో పాల్గొన్న చైర్‌పర్సన్ అలేఖ్య


కావలిలో జెండా ఎగురవేస్తున్న ఏఎంసీ చైర్మన్ మలిశెట్టి


కావలి రూరల్: జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ మహేశ్వరి


కొండాపురం : జెండా ఎగురవేస్తున్న అధికారులు

ఊరూరా జెండా పండుగ

కావలిటౌన్: అభివృద్ధి పథంలో మనం ముందుకు పోతున్నామని కావలి ఆర్డీవో ఐ భక్తవత్సలరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కావలి ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ఆర్డీవో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం కావలి రెవెన్యూ డివిజన్‌లో జరిగిన ప్రగతి నివేదిక చదివారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడు మిషన్లు, ఐదు గ్రిడ్లు, ఐదు ప్రచార కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు.

అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నాం

స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లయినా అన్ని రంగాల్లో పూర్తిస్థాయి అభివృద్ధి సాధించలేక పోయామని కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. దేశంలో అవినీతి తాండవిస్తోందని, దీనిని నిర్మూలించి మూందుకు సాగాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జి. భరత్‌కుమార్ ప్రధాన నరేంద్రమోదీ అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. చిన్నారుల నృత్యప్రదర్శన అలరించింది. ఉత్తమ సేవా అవార్డు అందుకున్న ఆర్డీవో ఐ భక్తవత్సలరెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రంధి యానాధిశెట్టి, కేతిరెడ్డి రామకోటారెడ్డి, ఆత్మకూరి బ్రహ్మయ్య, కనమర్లపూడి నారాయణ, దామా అంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పి. అలేఖ్య జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భరత్, నాయకుడు అమరా వేదగిరి తదితరులు పాల్గొన్నారు.

మద్దూరుపాడులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో ఎఎంసీ చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఏఎంసీ కార్యదర్శి కె. ఝాన్సీరాణీ, వైస్ చైర్మన్ బిజ్జం కృష్ణారెడ్డి, డైరెక్టర్లు కొమరా రమణయ్య, కవితాప్రసాద్, యర్రంరెడ్డి వెంకటేశ్వర్లు, మన్నన్ బాష, సన్నిగంటి శీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు కందుకూరి సత్యానారాయణ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చలువాది సత్యనారాయణ, భరత్‌కుమార్, వీవీ రంగారెడ్డి, సన్నిగంటి శీనయ్య, వరలక్ష్మమ్మ, శ్రీధర్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ రక్తనిధి ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో కావలి ఆర్డీవో ఐ. భక్తవత్సలరెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్లడ్‌బ్యాంక్ చైర్మన్ డాక్టర్ లక్ష్మీనరసారెడ్డి, దామిశెట్టి సుధీర్‌నాయుడు, గంధం ప్రసన్నాంజనేయులు, అమరా వేదగిరి, తన్నీరు మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో సూపరింటెండెంట్ కె. సుబ్బారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గుత్తికొండ కిషోర్ జెండా ఆవిష్కరించారు. రోగులకుపండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమరా వేదగిరి, జ్యోతి బాబురావు, ద్రోణాదుల వెంకటరావు, కవితాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

అరుణోదయ క్లాత్ మార్కెట్ కమిటీ సభ్యులు ర్యాలీగా వెళ్ళి మహాత్మాగాంధి విగ్రహానికి పూలమాలలు వేశారు. తన్నీరు మాల్యాద్రి చెన్నా వెంకటసత్యనారాయణ, అమరా నాగేశ్వరావు, సురేష్‌బాబు, సంఘమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కావలిరూరల్: కావలి పట్టణ, రూరల్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో మంగళవారం స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు జరిగాయి. తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో తహసీల్దార్ కృష్ణారావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ ఎంతో మంది సమర యోధులు బ్రిటీషువారిని ఎదురుకొని స్వాతంత్ర్యాన్ని సాధించారన్నారు. మన దేశ ఔనత్యాన్ని శాస్త్రవేత్తలు ప్రపంచ దేశాలకు చాటి భారతదేశాన్ని 5వ స్థానంలో నిలబెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రాజ్యలక్ష్మి, ఎస్‌ఐ సుబ్బారావు, ఆర్‌ఐలు దినేష్, విష్ణు, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

కావలి ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ పర్రి మహేశ్వరి, ఎంపీడీవో ఎల్. జ్యోతి, ఎంఈవో శ్రీధర్, పీఆర్‌ఏఈ నరసింగరావు, సూపరింటెండెంట్ సుబ్బారావు, ఈవోపీఆర్‌డీ ఆదినారాయణ, ఏపీవో శ్యామల, కో-ఆప్షన్ సభ్యులు ఖలీల్, కార్యాలయ సిబ్బంది జెండా వందనంలో పాల్గొన్నారు.

రూరల్ పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐ అళహరి సుబ్బారావు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ దాసు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కొండాపురం: మండల పరిధిలో స్వాతంత్ర దినోత్సవం మంగళవారం నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తహసీల్దార్ ప్రమీల తన కార్యాలయ ఆవరణలో జాతీయజెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ ఎందరో జాతీయ నాయకులు త్యాగ ఫలితం ద్వారానే ఆంగ్లేయుల నుంచి భారతదేశానికి విముక్తి లభించిందన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వీ. నాగరాజకుమారి, స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో జడ్పీటీసీ దామా మహేశ్వరరావు జాతీయజెండాను ఎగురవేశారు. స్వాతంత్రదినోత్సవ ప్రాముఖ్యాన్ని విద్యార్థులకు తెలిపారు. అన్ని పాఠశాలల్లోను విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.

దగదర్తి: మండలంలో స్వాతంత్ర్యదినం వేడుకలు జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కంచర్ల లలితమ్మ, దగదర్తి జడ్పీ హైస్కూల్‌లో ఎంపీటీసీ మాలపాటి పద్మావతి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జయప్రకాష్, రక్షణ నిలయంలో ఎస్‌ఐ విజయశ్రీనివాస్, మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో ఎం. భాస్కర్, దగదర్తి పంచాయతీ కార్యాలయంలో సర్పంచు పైడి ఇంద్రసేన జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం స్వాతంత్ర్యం గొప్పదనం, దేశనాయకుల పోరాట పటిమ, దేశం కోసం నేటి యువత పాటుపడాల్సిన తీరుపై వక్తలు ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టీ పరంధామయ్య, డిప్యూటీ తహసీల్దార్ రవీంద్ర, ఏఎస్‌ఐ మరియం దాసు, పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అల్లూరు : స్వాతంత్ర్య దినోత్సవాన్ని మండలంలో మంగళవారం ఉత్సాహంగా జరుపుకున్నారు. అల్లూరు తహసీల్దారు కార్యాలయంలో డీటీ అబ్దుల్ హమీద్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ గంగపట్నం మంజుల, ఎంపీడీవో కనకదుర్గాభవాని, పోలీస్‌స్టేషనులో ఎస్‌ఐ వీరేంద్రబాబు మువ్వన్నెల జెండా ఎగురవేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. వక్తలు భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన అమర వీరుల గురించి వివరించారు. ఈ కార్యకమంలో సర్పంచు కరేటి చంద్రలీలమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇస్కపల్లిలో స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా మండలంలోని అల్లూరు రామకృష్ణ విద్యాసంస్థలు, నార్తుమోపూరు, ఇస్కపల్లి ఉన్నత పాఠశాలల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఇస్కపల్లిలో కావలి ఏఎంసీ మాజీ చైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం, పైడేరు ఎస్కేప్-2 చానల్ అధ్యక్షుడు బీద గిరిధర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని సునయనకు రూ10 వేలు, అన్ని తరగతుల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.1000 వంతున ప్రోత్సాహక బహుమతులు అందించారు. వారు మాట్లాడుతూ పల్లెలో పుట్టిన వెంకయ్య నాయుడు నేడు ఉప రాష్ట్రపతి పదవిని సాధించడం గర్వించతగ్గ విషయమన్నారు. ప్రతీ విద్యార్థి ఆయనను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలని వారు కోరారు. బీఎంఆర్ ట్రస్ట్ ద్వారా పాఠశాలకు అవసరమైన వసతులను కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గంగపట్నం శీనయ్య, ప్రధానోపాధ్యాయుడు వెంకటకృష్ణయ్య, చంద్రిక, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన విష్ణు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అల్లూరులోని బ్రహ్మకుమారి ఈశ్వరీయం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి మంగళవారం మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ మొక్కలు ప్రకృతికి సోపానాలు అన్నారు. వీటిని రక్షించడం వలన వాతావరణంలో మార్పులు క్రమబద్ధీకరించవచ్చని ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణం రాజు, పప్పు సుధాకర్, ఊటు అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జలదంకి: స్వాతంత్ర్యదినోత్సవాన్ని జలదంకి మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో, ప్రైవేటు కార్యాలయాల్లో మంగళవారం జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జీ తహసీల్దార్ జాన్ ప్రభాకర్ మువ్వన్నెల జెండాను ఎగురవేయగా పలువురు ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు వందనం చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వంటేరు హైమావతి, జడ్పీటీసీ సభ్యురాలు మేదరమెట్ల శివలీల జెండా ఆవిష్కరించారు. పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐ ఆంజనేయులు, సిబ్బంది, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యా కమిటీ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు జాతీయ జెండాను ఎగురవేశారు.

జలదంకి మండలంలో ఆయుర్వేద వైద్యశాల, గృహ నిర్మాణ శాఖ, వ్యవసాయ శాఖ, ఎన్‌ఆర్‌ఈజీఎస్, వెలుగు కార్యాలయం, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు నోచుకోకపోవడం గమనార్హం. ఎంఈవో కార్యాలయంలో వాచ్‌మెన్ జెండా ఎగురవేశాడు.

కలిగిరి: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పంచాయతీ ఆఫీసులవద్ద మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తహసీల్దారు, ఎంపీడీఓ, ఎంఈఓ, పంచాయతీ కార్యాలయల్లో జరిగిన వేడకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు జెండా వందనం కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ప్రదాని సందేశంతో కూడిన ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టారు. టీడీపీ కార్యాలయంలో మండల కన్వీనర్ వేళ్ల నరేంద్రబాబు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దారు బెల్లంకొండ ప్రసాద్, ఎంపీడీవో కె నర్మద, ఎంఈవో అబ్దుల్ రజాక్, ఎంపీపీ మద్దసాని వెంకటేశ్వరరావు, పాలూరి మాల్యాద్రి రెడ్డి, బీవీ రామారావు, కలిగిరయ్య, అధికారులు పాల్గొన్నారు.

బిట్రగుంట: స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, పాఠశాలల్లో, స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. చిన్నారుల భరతమాత, దేశనాయకుల వేషదారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ జూలియా బాయ్ జెండా ఆవిష్కరించగా స్థానిక ఎస్‌ఐ నాగభూషణం, ఎఎస్‌ఐ శ్రీనివాసులు,రెవెన్యూ , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎంపీపీ పర్రి సులోచనమ్మ, ఎంపీడీవో వివి శేషయ్య, మండల విద్యాశాఖాధికారి జయంతి బాబు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

తిప్ప పోలీసుస్టేషన్ పరిధిలో జరిగిన కార్యక్రమంలో స్వాతంత్ర్య వీరుల గురించి ఎస్‌ఐ నాగభూషణం చిన్నారులకు వివరించారు. టీడీపీ, కాంగ్రెస్, వైసీపీ నేతలు కార్యాలయాల వద్ద జెండాను ఆవిష్కరించారు. తిప్ప బౌడన్‌పేట చర్చి ఆవరణంలో ఈ ఏడాది నుంచి స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు జరుపనున్నట్లు తీర్మాణం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. రైల్వే పింఛనర్ అసోసియేషన్ వారు స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు.


దగదర్తి : జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ లలితమ్మ


అల్లూరులో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీడీవో కనకదుర్గాభవాని


కలిగిరి ఎంపీడీవో కార్యాలయంలో అధికారుల ప్రతిజ్ఞ


బిట్రగుంట : బోగోలు తహసీల్దారు కార్యాలయంలో..

ప్రతిష్ఠ విగ్రహాలకు గ్రామోత్సవం

బిట్రగుంట: బోగోలు మేజర్ పంచాయతీ కుమ్మర వీధి ఎల్‌సీ గేటు సమీపంలోని మల్లేశ్వరస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠలో భాగంగా మంగళవారం విగ్రహాలకు గుంటూరు జిల్లా సత్తెనపల్లికి చెందిన 12 మంది వేదపండితులు శాంతి పూజలు, హోమాలు చేశారు. ఉభయకర్తలు లంకా రాధాకృష్ణయ్యనాయుడు వరలక్ష్మీ దంపతుల కూతుర్లు, అల్లుడుళ్ళు హోమం, జలాధివాస కార్యక్రమాలు జరిపించారు. సాయంత్రం ప్రతిష్ఠా విగ్రహాలను మేళతాళాలతో గ్రామోత్సవం వైభవంగా జరిగింది. మహా మంత్ర పుష్పపూజ, నీరాజన ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ప్రజల భాగస్వామ్యంతో
ప్రగతి పరుగులు

- రెండంకెల వృద్ధిరేటును సాధించాం.. రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో జిల్లా
- పరిశ్రమల రాకతో యువతకు ఉపాధి
- 71వ స్వాతంత్ర్య దిన వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి అమరనాథ్‌రెడ్డి


మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి అమరనాథ్‌రెడ్డి

నెల్లూరు, (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : ప్రజల భాగస్వామ్యంతో జిల్లాలో ప్రగతిని పరుగులు పెట్టిస్తామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి ఎన్. అమరనాథ్‌రెడ్డి హామీ ఇచ్చారు. పోలీసు కవాతు మైదానంలో మంగళవారం జరిగిన 71వ స్వాతంత్ర్య దినవేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. రెండంకెల వృద్ధి రేటును సాధించి రాష్ట్రంలోనే జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. పారిశ్రామిక కారిడార్ల ద్వారా వస్తున్న పరిశ్రమల ద్వారా యువతకు మరిన్ని ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించి జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకెళతామని పేర్కొన్నారు. ఈ ఏడాదిని విద్యానామ సంవత్సరంగా ప్రకటించి పదిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. నగదు రహిత లావాదేవీలకే ప్రాధాన్యత ఇచ్చే విధంగా తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. మంత్రి తన ప్రసంగంలో ఏమన్నారంటే.. ● సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో జిల్లా అభివృద్ధికి, అన్ని రంగాలను సమన్వయం పరచడానికి 7 మిషన్లు, 5 గ్రిడ్‌లు, ఐదు ప్రచార కార్యక్రమాలను ప్రారంభించాం. జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజల భాగస్వామ్యంతో ప్రణాళికలు తయారు చేసుకుని 20 రాజీలేని సూచికలను వంద శాతం సాధించేందుకు స్మార్ట్ గ్రామాలు, స్మార్ట్ వార్డులు కార్యక్రమం అమలు పరుస్తున్నాం. ● క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలు ఏ మేరకు అమలవుతున్నాయో పర్యవేక్షణకు రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు, అధికారులు గ్రామాలకు పంపి 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాం. ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన ఎం.వెంకయ్యనాయుడుకు జిల్లా అభి వృద్ధికి ఎంతో తోడ్పాటు అందించినందుకు జిల్లా ప్రజల తరపున ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నాం. కొడవలూరు మండలం బొడ్డువారిపాళెం వద్ద మిథానీ కర్మాగారం, వెంకటాచలంలో జాతీయ విద్య పరిశోధనా శిక్షణ మండలి, నెల్లూరులో ప్రాంతీయ పాస్‌పోర్టు సేవా కేంద్రం, కొత్తూరులో ఎఫ్‌ఎం రేడియో స్టేషన్, దగదర్తి వద్ద విమానాశ్రయం, జువ్వలదిన్నె వద్ద హార్బర్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తున్నాం. ● జిల్లా స్థూల ఉత్పత్తి ముందస్తు అంచనాల ప్రకారం 2016-17కి రూ. 46,310 కోట్లకుగానూ, స్థిర ధరల ప్రకారం రూ. 36,558 కోట్లు అంచనా వేయడమైనది. తలసరి ఆదాయం రూ.1,37,159 చేరాం. ఇది వృద్ధి రేటులో 12.35 శాతం జిల్లా సాధించగా, రాష్ట్ర వృద్ధి రేటు 11.61 శాతం మాత్రమే ఉంది. అంటే రాష్ట్ర వృద్ధి రేటును జిల్లా అధిగమించి ప్రథమ స్థానంలో నిలిచింది. ● కుటుంబ వికాసం, సమాజ వికాసం అనే ఇతివృత్తంతో అన్ని పంచాయతీల్లోనూ జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించాం. గత సంవత్సరం 64 శాతం తక్కువ వర్షపాతం లోటు కొనసాగడంతో ప్రాజెక్టుల్లో నీరు లేక ఈ ఖరీఫ్‌లో 33వేల హెక్టార్లు మాత్రమే సాగు చేయగలిగాం. శాస్త్రీయ పద్ధతిలో రైతు లకు అవగాహన కల్పించే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. ఉద్యాన శాఖ ద్వారా పండ్ల తోటల సంరక్షణకు, బిందు తుంపర్లు, సేద్యం అమలు చేస్తున్నాం. దేశవాళి పశు సంతతి కోసం కామధేను ప్రాజెక్టులో ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాం. మత్స్య శాఖ ద్వారా మత్స్యకారులకు రాయితీతో వలలు, ఐస్ బాక్సులు, సైకిళ్లు అందించాం. ● ఎన్టీఆర్ భరోసా ద్వారా 2.60 లక్షల మందికి పెన్షన్ల కోసం రూ.29 కోట్లు, 13లక్షల అసంఘటిత కార్మికులకు చంద్రన్న బీమా పథకం కింద నమోదు చేశాం. స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.250 కోట్లను పసుపు, కుంకుమ కింద అందించాం. ఉపాధి హామీ పథకం ద్వారా 1.28 లక్షల మందికి పని దినాలు కల్పించి రూ. 345 కోట్లు ఖర్చు చేశాం. దీంతో రాష్ట్రంలోనే జిల్లా ప్రథమంగా నిలిచింది. ఈ ఏడాది రూ. 28 కోట్ల సబ్సిడీతో 5,600 ఉచిత వ్యవసాయ సర్వీసులను రైతులకు అందించాం. ● నెల్లూరు నగరాభివృద్ధికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. తాగునీటి కోసం రూ. 513 కోట్లు, భూగర్భ డ్రైనేజీకి రూ.580 కోట్లు, అమృత్ పథకం ద్వారా రూ.82 కోట్లు ఖర్చు చేస్తున్నాం. నుడాను కొత్తగా ఏర్పాటుచేసి పాలకవర్గాన్ని నియమించాం. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పేదలకు మెరుగైన వైద్యం ఈ సంవత్సరాన్ని విద్యానామ సంవత్సరంగా ప్రకటించి పదో తరగతి ఫలితాలు మెరుగ్గా సాధిం చేందుకు కృషి చేస్తున్నాం. పారిశ్రామిక కారిడార్ల ద్వారా పలు పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. ● మీ భూమికి భరోసా ద్వారా భూ సమస్యలు పరిష్కరించే బృహత్తర కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టాం. ప్రభుత్వ పాలనలో పారదర్శకత, వేగం, ఖచ్చితత్వం, జవాబుదారీతనం కోసం ఈ- ఆఫీసు విధానాన్ని 197 ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రవేశపెట్టి కాగిత రహిత పాలనకు శ్రీకారం చుట్టాం.

● 4 నిమిషాలు ముందుగానే..

మంగళవారం ఉదయం 9 గంటలకు వేడుకలు ప్రారంభించాల్సి ఉండగా, మంత్రి అమరనాథ్‌రెడ్డి నాలుగు నిమిషాల ముందే జెండా ఆవిష్కరించారు. ఉదయం 8.50 నిమిషాలకు కలెక్టర్, ఎస్పీ పోలీస్ మైదానానికి రాగా, సరిగ్గా 8.56 నిముషాలకు వచ్చిన మంత్రి అమరనాథ్‌రెడ్డి వెంటనే పతాకావిష్కరణ పూర్తిచేశారు. మంత్రి ప్రసంగం, శకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పూర్తయ్యాక 473 మంది అధికారులు, ఉద్యోగులకు మంత్రి ప్రశంసా పత్రాలు అందచేశారు. అనంతరం వివిధ పథకాల లబ్ధిదారులకు రూ. 51 కోట్ల విలువైన ఆస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో కలెక్టర్ రేవు ముత్యాలరాజు, ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ, అదనపు జేసీ వెంకటసుబ్బారెడ్డి, డీఆర్వో వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

కులమతాలకు అతీతంగా ఉపకారవేతనాల పంపిణీ

కావలిరూరల్: కులమతాలకు అతీతంగా ప్రతిభ కలిగిని పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేస్తామని కావలి కమ్మవారి సేవా సమితి అధ్యక్షుడు గడ్డం శ్రీనివాసరావు పేర్కొన్నారు. పట్టణంలోని ఇందిరా నగర్, ఎస్‌కెఆర్ మున్సిపల్ పాఠశాల, జనతాపేటలోని ఆంధ్రకేసరి మున్సిపల్ పాఠశాల, కలుగోళమ్మ పేటలోని మున్సిపల్ పాఠశాలలోని 10 మంది పేద విద్యార్థులకు మంగళవారం ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. సంఘ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జమ్మిగుంపుల బాలమస్తాన్‌నాయుడు మాట్లాడుతూ అమెరికాలో ఉంటున్న బోగినేని చెంచురామానాయుడు ఒక విద్యార్థికి రూ. 1,116 అందజేశారన్నారు. ఏటా ప్రతిభ చూపిన పేద విద్యార్థులకు కమ్మవారి సేవాసమితి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఉపకార వేతనాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు మందాడి తిరుమల ప్రసాద్, చల్లా వెంకటేశ్వర్లు, బాసం నాగేశ్వరరావు, గంగినేని రవి, మంచాల ప్రసాద్, కూరపాటి మాల్యాద్రి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీ గోవిందయ్య, వీ వెంకటేశ్వర్లు, కంకణాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు వేధిస్తున్నారని ఎమ్మెల్యే బొల్లినేనికి ఫిర్యాదు

కావలి: కలిగిరి నుంచి కావలికి వస్తున్న ఉదయగిరి ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావును కావలి-ఉదయగిరి రోడ్డులో బుడమగుంట క్రాస్ రోడ్డు సమీపంలో మంగళవారం స్థానిక వాహన చోదకులు ఆపారు. అక్కడ ప్రత్యేక పోలీసు బృందం వాహనాలు ఆపి వారిపై కేసులు నమోదు చేస్తు వాహన చోదకుల నుంచి మామూళ్లు వసూలు చేస్తున్నారని వాహన చోదకులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. ఒక ట్రాక్టరు యజమాని వచ్చి అన్ని పత్రాలు ఉన్నా పోలీసులు మాముళ్లు ఇవ్వమంటున్నారని తెలిపాడు. ఎమ్మెల్యే అక్కడున్న పోలీసులను పిలిచి ఆ ట్రాక్టరుకు అన్ని కాగితాలు ఉన్నా ఎందుకు నిలిపారని ప్రశ్నించగా పోలీసులు ఆ ట్రాక్టరును వెళ్లిపోమ్మన్నారు. వ్యవసాయం సీజన్‌లో ట్రాక్టర్లు నిలిపి ఏదో ఒక సాకు చూపి కేసులు రాసి స్వాధీనం చేసుకుంటున్నారని, దీంతో తామకు ఆర్థిక నష్టం, వ్యవసాయ పనులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని రైతులు ఎమ్మెల్యేకి తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఎస్పీ రామకృష్ణకు ఫోన్ చేసి పోలీసుల వేధింపులు, మామూళ్ల వసూలు గురించి వివరించారు. ఎస్పీ అక్కడున్న పోలీసులను ప్రశ్నించగా కేసులు రాసి అపరాధం వసూలు చేస్తున్నామే తప్ప మామూళ్లు కాదని ఎస్పీకి చెప్పారని తెలిసింది.

విధులకు డుమ్మా కొట్టిన వైద్య సిబ్బంది

దగదర్తి: స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక పీహెచ్‌సీలో సిబ్బంది జాతీయ జెండాను మాత్రం ఎగురవేసి వెళ్లిపోయారు. వైద్యం కోసం వచ్చిన ప్రజల నాడి పడిపట్టే నాథుడు, మందులు ఇచ్చేవారు కరువయ్యారు. క్షేత్ర సిబ్బంది వచ్చి జాతీయ జెండాను ఎగురవేసి 10:45 గంటల కల్లా తలుపులు మూసి వెళ్లిపోయారు. ఆదివారం, ప్రత్యేక సెలవు దినాల్లో మధ్యాహ్నం 12 గంటల వరకు ఓపీ నిర్వహించాలి. ఓపీ డ్యూటీ స్టాఫ్ నర్సు, ఫార్మాసిస్టు, అటెండర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసురావు మంగళవారం విధులకు హాజరు కాలేదు. దీంతో సుమారు 40 మంది పైగా రోగులు చికిత్స కోసం వచ్చి తలుపులు మూసి ఉండడం చూసి కొద్దిసేపు నిరీక్షించారు. ఎవరూ రాకపోవడంతో వెనుదిరిగి వెళ్లిపోయారు. వారు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కంచర్ల వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేశారు.

ఈ విషయంపై పీహెచ్‌సీ వైద్యులు అనితారెడ్డిని వివరణ కోరగా మధ్యాహ్నం 12 గంటల వరకు ఓపీ నిర్వహించాల్సిందిగా సిబ్బందిని ఆదేశించామని సిబ్బంది ఎవ్వరు సెలవు పెడుతున్నట్లు తన దృష్టికి రాలేదన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని ఆమె తెలిపారు.

మద్యం దుకాణం తరలింది.. మహిళల పంతం నెగ్గింది

కలిగిరి: పరికోటలో గ్రామానికి సమీపంలో లైసెన్సుదారులు మద్యం దుకాణం ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న పరికోట గ్రామస్థులు, కాలనీవాసులు, రామస్వామిపాలెం ప్రజలు జనావాసాల్లో మద్యం దుకాణాన్ని తొలగించాలని ఆందోళలన చేపట్టారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి దుకాణానికి మద్యం సరుకుతో లారీ రాగా సరుకు దించకుండా రాత్రంతా దుకాణం వద్దనే మహిళలు, కాలనీవాసులు జాగారం చేశారు. ఎక్సైజ్ అధికారులు, పోలీసులు ఎంత చెప్పినా వినలేదు. మంగళవారం ఎమ్మెల్యే బొల్లినేని కలిగిరి శిబిర కార్యాలయానికి తరలి వెళ్లి తమ గోడు వినిపించారు. ఈ ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే తమకు రక్షణ ఉండదన్నారు. స్పందించిన ఎమ్మెల్యే మద్యం దుకాణం ఏర్పాటు చేస్తున్న ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. గ్రామస్థులకు ఇబ్బంది లేకుండా దుకాణాన్ని మరో ప్రాంతంలో ఏర్పాటు చేయాలని సూచించాగా నిర్వాహులు అంగీకరించారు. ఎమ్మెల్యే హామీతో గ్రామస్థులు ఆందోళన విరమించారు.

విద్యార్థులకు పోలవరం, అమరావతిని చూపిస్తా : బొల్లినేని

కలిగిరి: నియోజకవర్గంలోని విద్యార్థులకు సొంత నగదుతో పోలవరం ప్రాజెక్టు రాజధాని అమరావతి ప్రాంతాలను చూపిస్తానని ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు పేర్కొన్నారు. స్థానిక జడ్పీ ఉన్నతపాఠశాలలో రూ.4.42లక్షల ఉపాధి నిధులతో చేపట్టిన క్రీడామైదానాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ఆటలూ ముఖ్యమేనన్నారు. విజ్ఞానయాత్రలో భాగంగా విద్యార్థులను పోలవరం, అమవరావతికి తీసుకెళ్తామన్నారు. సమావేశంలో పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో బాలికలకు మరుగుదొడ్లు ఉన్నాయి కాని నీటి సౌకర్యం లేదన్నారు. బాలురకు కూడా మరుగుదొడ్లు నిర్మించాలని కొరారు. పాఠశాలలో విషపురుగుల సంచారం ఎక్కువగా ఉన్నదని తరగతి మరమ్మతులు చేయించాలని ఎమ్మెల్యేను కోరారు. పాఠశాలకు రంగులు వేయించాలని పాఠశాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేయాలని ఎమ్మెల్యే బొల్లినేనిని కోరారు. ఈ సందర్భంగా వనం మనంలో భాగంగా పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికారప్రతినిధి మెట్టుకూరి చిరంజీవిరెడ్డి, జిల్లా రైతు సంఘ అధ్యక్షుడు బీవీ రామారావు, ఎంపీపీ మద్దసాని వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ కొండపల్లి వెంకట్రావు, మండల కన్వీనర్ వేళ్ల నరేంద్ర, ప్రధాన కార్యదర్శి పేరిచర్ల వెంకటసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాష్టమి వేడుకలు


గీతామందిరంలో మహిళల కోలాటం

కావలిటౌన్: కృష్ణాష్టమి సందర్భంగా మంగళవారం కావలి రైల్వేరోడ్డులోని గీతా మందిరంలో గోపూజ, గీతా పఠనం నిర్వహించారు. మహిళల కోలాటం, ఉట్టి కొట్టే కార్యక్రమం ఆకట్టుకున్నాయి. పాతూరు కృష్ణమందిరంలో భక్తులు కృష్ణభగవానుడును దర్శించుకుని పూజించారు. కోలాటం, ఉట్టి కొట్టే కార్యక్రమాల్లో మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

యాదవసంఘం ఆధ్వర్యంలో..

కొండాపురం: కృష్ణాష్టమి వేడుకలు కొండాపురంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. చిన్నారిని కృష్ణుడిగా అలంకరించి కేకును కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. ఎన్ని యుగాలుమారినా యావద్భారతదేశంలో ప్రతి ఒక్కరూ గుర్తించుకునే దైవం కృష్ణుడేనని సంఘ నాయకులన్నారు.

గ్రామోత్సవం


గ్రామోత్సవంలో శ్రీకృష్ణుడు

దగదర్తి: స్థానిక రామలింగేశ్వరుడి ఆలయంలో కృష్ణాష్టమి సందర్భంగా మంగళవారం శ్రీకృష్ణుని గ్రామోత్సవం జరిగింది. ఉత్సవ మూర్తిని పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కర్పూర హారతులు ఇచ్చి స్వామి వారి మొక్కులు తీర్చుకున్నారు.

కూలీలకు గాయాలు

కలిగిరి: ట్రాక్టరు ట్రాలీ బోల్తాపడిన ఘటనలో ముగ్గురు కూలీలు గాయపడ్డారు. ఈ ఘటన మండలంలోని సిద్దనకొండూరులో మంగళవారం జరిగింది. అనంతపురంకు చెందిన ట్రాక్టరు శనగకోసే యంత్రం ట్రాలీని తగిలించుకొని, దానిపై కూలీలను ఎక్కించుకొని పొలానికి వెళుతోంది. ఈ క్రమంలో ట్రాక్టరు పొలాలగుండా వెళుతున్నపుడు గట్లవద్ద ట్రాలీ బోల్తాపడింది. బొడ్డు భవాని, మందా పద్మ, మందా సుబ్బమ్మ గాయపడ్డారు. బాధితులను కావలికి తరలించారు.

'ఉత్తము'లు వీరే!



నెల్లూరులో జిల్లా ఇన్‌చార్జి మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, కలెక్టర్ ముత్యాలరాజ్ నుంచి ఉత్తమ అవార్డులు అందుకుంటున్న కేఎం. కమలకుమారి, ఎన్.రామచంద్రారెడ్డి, కే.సాయిరాం నాయుడు, డీ.మధుసూదనరావు, కే.జ్యోత్స్న, సీ.సుబ్రహ్మణ్యం, ఐ.భక్తవత్సలరెడ్డి, ఎం.మంజులమ్మ



సయ్యద్ సబీహా సర్వీన్, పీబీకే మూర్తి, కేవీఎన్ ఉపేంద్రకుమార్, బీ.వెంకటరావు, బీ.శరత్‌బాబు, ఎస్.వీరభద్రుడు, టీపీ. విఠలేశ్వర్, రాఘవరావు, శ్రీనివాసరావు,



ఎం.బాలసుందరరావు, డీవీ. సుబ్బారావు, జీ.సంగమేశ్వరరావు, వీ.సుధాకర్‌రెడ్డి, సీ.మాణిక్యరావు, ఎం.పుల్లయ్య, సీ.వెంకట నారాయణమ్మ, జీ. వెంకటేశ్వర్లు, ప్రమీలా



జీ. విద్యాసాగర్, ఎం.మల్లీశ్వరి, ఐ. కృష్ణయ్య, ఎస్ఏ. గోవిందరాజులు, షేక్. రియాజ్, టీ. సుబ్రమణ్యం, కే. వెంకటేశ్వర్లు, ఎస్. రమాకాంత్, షేక్. జరీనా



వీ. యజ్ఞనారాయణ, జీ. నాగేశ్వరరావు, కేఎస్. యస్దాని అహ్మద్, షేక్. ఇస్మాయిల్, కే. సునీల్, కే. మహేశ్వరయ్య, జీ. శ్రీనివాసరావు, ఎం. పెంచలయ్య



సీహెచ్. శాంతి సుకుమార్, వై. జ్యోష్ణవి, సీహెచ్. భువి, సీహెచ్. తేజస్వీ, కే. జయపాల్, షేక్. బాబు, డీబీవీ. రంగారావు, కే. కరుణాకరన్, సీహెచ్. వెంకమ్మ,



ఉమామహేశ్వరి, ఉదయలక్ష్మీ, జీబీ. వెంకటేశ్వర్లు, ఎస్. పద్మజ, వీవీ. రఘురాం, జెడ్, పద్మావతి, డీ. ఆదినారాయణ, సీహెచ్.శ్రీనివాసులు, ఎం.శిరీషా



తిరుపతిలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పరాక్రమ పతకం అందుకుంటున్న ఎస్‌బీ ఎస్ఐ ఎస్‌కే షఫీఅహ్మద్ (నెల్లూరు), పోలీసు కానిస్టేబుల్ వీ.గోపాలయ్య (నెల్లూరు)



నెల్లూరులో లబ్ధిదారులకు కారు తాళం, విద్యార్థులకు సమ దుస్తులు అందజేస్తున్న మంత్రి అమరనాథ్‌రెడ్డి

సూళ్లూరుపేటకు త్రిసభ్య కమిటీ

- పట్టుకోల్పోతున్న పరసా.. నేతల్లో సమన్వయ లోపం
- పనుల పందేరం, ఉద్యోగుల బదిలీలలో విమర్శలు
- టీడీపీ బలోపేతానికి అధిష్ఠానం నిర్ణయం?

నెల్లూరు, (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : సూళ్లూరుపేట నియోజకవర్గంలో టీడీపీ బలోపేతానికి త్రిసభ్య కమిటీ వేయనున్నారు. ప్రస్తుత ఇన్‌చార్జి పరసారత్నం పట్టుకోల్పోతున్న నేపథ్యంలో అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. 2014 ఎన్నికల్లో గెలుపొందిన టీడీపీ ఎమ్మెల్యేలు, ఆయా నియోజకవర్గాల ఇన్‌చార్జిలుగా కొనసాగుతున్నారు. ఓడిపోయిన అభ్యర్థులను ఇన్‌చార్జిలుగానే అధినేత చంద్రబాబు ప్రకటించి, వారికే నియోజకవర్గ పెత్తనం అప్పచెప్పారు. ఇన్‌చార్జి అంటే ఎంతో కీలకమైన బాధ్యత. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వీరి కనుసన్నల్లోనే జరుగుతాయి. నియోజకవర్గంలో అధికారుల బదిలీల నుంచి అన్ని కార్యక్రమాలు నియోజకవర్గ ఇన్‌చార్జి సిఫార్సు లేఖతోనే అన్నట్లుగా మారాయి. అందుకనే ఎమ్మెల్యే కాకపోయినా అధికార దర్పంతో ఇన్‌చార్జి హోదాలో ఎమ్మెల్యేల కన్నా పవర్‌ఫుల్‌గా వీరు పెత్తనం చేస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో వీరే అభ్యర్థులన్న సంకేతాలు కూడా ఉండడంతో వీరిపై ఎంతో బాధ్యత ఉంది. పార్టీ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకుపోవడమే కాక, నియోజకవర్గంలోని నేతలు, కేడర్‌ను సమన్వయపరుచుకుని నడవాల్సి ఉంది.

● మొదటి నుంచి విమర్శలే

సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్‌చార్జిగా మాజీ మంత్రి పరసా రత్నం నియమితులయ్యారు. ఈ మూడేళ్లలో ఆయన సారథ్యంలోనే నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పార్టీ కార్యక్రమాలు అమలు జరిగాయి. కాంగ్రెస్ నుంచి టీడీపీలో చేరిన ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి కొంత పెత్తనం చేస్తున్నా ఆర్థిక కారణాలతో ఆయన పార్టీ నుంచి సస్పెండ్ అయ్యారు. దీంతో వాకాటి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. వేనాటి రామచంద్రారెడ్డి, పారిశ్రామిక వేత్త కే గంగాప్రసాద్ తదితరులు ఉన్నా పెత్తనం మాత్రం పరసా రత్నమే చూస్తూ వస్తున్నారు. గతంలో ఎంతో సౌమ్యుడిగా, పరిపాలనాధ్యక్షుడిగా పేరు తెచ్చుకున్న పరసా ఈ సారి ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తూ విమర్శలు మూటకట్టుకుంటున్నారు. నీరు-చెట్టు పనుల్లో పెద్ద ఎత్తున కమీషన్ల దందాకు తెర లేపారని ఆరోపణలతోపాటు ఉద్యోగుల బదిలీలతో చేతివాటం, పలు విమర్శలు వెల్లువెత్తాయి. వీటన్నింటిపై పత్రికల్లో కథనాలు రావడంతోపాటు సీఎం చంద్రబాబు నిర్వహించిన సర్వేలో కూడా ఇవి నిజమని తేలాయి. ఇటీవల పరసా రత్నంను అమరావతికి పిలిపించి అధిష్ఠానం గట్టిగా మాట్లాడి ఇలాంటి విమర్శలు పునరావృతం కాకూడదని హెచ్చరించినట్లు సమాచారం.

● సీఎం అసహనం

ఇదే సందర్భంలో జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్రతో సీఎం చంద్రబాబు చర్చించి సూళ్లూరుపేట నియోజకవర్గంపై వస్తున్న విమర్శలపై అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని బీదను ఆదేశించారు. పలు సందర్భాల్లో బీద కూడా పరసాతో మాట్లాడి కొన్ని సూచనలు చేసి అందరిని సమన్వయం చేసుకుని నడవాలని కోరారు. కొందరు తనకు సహకరించడం లేదని వారు చేసే వ్యవహారాల వల్లే ఇలాంటి ఆరోపణలు వస్తున్నాయని పరసా సమర్థించుకునే ప్రయత్నం చేసినట్లు సమాచారం. అధినేత స్వయంగా హెచ్చరించినా నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిలో మార్పు రాలేదు. ఇటీవల నిర్వహించిన సర్వేలో టీడీపీ గ్రాఫ్ పడిపోతున్నట్లు వెల్లడైంది. ఇక పార్టీని చక్కదిద్దాలని పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది.

● త్రిసభ్య కమిటీ

ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న పరసా పట్టుకోల్పోవడం, సమన్వయ లోపం స్పష్టమవడంతో నియోజకవర్గ పెత్తనాన్ని త్రిసభ్య కమిటీకి అప్పగించాలని టీడీపీ అధిష్ఠానం నిర్ణయించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. నియోజకవర్గంలో ముఖ్య నేతల పేర్లను త్రిసభ్య కమిటీకి పరిశీలిస్తున్నట్లు సమాచారం. పార్టీతో ఉన్న అనుబంధం, నియోజకవర్గంలో పట్టు, రాబోయే ఎన్నికల్లో సహకారం తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని నంద్యాల ఉప ఎన్నికల అనంతరం ఈ కమిటీని ప్రకటించనున్నారు. కాగా పార్టీ నుంచి సస్పెండ్ అయిన ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డిని తిరిగి పార్టీలోకి చేర్చుకోవాలని జిల్లా నేతలు అధిష్ఠానాన్ని కోరారు. ఆర్థిక లావాదేవీలకు సంబంధించి సీబీఐ వాకాటి ఇల్లు, రికార్డులు పరిశీలించిందే తప్ప మరే విధమైన అరెస్టులు చేయలేదని, అందుకని పునఃపరిశీలించాలని జిల్లా నేతలు కోరుతున్నారు.



డాక్టర్ ఠాగూర్‌ను సస్పెండ్ చేయాలని రాస్తారోకో చేస్తున్న యానాదుల సంఘం నాయకులు

కీచక వైద్యుడ్ని సస్పెండ్ చేయాలి

యానాదుల సంఘం డిమాండ్

పొదలకూరు: పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స కోసం వచ్చిన గర్భిణిపై అత్యాచార యత్నానికి పాల్పడిన కీచక వైద్యుడు రవీంద్రనాథ్ ఠాగూర్‌ను వెంటనే కోర్టులో హాజరుపరచి, విధుల నుంచి తప్పించాలని మంగళవారం పొదలకూరులో ఆంధ్రప్రదేశ్ యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. వృత్తికే కళంకం తెచ్చిన డాక్టర్ ఠాగూర్ డిగ్రీని రద్దుచేయాలని నినాదాలు చేశారు. అనంతరం పంచాయతీ బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ఆందోళనకు టీడీపీ, బీజేపీ, సీపీఎం నేతలు మద్దతు పలికారు. ఏపీ యానాదుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కల్లూరు చినపెంచలయ్య మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా సేవలందించాల్సిన వైద్యుడు గర్భిణిపై అత్యాచారానికి పాల్పడటం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏకొల్లు వేణు, ఇండ్ల బ్రహ్మయ్య, కొట్లపాటి వెంకటేశ్వర్లు, తాటిబోయిన వెంకటేశ్వర్లు, మానికులు చెంచుకృష్ణయ్య, దాసరి సురేంద్రబాబు, చింతగింజల చినసుబ్రహ్మణ్యం, బోలా మనోహర్ పాల్గొన్నారు.

చలివేంద్రలో విషజ్వరంతో మహిళ మృతి

వైద్యులపై ఈదూరు ఆగ్రహం

ముత్తుకూరు: ముత్తుకూరు పంచాయతీ చలివేంద్ర గ్రామంలో మంగళవారం విషజ్వరంతో వెడిచర్ల రామమ్మ(60) మృతి చెందింది. దీంతో సర్పంచు అధికారులను అప్రమత్తం చేశారు. వారం రోజుల కిందట చలివేంద్రకు చెందిన చరణ్ జ్వరంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని మంత్రి సోమిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి, డీఎంహెచ్‌వోకు సమాచారమిచ్చారు. డీఎంహెచ్‌వో వరసుందరం తనిఖీచేసి వెళ్లి వైద్యశిబిరం ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారుల ఉదాసీనంతో ఇప్పటికే ఇద్దరు మృతి చెందారని, పదులు సంఖ్యలో ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స పొందుతున్నారని గ్రామస్థులు చెప్పారు. కాగా సర్వేపల్లి డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు ఈదూరు రామమోహన్‌రెడ్డి రామమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. పేదలకు వైద్య సేవలు సక్రమంగా అందడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచు సుంకర శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మూడు సిలికా లారీలు సీజ్

తడ : అదనపు లోడ్‌తో వెళ్తున్న మూడు సిలికా లారీలను పోలీసులు మంగళవారం తెల్లవారుజామున పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. రోడ్డు భద్రతా తనిఖీలలో భాగంగా ఎస్సై వెంకటేశ్వరరావు పోలీస్ స్టేషన్‌కు సమీపం జాతీయ రహదారి వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో అదనపు లోడ్‌తో వెళ్తున్న మూడు సిలికా లారీలను గుర్తించారు. వాటిని పట్టుకొని రవాణాశాఖ కార్యాలయానికి అప్పగించారు. అలాగే చెక్‌పోస్టు గనులు, భూగర్భశాఖకు సైతం సమాచారం అందించి లారీలో ఉన్నది సిలికానా లేక ఇసుక అన్నది పరీక్షించాలంటూ ఎస్‌ఐ కోరారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అడ్డుకుంటామని అయితే సిలికాకు, ఇసుకకు తేడా తెలియడం లేదన్నారు. కిందిభాగంలో ఇసుక, పైభాగంలో సిలికాతో ఇసుక రవాణా జరుగుతున్నట్లుగా తెలిసిందని అందుకే ప్రతి సిలికాలారీని తనిఖీ చేసి అనుమానిత లారీలను గనులు, భూగర్భ శాఖకు అప్పగిస్తున్నామని చెప్పారు.

పట్టపగలు ఇంట్లో చోరీ

దొరవారిసత్రం: దొరవారిసత్రం మండలం బుదూరు గ్రామ పంచాయతీ పరిధిలోని వినాయక నగర్‌లో మంగళవారం ఓ ఇంట్లో పట్టపగలు చోరీ జరిగింది. దీనదయాల్ అనే వ్యక్తి ఇంట్లో ఉదయం ఇంటి తలుపులు పగలుగొట్టి 4 సవర్ల బంగారు ఆభరణాలు, రూ.10 వేలు నగదుతో పాటు, హుండీని అపహరించుకెళ్లారు. హుండీలో కూడా 30వేల వరకు నగదు ఉండవచ్చని బాధితులు తెలిపారు. ఇంటి యజమాని భార్య పశువులు తోలుకుని బయటకు వెళ్లి గంట వ్యవధిలో ఇంటికి వచ్చేలోపే దొంగలు ఇంటిని కొల్లగొట్టారు. ఇది స్థానికుల పనే అయి ఉంటుందని బాధిత కుటుంబం అనుమానిస్తోంది. చోరీపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏఎస్‌ఐ శ్రీనివాసులురెడ్డి, క్రైంపార్టీ బృందం సభ్యులు చోరి జరిగిన ఇంటిని పరిశీలించి విచారణ చేపట్టారు.


చోరీ జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న పోలీసులు

'వీపీఆర్'లో స్వాతంత్ర్య దినోత్సవం

నెల్లూరు (సాంస్కృతికం) : స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వీపీఆర్ విద్యాలయంలో ఆ సంస్థ అధినేత వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. కరస్పాండెంట్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సారథ్యంలో విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ వీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

ఎమ్మెల్యే 'బొల్లినేని'కి చేదు అనుభవం

- పసుపు కుంభకోణంపై నిరసన
- ఆగ్రహించిన కార్యకర్తలు

వరికుంటపాడు: ఇటీవల ఉదయగిరి మార్క్‌ఫెడ్‌లో చోటుచేసుకొన్న పసుపు కుంభకోణం ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావును వెంటాడుతూనే ఉంది. తాజాగా మండల పరిధిలోని జడదేవి గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీగంగమ్మతల్లి ఉత్సవాల్లో పాల్గొనేందుకు వెళ్లిన బొల్లినేనికి అక్కడ చేదు అనుభవం ఎదురైంది. ఆలయానికి చేరుకొన్న ఆయన ప్రత్యేక పూజల అనంతరం గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంటనే అక్కడే ఉన్న కొంతమంది గ్రామస్థులు ఆయన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధికి ఏలాంటి చర్యలు చేపట్టకుండా పసుపు కుంభకోణంలో అవినీతికి పాల్పడిన వారికి మద్దతు పలుకుతుండడం హేయమైన చర్య అని దుయ్యబట్టారు. అలాంటి వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆయనతోపాటు అవినీతికి పాల్పడిన వారికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. ఏమైనా మాట్లాడాల్సి ఉంటే కలిగిరి క్యాంపు కార్యాలయానికి వెళ్ళి మాట్లాడాలని మరి కొంతమంది నాయకులు సర్ది చెప్పినప్పటికీ ఆందోళనకారులు ఒప్పుకోలేదు. దీంతో చేసేదేమీ లేక తీవ్ర అసహనానికి గురైన బొల్లినేని అక్కడ నుంచి వెళ్ళిపోయారు. కాగా సోమవారం వరికుంటపాడులో జరిగిన పార్టీ మండల సర్వసభ్య సమావేశంలోనూ ఇదే గ్రామానికి చెందిన కార్యకర్తలు పసుపు కుంభకోణంలో అవినీతికి పాల్పడిన వారిని సస్పెండ్ చేయాలంటూ సభా వేదిక వద్ద కూడా నినాదాలు చేపట్టడం మండలంలోనూ సర్వత్రా చర్చానీయాంశంగా మారింది.

కనుల పండువగా స్వాతంత్ర్య వేడుకలు


బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : కూరగాయలతో భారతదేశం చిత్రపటం.. భరతమాత వేషధారణలో విద్యార్థిని


ముత్తుకూరు : కృష్ణపట్నం పోర్టులో..


కోవూరులో విద్యార్థుల ప్రదర్శన


గూడూరులో అగ్ని విన్యాసం





కస్తూర్బా కళాక్షేత్రంలో నృత్యం చేస్తున్న కళాకారులు


నేను స్టీరింగ్ తిప్పితే.. : ట్రాక్టర్‌పై మంత్రి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర


తడ : జాతీయజెండాతో తైవాన్ దేశస్థులు

నెల్లూరు (సాంస్కృతికం) : దేశ 71వ స్వాతంత్ర్యదిన వేడుకలు మంగళవారం జిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాని ముఖ్య అతిథిగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొని పోలీసు వందనం స్వీకరించి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు, ఎస్పీ రామకృష్ణలతో కలిసి శాంతి కపోతాలను ఎగురవేశారు. స్వాతంత్ర దినోత్సవ సందేశాన్ని వినిపించి స్వాతంత్ర్య సమరయోధుడు ఆర్.దేవదానంను ఘనంగా సత్కరించారు. అనంతరం అతిథులను మంత్రి పరిచయం చేసుకున్నారు. పోలీసు మైదానంలో గతం కంటే ఈ ఏడాది ఏర్పాట్లు బాగున్నాయి. జిల్లా ప్రగతిని చాటుతో 18 ప్రభుత్వశాఖలు తమ ప్రగతి రథాలను ప్రదర్శించాయి. ఈ ప్రదర్శనలో మొదటి స్థానాన్ని డ్వామా శాఖ, ద్వితీయ స్థానాన్ని రెవెన్యూ శాఖ తృతీయ స్థానాన్ని వ్యవసాయ, నగర పాలక సంస్థలు గెలుచుకున్నాయి. జలవనరుల శాఖ, వైద్యశాఖ ఆధ్వర్యంలో తల్లీబిడ్డల శకటం, చంద్రన్న సంచార చికిత్స వాహనం, 108 వాహనాలు కూడా పాల్గొన్నాయి. డీఆర్‌డీఏ, అటవీశాఖ, సర్వశిక్షా అభియాన్, విద్యాశాఖ, జిల్లా శిశు సంక్షేమం- అభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, గృహ నిర్మాణ శాఖ, ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ శాఖలు, ఉద్యాన వన శాఖలు తమ ప్రగతిని చాటుతూ ప్రదర్శనలో పాల్గొన్నాయి.




నేను సైతమంటూ మువ్వన్నెల జెండాతో ఓ చిన్నారి


ప్రథమ స్థానంలో నిలిచిన 'డ్వామా' శకటం


'రెవెన్యూ'ది రెండో స్థానం




వ్యవసాయం, నెల్లూరు కార్పొరేషన్ శకటాలకు మూడో స్థానం

● అలరించిన నృత్య ప్రదర్శనలు

71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 5 పాఠశాలలకు చెందిన విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆబాలగోపాలాన్ని ఆకట్టుకున్నాయి. దాదాపు 110 మంది విద్యార్థులతో వివిధ దేవతామూర్తులు, జాతీయ నాయకులు, స్వాతంత్ర్య సమర యోధుల వేషాలతో నమో ఆంధ్రప్రదేశ్ నమో జయజయ అమరావతి అంటూ... పిరమిడ్లతో ప్రదర్శించిన నృత్యం ప్రేక్షకులను కట్టిపడేసింది. మూలాపేట లిటిల్ ఏంజల్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థుల నృత్య ప్రదర్శన ప్రథమ బహుమతితోపాటు ప్రత్యేక అభినందనలు అందుకుంది. 'ఏ దేశమేగినా పొగడరా నీ తల్లి భూమి భారతిని' అంటూ నెల్లూరు ప్రగతి చారిటీస్ ప్రత్యేక ప్రతిభ బాలబాలికలు నృత్యాన్ని, చేసిన నెమలి నృత్యం అందరినీ ఆకట్టుకుంది. వీరికి ద్వితీయ బహుమతి లభించింది. చంద్రశేఖరపురం ఏపీ రెసిడెన్సియల్ పాఠశాల విద్యార్థినులు 'జయహో' రీమిక్స్‌తో 'జగతి సిగలో జాతి కొమ్మలకు వందనం' అనే గీతానికి అద్భుతంగా నృత్య ప్రదర్శన చేసి తృతీయ బహుమతి దక్కించుకున్నారు. తరువాత స్థానాలను పచ్చని చెట్టు నీదిరా అంటూ కోవూరు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు, దేశ్‌కీరంగీలా అంటూ బుచ్చిరెడ్డిపాళెం, ఏపీ రెసిడెన్సియల్ పాఠశాల విద్యార్థులు దక్కించుకున్నారు. వీరికి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అమరనాథ్ రెడ్డి, కలెక్టర్, జిల్లా ఎస్పీలు జ్ఞాపికతలు అందజేసి ప్రశంసించారు.

● ఆకట్టుకున్న ఎగ్జిబిషన్లు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలీసు పెరేడ్ మైదానంలో రాష్ట్ర క్రిష్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ 400 మంది మహిళలకు 20 లక్షల వ్యయంతో కుట్టుమిషన్లు అందజేసింది. పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ కూడా మహిళలకు కుట్టుమిషన్లు అందజేసింది. అగ్నిమాపక దళం ప్రమాదాలు, నివారణపై డెమో ప్రదర్శన ఇచ్చింది. రాష్ట్ర శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ తమ లబ్ధిదారుల ఉత్పత్తుల ప్రదర్శనతో ఆకట్టుకుంది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వైద్య శిబిరం నిర్వహించింది. విద్యాశాఖ దాని అనుబంధ శాఖలతో విద్యా బోధనలపై ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలను వివరించింది. బీసీ కార్పొరేషన్ ద్వారా కోటి 30లక్షలు విలువ కలిగిన పరికరాలు, కాపునాడు కార్పొరేషన్ ద్వారా 15 లక్షల ఆస్తులు, జేసీబీలు అందజేశారు. వికలాంగుల సంక్షేమశాఖ రూ.73.280 లక్షల విలువ చేసే 14 మందికి ట్రైసైకిళ్లు, 2 వీల్ చైర్లు మంత్రి ద్వారా అందజేసింది. ఎస్సీ కార్పొరేషన్ 4129 మందికి రూ.47.2 కోట్ల విలువ చేసే ఆస్తులను మంత్రి ద్వారా అందజేసింది. అలాగే ఐటీడీఏ శాఖ నిరుద్యోగులకు టాక్సీలకు రుణాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, విజయా డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కిలారి వెంకటస్వామినాయుడు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చాట్ల నరసింహారావు, మాజీ ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధర్ కృష్ణారెడ్డి, కార్పొరేటర్ నూనె మల్లికార్జున్ యాదవ్, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ జలదంకి సుధాకర్‌రావు, బెజవాడ ఓబుల్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది, నగర ప్రముఖులు పాల్గొన్నారు.




విద్యార్థినులతో కలెక్టర్ ముత్యాలరాజు ఇతర అధికారులు


మత్స్యకారులకు రూ.45కోట్ల చెక్కు అందజేస్తున్న మంత్రి


మీ సేవలు అజరామరం : స్వాతంత్ర్య సమరయోధుడికి సత్కారం



- ● జిల్లా ప్రగతిని చాటిన రథాలు
- ● ఆకట్టుకున్న ఎగ్జిబిషన్‌లు
- ● 'కస్తూర్బా'లో అలరించిన నృత్యోత్సవాలు

● కస్తూర్బా కళాక్షేత్రంలో...

కస్తూర్బా కళాక్షేత్రంలో మంగళవారం రాత్రి 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా నృత్యోత్సవాలు, కళాకారులకు సత్కారాలు జరిగాయి. జిల్లా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో జరిగిన సాంస్కృతిక ప్రదర్శనల్లో గొలగమూడి వెంకయ్యస్వామి ఆశ్రమ విద్యార్థులచేత రక్తదానం, మహాదానం అనే నృత్యాన్ని ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నారు. కళాదీప్తి డ్యాన్సు స్కూల్ విద్యార్థుల జానపద నృత్య ప్రదర్శన అలరించింది. కలిగిరి కస్తూర్బా బాలికా విద్యాలయం విద్యార్థులు దేశ భక్తి గీతానికి నృత్య ప్రదర్శన చేసి ప్రశంసలు అందుకున్నారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ కళా రంగాలలో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులైన చలంచర్ల భాస్కర్‌రెడ్డి (రచయిత) కృష్ణదాస్ (జానపదం), సురభి వనారస లక్ష్మి (పౌరాణికం) నెల్లూరు అన్నపూర్ణ (చిత్రలేఖనం), పాటూరి శ్రీనివాసులు (సంగీతం), బండిచిట్టి బాబు (నృత్యం), చిల్లర సుబ్బారావు (సాంఘిక నాటికలు), పురాణం కల్పన (శాస్త్రీయ నృత్యం), వినుకొండ సుబ్రహ్మణ్యం (డోలు), వెళ్లపాళెం మాధురి (సాంస్కృతిక రంగం)లకు ఘన సత్కారాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రేవు ముత్యాలరాజు, జేసీ-2 వెంకటసుబ్బారెడ్డి, డీఈవో మువ్వా రామలింగం, మార్కెటింగ్ శాఖ ఏడీ ఉపేంద్రకుమార్, డ్వామా పీడీ హరిత, డీడీ లాల్‌జాన్‌బాషా పాల్గొన్నారు.




నెల్లూరులోని పోలీస్ పరేడ్ మైదానంలో విద్యార్థుల ప్రదర్శన


గౌరవ వందనం స్వీకరిస్తూ..


శాంతికపోతాలు ఎగరేస్తున్న మంత్రి, కలెక్టర్, ఎస్పీ


పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు


సీతారామపురం రెసిడెన్షియల్ స్కూలు విద్యార్థినుల ప్రదర్శన


అల్లూరి సీతారామరాజుపై తుపాకీ ఎక్కుపెట్టిన తెల్లదొరలు : విద్యార్థుల ప్రదర్శన


ప్రగతి చారిటీస్ విద్యార్థుల నృత్యం

KIND : JLHJMOCE :: BEST : ------

పోలిక పరీక్ష

మోడల్ - 2

1. **GAME: EmAg :: PLAY : -------**
ఎ) YaLp బి) YAlp సి) yalP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: Game పదాన్ని అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తదుపరి చిన్న అక్షరం విధానంలో రాశారు. అలాగే PLAYను అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తరవాత చిన్న అక్షరం రాస్తే YaLp సమాధానమవుతుంది.

2. **RENT: UOFS :: SOFT : --------**
ఎ) UHQT బి) VGQT సి) UGPT డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: RENTకు+1 చేస్తే R +1 = S, E+1 =F, N + 1 = O, T+ 1 = U అంటే SFOU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UOFS అయింది. అలాగే SOFT కు +1 చేస్తే తదుపరి అక్షరాలు S+ 1 = T, O + 1 = P, F + 1 = G, T + 1 = U, అంటే TPGU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UGPT సమాధానమవుతుంది.

3. **KIND : JLHJMOCE :: BEST : ------**
ఎ) ACDERSTU బి) ACDFRTSU
సి) AFCDRSTU డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: K కు వెనక, తదుపరి అక్షరాలు J L
I కు వెనక, తదుపరి అక్షరాలు H J
N కు వెనక, తదుపరి అక్షరాలు M O
D కు వెనక, తదుపరి అక్షరాలు C E
వీటిని వరసగా రాస్తే JLHJMOCE
అలాగే BEST లోని ప్రతి అక్షరానికి వెనక, తదుపరి అక్షరాలు రాస్తే ACDFRTSU సమాధానమవుతుంది.

4. **FOUND: ENTMC :: GIVEN : -----**
ఎ) FHUDM బి) EGVCM
సి) FHVCM డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: FOUND పదంలోని ప్రతి అక్షరానికి -1 చేయాలి. అంటే అక్షరం వెనక అక్షరం రాయగా F-1= E, O-1= N, U-1 = T, N-1 = M, D- = C అంటే ENTMC
అలాగే GIVENలో ప్రతి అక్షరానికి - 1/వెనక అక్షరం రాస్తే
G - 1 = F, I - 1 = H, V - 1 = U, E - 1 = D, N - 1 = M
FHUDM సమాధానమవుతుంది.

5. **SMILE : DKHLR :: EXIST : -------**
ఎ) RSHWD బి) SRHWD
సి) RSHDW డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: SMILE పదంలోని ప్రతి అక్షరానికి వెనక



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

అక్షరం రాస్తే
S - 1= R, M- 1 = L, I - 1 = H, L- 1 = K, E - 1 = D
అంటే RLHKD దీనిని రివర్స్‌లో రాస్తే DKHLR అయింది. అలాగే EXIST పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాసి తరవాత వాటిని రివర్స్‌లో రాస్తే SRHWD సమాధానమవుతుంది.

6. **MAP : 30 :: AIM : --------**
ఎ) 23 బి) 24 సి) 26 డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MAPలో M అంటే 13వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. P అంటే 16వ అక్షరం. 13+1+16= 30. అలాగే AIMలో A అంటే మొదటి అక్షరం, I అంటే 9వ అక్షరం, M అంటే 13వ అక్షరం కాబట్టి 1 + 9 + 13 = 23 సమాధానమవుతుంది.

7. **EXAM: VCZN :: NOTE :-------**
ఎ) MLGV బి) GLVM
సి) GLMV డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: సవ్యదిశలో అయిదో అక్షరం E
అపసవ్య దిశలో అయిదో అక్షరం V
సవ్యదిశలో 24వ అక్షరం X
అపసవ్యదిశలో 24వ అక్షరం C
సవ్యదిశలో మొదటి అక్షరం A
అపసవ్యదిశలో మొదటి అక్షరం Z
సవ్యదిశలో 13వ అక్షరం M
అపసవ్యదిశలో 13వ అక్షరం N
అలాగే NOTEకు అపసవ్యదిశలో ఆయా సంఖ్యల అక్షరాలు రాస్తే MLGV సమాధానమవుతుంది

8. **CALM : 158 :: LONG: --------**
ఎ) 130 బి) 148 సి) 120 డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: అపసవ్యదిశలో 24 వ అక్షరం C
అపసవ్యదిశలో 26 వ అక్షరం A
అపసవ్యదిశలో 15 వ అక్షరం L
అపసవ్యదిశలో 14వ అక్షరం M
24 + 26 + 15 + 14 = 79. దీనికి రెట్టింపు 158
అలాగే LONG లోని అక్షరాలకు అపసవ్యదిశలో సంఖ్యలు వరసగా
15 + 12 + 13 + 20 = 60. దీనికి రెట్టింపు 120

9. **PARTNER: OBPUKFN :: CREATOR : --------**
ఎ) BSCBNPQ బి) BSCBQPN
సి) BBCSPQN డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

16	1	18	20	14	15	18	3	18	5	1	20	15	18
P	A	R	T	N	E	R	C	R	E	A	T	O	R
-1	+1	-2	+1	-3	+1	-4	-1	+1	-2	+1	-3	+1	-4
O	B	P	U	K	F	N	B	S	C	B	Q	P	N
15	2	16	21	11	6	14	2	19	3	2	17	16	4

10. **MISTAKE : IAEMSTK :: TEACHER: - -------**
ఎ) EAETCHR బి) TACHEER
సి) ACETEHE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MISTAKE పదంలో అచ్చులకు (A, E, I, O, U) సంబంధించిన అక్షరాలను ముందుగా, తదుపరి మిగిలిన అక్షరాలు రాశారు. అలాగే TEACHER పదంలో అచ్చుల అక్షరాలు ముందుగా రాసి తరవాత మిగిలిన అక్షరాలు రాస్తే EAETCHR సమాధానమవుతుంది

11. **COUSIN: NSOCUI :: REASON:--------**
ఎ) NRSEAO బి) AESONR
సి) NSERAO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

1	2	3	4	5	6	6	4	2	1	3	5
C	O	U	S	I	N	N	S	O	C	U	I
1	2	3	4	5	6	6	4	2	1	3	5
R	E	A	S	O	N	N	S	E	R	A	O

12. **KING : TMRP :: NIKE : ------**
ఎ) PRVM బి) VPRM సి) PRMY d) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: KING పదాన్ని రివర్స్‌లో రాస్తే GNIK ఇప్పుడు
సవ్య దిశలో ఏడో అక్షరం G
అపసవ్యదిశలో ఏడో అక్షరం T
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
ఇప్పుడు KING పదం TMRPగా మారింది
అలాగే NIKE పదాన్ని రివర్స్‌లో రాయగా EKIN వస్తుంది. ఇప్పుడు
సవ్యదిశలో 5వ అక్షరం E
అపసవ్యదిశలో 5వ అక్షరం V
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
కాబట్టి VPRM సమాధానమవుతుంది

13. **EAR : 90 :: BIG : --------**
ఎ) 126 బి) 128 సి) 104 డి) 118
సమాధానం: ఎ
వివరణ: EAR పదంలో వర్ణమాల ప్రకారం E అంటే 5వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. R అంటే 18వ అక్షరం. 5, 1, 18 లను గుణించగా 90 వస్తుంది. అలాగే BIG పదంలో B అంటే 2వ అక్షరం, I అంటే 9వ అక్షరం, G అంటే 7వ అక్షరం. 2, 9, 7 లను గుణించగా 126 వస్తుంది. సమాధానం 126

14. **SMILE : TOLPJ :: LAUGH : --------**
ఎ) CKMMX బి) MCXKM
సి) CXKMM డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

19	13	9	12	5	12	1	21	7	8
S	M	I	L	E	L	A	U	G	H
+1	+2	+3	+4	+5	+1	+2	+3	+4	+5
T	O	L	P	J	M	C	X	K	M
20	15	12	16	10	13	3	24	11	13

15. **ICE: HAB::BIG : -------**
ఎ) AGD బి) DAG సి) GAD డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

9	3	5	2	9	7
I	C	E	B	I	G
-1	-2	-3	-1	-2	-3
H	A	B	A	G	D
8	1	2	1	7	4

16. **TABLE : UDGSN :: CHAIR: ----------**
ఎ) DKERAG బి) DKFPA
సి) DKFPZ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

20	1	2	12	5	3	8	1	9	18
T	A	B	L	E	C	H	A	I	R
+1	+3	+5	+7	+9	+1	+3	+5	+7	+9
U	D	G	S	N	D	K	F	P	A
21	4	7	19	14	4	11	6	16	27

గమనిక: Z తరవాత A ను 27వ అక్షరంగా భావిస్తారు

మోడల్ - 3

సంఖ్యలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో ఒక అంకెను దానికి ఒక రకమైన సంబంధాన్ని ఇస్తారు. మరో అంకె ఇచ్చి ఆ అంకెకు కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు.

1. **5: 125 :: 7: --------**
ఎ) 348 బి) 369 సి) 343 డి) 386
సమాధానం: సి
వివరణ: 5కి ఘనం 125 అలాగే 7 కి ఘనం 343

2. **11: 132 :: 14 : --------**
ఎ) 210 బి) 228 సి) 232 డి) 248
సమాధానం: ఎ
వివరణ: 11^2 + 11 = 121 + 11 = 132 అలాగే 14^2 + 14 = 196 + 14 = 210

3. **20:44:: 35: ----------**
ఎ) 85 బి) 74 సి) 88 డి) 92
సమాధానం: బి
వివరణ: 20 x 2 +4 = 44 అలాగే 35 x 2 +4 = 74 సమాధానమవుతుంది

4. **5:120:: 8: --------**
ఎ) 502 బి) 512 సి) 508 డి) 504
సమాధానం: డి
వివరణ: 5 ఘనం 5^3 - 5 = 125 - 5= 120 అలాగే 8^3 - 8= 512 - 8 = 504

5. **3:27 :: 5: ---------**
ఎ) 120 బి) 125 సి) 315 డి) 425
సమాధానం: బి
వివరణ: 27 అనేది 3కి ఘనం అలాగే 125 అనేది 5కి ఘనం

6. **I + K : 60 :: L + T : ----------**
ఎ) 96 బి) 99 సి) 105 డి) 120
సమాధానం: ఎ
వివరణ: I + K అంటే 9 + 11 = 20. 20x3 = 60
I అంటే 9వ అక్షరం, K అంటే 11 వ అక్షరం అలాగే L + T అంటే 12 + 20 = 32. 32x 3= 96
L అంటే 12 వ అక్షరం, T అంటే 20 వ అక్షరం

7. **3: 81 :: 4 : ----------**
ఎ) 196 బి) 240 సి) 128 డి) 256
సమాధానం: డి
వివరణ: 3 x 3 x3 x 3 = 81 అలాగే 4 x 4 x 4 x 4 = 256

ఉద్యోగాలు

ముంబై పోర్ట్ ట్రస్ట్

ముంబై పోర్ట్ ట్రస్ట్ స్పోర్ట్స్ క్లబ్ - స్పోర్ట్స్ ట్రైనీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 56**
గేమ్స్ వారీ ఖాళీలు: అథ్లెటిక్స్ 5, షటిల్ బ్యాడ్మింటన్ 3, బాడీ బిల్డింగ్ 2, క్రికెట్ 8, ఫుట్‌బాల్ 9, హాకీ 9, కబడ్డీ 7, టేబుల్ టెన్నిస్ 2, వాలీబాల్ 6, వెయిట్ లిఫ్టింగ్ 5
అర్హత: ఆయా స్పోర్ట్స్ విభాగాలకు సంబంధించి జాతీయ/ అంతర్జాతీయ స్థాయుల్లో (2014, 2015, 2016 సంవత్సరాల్లో) పార్టిసిపేట్ చేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన ట్రైనీ స్పోర్ట్స్ అభ్యర్థులకు స్టయిపెండ్ కింద నెలకు రూ.15,000 + కిట్ రూ.10,000(ఏడాదికి) + మెడిక్లెయిమ్ + యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ రూ.3,500(ఏడాదికి) చెల్లిస్తారు. షేరింగ్ బేసిస్ మీద నివాస సౌకర్యం కల్పిస్తారు.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: Jt General Secretary Mumbai Port Trust Sports Club, 2nd Floor, Railway Managers Building, Ramjibhai Jamani Marg, Near Vasant hotel, Ballard Estate, Mumbai - 400001
వెబ్‌సైట్: http://mumbaiport.gov.in

నిట్ రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)- టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 203**
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
అర్హత: బిఇ/ బిటెక్/ బిఆర్క్/ ఎం ఆర్క్/ ఎంబిఏ/ పీజీడీబీఎంతోపాటు పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, టెక్నికల్, పర్సనల్ ఇంటర్వ్యూ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.nitrkl.ac.in

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?

ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు

2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్

3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు

4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్

5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో ఐరిష్ రిపబ్లికన్లకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమవేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు

7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటిషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్

8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలాని బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949

11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65

12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని

13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్

14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్

15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం



కొమ్ము సుందర్‌రాజు

16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8

18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం

19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం

21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)

23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్గించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ

25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్భంద విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)

26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) అర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. నిర్భంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటల లోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ

28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?
ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ

30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24

32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002

33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ

35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ

36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)

37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతం లోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)

38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ

39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)

40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ

41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ

42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)

43. నిర్భంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ

44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ

45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ

46. పార్లమెంట్, శాసనసభ్యులు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ

47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు షరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్

49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్

50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు

1) ఎ	9) డి	17) బి	25) డి	34) ఎ	43) ఎ
2) సి	10) బి	18) బి	26) డి	35) బి	44) సి
3) సి	11) సి	19) డి	27) సి	36) సి	45) ఎ
4) డి	12) డి	20) సి	28) డి	37) డి	46) బి
5) ఎ	13) ఎ	21) ఎ	29) ఎ	38) ఎ	47) బి
6) బి	14) సి	22) బి	30) బి	39) ఎ	48) డి
7) సి	15) బి	23) సి	31) సి	40) సి	49) డి
8) ఎ	16) ఎ	24) ఎ	32) ఎ	41) డి	50) ఎ
			33) సి	42) ఎ	

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- **నాన్ టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 54
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబిబిఎస్/ ఎండి/ ఎమ్మెస్/ డిఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకుపోండి

ఇందుకూరుపేట : మండలంలో కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ప్రజల్లోకి తీసుకుపోవాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని టీడీపీ మండల అధ్యక్షుడు రావెళ్ల వీరేంద్రచౌదరి అన్నారు. కొరుటూరులో మంగళవారం జరిగిన టీడీపీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడేళ్లుగా రూ. 500 కోట్ల పనులు జరిగాయని, ప్రస్తుతం రూ. 100 కోట్ల పనులు జరుగుతున్నాయన్నారు. పార్టీ సభ్యత్వంలో మండలం అగ్రభాగన ఉందన్నారు. రానున్న సమయం అతి క్లిష్టమైనది కావున ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమవుతూ సమస్యలను గుర్తించి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.

వాడవాడలా త్రివర్ణ పతాక రెపరెపలు


జాతీయ పతాకానికి వందనం చేస్తున్న జడ్జి గీత

కోవూరు: మండల పరిధిలోని గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం ఆనందోత్సాహాల నడుమ నిర్వహించారు. అన్ని గ్రామాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పట్టణంలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో అసిస్టెంట్ సెషన్స్ జడ్జి గీత జాతీయపతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి రాధారాణి , మేజిస్ట్రేట్ పెదఖాసీమ్, అడిషనల్ స్పెషల్ క్లాస్ మేజిస్ట్రేట్ యూసఫ్ మాట్లాడారు. తహసీల్దారు రామలింగేశ్వరరావు, ఎంపీపీ గిద్దలూరు ఉమ, ఎస్ఐ వెంకట్రావు, ఎంఈవో జగన్నాథశర్మ వారివారి కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు. అదేవిధంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడీ కుప్పయ్య, గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బారావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

విద్యాసామగ్రి పంపిణీ


విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దాతలు

బుచ్చిరెడ్డిపాళెంరూరల్ : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జొన్నవాడ పాఠశాలలో దివంగత కందికట్టు పెద్దమునెయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కృష్ణయ్య విద్యార్దులకు విద్యాసామగ్రి పంచిపెట్టారు. 10వతరగతిలో అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్దులకు ఎంపీటీసీ పెంచలయ్య బహుమతులు ప్రదానం చేశారు. జొన్నవాడ పీహెచ్‌సీలో కమిటీచైర్మన్ ఉమామహేశ్వరరావు, వైద్యాధికారి ఖాదర్‌భాషాతోపాటు ఆస్పత్రి సిబ్బంది జెండా ఎగురవేసి వందనాలర్పించారు. రేబాలలో ఎంపీడీవో సుజాత అధ్వర్యంలో సర్పంచు మస్తానయ్య, ఉప సర్పంచు రియాజ్, ఫయాజ్, టీవీఆర్‌లు గ్రామంలోని అన్ని అంగన్‌వాడీ స్కూల్ విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. నాగమాంబాపురం పంచాయతీ లోని పాఠశాలల్లో వేర్వేరుగా ఎంపీటీసీ పద్మావతి, సర్పంచు రాఘవరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. మండలంలోని ఇస్కపాళెం పరిధిలోగల గ్లోబల్ ఇంగ్లీషు మీడియం విద్యార్థులు కూరగాయలతో చేసిన భారతదేశ చిత్రం ఆకట్టుకుంది. ఈసందర్భంగా కరస్పాండెంట్ గౌసియా మగ్ధూం పాఠశాలలో జాతీయ జెండా ఆవిష్కరించారు.

విడవలూరు పాలసొసైటీ అధ్యక్షుడి నియామకం


బాలసుబ్రమణ్యాన్ని అభినందిస్తున్న రంగారెడ్డి

విడవలూరు: విడవలూరు విజయా డెయిరీ పాల సొసైటీ అధ్యక్షుడిగా సీహెచ్ బాలసుబ్రహ్మణ్యంను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను విజయా డెయిరీ చైర్మన్ కె.రంగారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్రన్ చానల్2 డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ చైర్మన్ పాశం శ్రీహరిరెడ్డి, తెలుగుయువత మండలాధ్యక్షుడు సత్యవోలు సత్యంరెడ్డి, టీడీపీ నాయకుడు చెముకల శ్రీనివాసులు పాల్గొన్నారు.

పేదరికం పారదోలడమే ధ్యేయం


కోవూరు: స్వాతంత్ర్యదినోత్సవ సంబరాల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి

● స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పోలంరెడ్డి

కోవూరు: పేదరికాన్ని పారదోలడమే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి సాగిస్తున్నాయని శాసనసభ్యుడు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. తహసీల్దారు కార్యాలయ ఆవరణలో మంగళవారం నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటుచేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. స్వాతంత్ర్యం సాధించి 70 ఏళ్లు దాటుతున్నప్పటికీ దేశంలో పేదరికం ఉంటడం విచారకరమన్నారు. ఎంపీడీవో జాలిరెడ్డి అధ్యక్షత వహించిన సభలో కోవూరు, కొడవలూరు, విడవలూరు, బుచ్చిరెడ్డిపాళెం, ఇందుకూరుపేట మండలాల తహసీల్దార్లు రామలింగేశ్వరరావు, బషీర్, వెంకటేశ్వర్లు, సిహెచ్ రవీంద్రబాబు, బాలమురళీ, ఎంపీడీవోలు వసుంధర, సుజాత, ప్రజా ప్రతినిధులు గిద్దలూరు ఉమ, చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, ఇరువూరు శ్రీధర్‌రెడ్డి, అలివేలమ్మ, కూట్ల ఉమ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామిరెడ్డి విజయభానురెడ్డి, జొన్నవాడదేవాలయం ట్రస్టు బోర్డు చైర్మన్ పుట్టా లక్ష్మీసుబ్రహ్మణ్యంనాయుడు, ట్రస్టీలు బాలరవి, పాలూరు వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ శ్రీనివాస్, పంచాయతీరాజ్ డీఈ మస్తానయ్య, టీడీపీ నాయకులు ఇంతా మల్లారెడ్డి, పాశం శ్రీహరిరెడ్డి, చెముకుల కృష్ణచైతన్య, ఏలూరుకృష్ణయ్య, అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, గాదిరాజు అశోక్‌కుమార్, దితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

తహసీల్దారు కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నియోజకవర్గ పరిధిలోని ప్రవేటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి నృత్యాలు విశేషంగా ఆకట్టుకొన్నాయి. ఈ సందర్భంగా ఆర్ఎంపీ వైద్యులు ఉచిత వైద్య శిబిరంలో వైద్యసహాయం అందించారు. నియోజక వర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులందరికీ, జిల్లాస్థాయిలో అవార్డులు పొందిన అధికారులు, సిబ్బందికి ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులరెడ్డి జ్ఞాపికలు బహూకరించారు.


కోవూరు: సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థినులు

ఇందుకూరుపేట : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. మండల కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఎంపీపీ కైలాసం రేణుకమ్మ, డిప్యూటీ తహసీల్దారు మధుసూదన్‌రావు, ఎస్ఐ బలరామిరెడ్డి, బాలికల హైస్కూల్‌లో మాధవిలక్ష్మి, రూరల్ బ్యాంకులో బ్యాంకు చైర్మన్ గునపాటి రమేష్‌రెడ్డి, పల్లెపాడులో హెచ్ఎం శ్రీనివాసులురెడ్డి, దవళ్లపాళెంలో రామచంద్రయ్య తదితరులు జెండాను ఎగుర వేశారు.

కొడవలూరు: మండలంలోని కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని విద్యార్థులకు ఉపాధ్యాయులు స్వాతంత్ర్య సమర యోధుల దేశభక్తిని,త్యాగాలను గురించి తెలియజేశారు.


బుచ్చి : జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ

బుచ్చిరెడ్డిపాళెం: ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ జరిగింది. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దొడ్ల విజయలక్ష్మి,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవీంద్రబాబు,ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ ఎస్ శ్రీనివాసరావు,పోలీస్ స్టేషన్‌ల్లో ఎస్ఐ నాగశివారెడ్డి,వవ్వేరు బ్యాంక్‌లో చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి,పంచాయతీ కార్యాలయంలో సర్పంచు జూగుంట స్నేహలత, కనిగిరి రిజర్వాయర్‌లోని కురుగొండపై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

విడవలూరు: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు బాలమురళీ జాతీయ జెండాను ఎగురవేశారు. మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విజయకుమార్ జాతీయజెండాను ఎగురవేశారు. ముదివర్తి గ్రామంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులకు స్థానిక టీడీపీ మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు యస్.కె రఫీ,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్కే హజరత్, షరీఫ్ డాన్ శీను, కర్మీల్లాలు నగదు బహుమతులు అందజేశారు.


కొడవలూరు: రెడ్డిపాళెం పాఠశాలలో..


ఇందుకూరుపేటలో..


ఇందుకూరుపేట: చిన్నారుల వేషధారణ


మొక్కకు నీరు పోస్తున్న విజిలెన్స్ ఎస్పీ

మొక్కలను సంరక్షించాలి

బుచ్చిరెడ్డిపాళెం: మొక్కలు నాటిన ప్రతి ఒక్కరూ వాటిని సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలని విజిలెన్స్ జిల్లా ఎస్పీ శ్రీకాంత్‌నాథ్‌రెడ్డి చెప్పారు. బుచ్చిరెడ్డిపాళెంలోని టోల్‌గేట్ నిర్మాణ ప్రదేశం వద్ద మంగళవారం ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం అలవరుచుకొని వాటిని విధిగా సంరక్షించాలన్నారు. జాతీయ రహదారి ఆధునికీకరణలో భాగంగా 1830 చెట్లు తొలగించడం జరిందని వాటి స్థానంలోనే రెట్టింపు సంఖ్యలో మొక్కలు నాటేందుకు కాంట్రాక్టరు ముందుకు వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అథారిటీ ఏఈ అనీల్‌కుమార్‌రెడ్డి,సైట్ ఇన్‌చార్జి బాబూనాయుడు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణమందిరాల్లో ప్రత్యేక పూజలు

విడవలూరు: కృష్ణాష్టమి పండుగను పురస్కరించుకుని పలు గ్రామాల్లోని కృష్ణ మందిరాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. పార్లపల్లి, దంపూరు వావిళ్ల,దండిగుంట గ్రామాల్లో మంగళవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు కృష్ణుడి వేషధారణ చేసి ఆడించారు. పలుచోట్ల ఉట్టి మహోత్సవం జరిగింది.


చిన్నికృష్ణుడి మధ్య గోపికలు

జోరుగా మొబైల్ మద్యం విక్రయాలు

ఉదయగిరి రూరల్: ఉదయగిరి ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు మండలాల్లో మంగళవారం మొబైల్ మద్యం విక్రయాలు జోరుగా సాగాయి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా డ్రైడే పాటించాల్సి ఉంది. అందులో భాగంగా అధికారులు ముందుగానే మద్యం దుకాణాలకు సీలు వేశారు. కానీ మద్యం దుకాణాల్లో పనిచేసే సిబ్బంది ముందస్తుగానే మద్యం కొనుగోలు చేసి రహస్య ప్రాంతాల్లో ఉంచుకొని యధేచ్ఛగా విక్రయాలు చేపట్టారు. పోలీసులు ముమ్మర గాలింపు చర్యలు చేస్తున్నా వారి కళ్లుగప్పి యధేచ్ఛగా అమ్మకాలు సాగించారు.

పురుగు పట్టిన పాల ప్యాకెట్లు


దుర్వాసన వెదజల్లుతున్న గది

ఉదయగిరి: ప్రాజెక్టు పరిధిలోని మర్రిపాడు, ఉదయగిరి, సీతారామపురం, వరికుంటపాడు మండలాల్లో 240 మినీ, మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వీటికి పాలు సరఫరా చేసేందుకు బుచ్చిరెడ్డిపాళెంకు చెందిన ఓ కాంట్రాక్టర్‌కు ప్రభుత్వం అప్పజెప్పింది. ఆ కాంట్రాక్టర్ ప్రభుత్వం సరఫరా చేసిన పాల ప్యాకెట్లను ఉదయగిరి పట్టణంలోని ఎస్సీ కాలనీ సమీపంలో ఓ అద్దె గదిలో నిల్వ ఉంచారు. గత కొంతకాలంగా నిల్వ ఉన్న పాల ప్యాకెట్లు డ్యామేజీ కావడంతో పురుగుపట్టి జిబజిబలాడుతోంది. పురుగుపట్టడంతో మంచి పాల ప్యాకెట్లు సైతం పురుగుల దెబ్బకు పూర్తిగా దెబ్బతిన్నాయి. సమీపంలోని నివాసాల వారు దుర్వాసనతో ఇబ్బందులు పడుతన్నారు. ఈ విషయమై సీడీపీవో ఈస్టర్‌రాణిని వివరణ కోరగా అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసే పాల ప్యాకెట్లు గుత్తేదారుకు సంబంధించిందన్నారు. అలాగే బుచ్చిరెడ్డిపాళెంకు చెందిన గుత్తేదారు బుచ్చిరెడ్డిని వివరణ కోరగా పాల ప్యాకెట్లు డ్యామేజీ వల్ల పురుగుపట్టి దుర్వాసన వస్తున్న మాట వాస్తవమే. రెండు రోజుల్లో పరిస్థితి చక్కదిద్దుతానని ఆయన చెప్పారు.

డిజిటల్ తరగతులు ప్రారంభం


ఎంఈవో మాలకొండరావు

వింజమూరు: మండల పరిధిలోని చాకలకొండ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం డిజిటల్ తరగతుల ప్రారంభించారు. మండలంలో ఏ పాఠశాలలో లేని విధంగా దాతల సహకారంతో డిజిటల్ మిషన్ ఏర్పాటు చేశారు. ఎంఈవో మాలకొండరావు మిషన్‌ను ప్రారంభించి పాఠ్యాంశాలను తెరపై చూపించారు. బొమ్మలతో కూడిన భాషాజ్ఞానం ప్రాథమికస్థాయి నుంచి అందించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీవీ రత్నమ్మ, ఎంపీటీసీ దిండు సంధ్య, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు శేషయ్య, జెడ్.మోహన్‌రెడ్డి, ఖాదర్‌బాషా, పాల్గొన్నారు.

అభివృద్ధి టీడీపీకే సాధ్యం

ఉదయగిరి: తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని శాసనసభ్యులు బొల్లినేని వెంకటరామారావు అన్నారు. మంగళవారం ఉదయగిరి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల కన్వీనర్ దుగ్గినబోయిన వెంకటస్వామి ఆధ్వర్యంలో టీడీపీ మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలందరూ సమష్టిగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రవేశపెడుతున్న అభివృద్ధి పథకాలు, టీడీపీ చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. మండలానికి 300 నూతన పక్కాగృహాలు, ఏడు ఫైబర్ చెక్‌డ్యాంలు, 40 చెక్‌డ్యాంలు మంజూరయ్యాయన్నారు. సంక్షేమ పథకాలు పేదలకు అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షేక్ మొబీనారియాజ్, మండల ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్‌రెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలలో యువకులు


చేదురుబావికి రంగులు వేస్తున్న యువకులు

ఉదయగిరి రూరల్: మండల పరిధిలోని గండిపాళెం పంచాయతీలో మంగళవారం సేవాగుణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రం ఆవరణ ఎత్తుపల్లాలుగా ఉండడంతో ఎనిమిది ట్రాక్టర్లతో మట్టి తోలించి చదును చేయించారు. అలాగే ఆశ్రమం వద్ద ప్రమాదకరంగా ఉన్న వాల్వు గుంతకు సిమెంట్‌మూత ఏర్పాటు చేశారు. విద్యుత్ స్తంభాలు, వంతెనలు, చేదురు బావులకు రంగులు వేయడంతోపాటు గ్రామంలో వీధులన్నీ శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో సేవాగుణ ఫౌండేషన్ సభ్యులు తదితరులున్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

ఉదయగిరి: ఉదయగిరి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో 71 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం మువ్వెన్నల జెండా రెపరెపలాడింది. తహసీల్దారు, గ్రామ పంచాయతీ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాటంతోనే బానిససంకెళ్ల నుంచి విముక్తి కలిగిందన్నారు. శాంతియుతంగా పోరాడి స్వాతంత్ర్యం సంపాదించారన్నారు. అలాగే ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి, గ్రంధాలయంలో గ్రంధాలయాధికారి షేక్ ఫజులుల్లా, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయాధికారి జహీర్‌లు జెండాలను ఎగురవేశారు. విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో పి.మోహన్‌రావు, మెయిన్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జిలానీబాష, వెంగళరావునగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్లయ్య, అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపకాధికారి వై.వెంకటేశ్వర్లు జెండా ఎగురవేశారు. ఐసీడీఎస్, పంచాయతీరాజ్, మార్కెటింగ్, ఇరిగేషన్, విద్యుత్, ఆర్ అండ్ బీ, ప్రభుత్వ వైద్యశాల, మెరిట్స్ ఇంజనీరింగ్ కళాశాల, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో జెండాలు ఎగురవేసి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షేక్ మొబీనారియాజ్, ఎంపీడీవో వీరాస్వామి, తహసీల్దారు టి.వెంకటసునీల్, ప్రధానోపాధ్యాయులు భిక్షాలు, టీడీపీ నాయకులు డి.వెంకటస్వామి, సందానీ, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దారు కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే బొల్లినేని

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

వింజమూరు మండల పరిధిలోని నందిగుంట గ్రామానికి చెందిన చిలకల సుధాకర్‌రెడ్డికి మంజూరైన రూ.7 లక్షల సీఎం సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు అందచేశారు. మంగళవారం స్థానిక ఆర్ అండ్ బీ విశ్రాంతి భవనంలో జరిగిన కార్యక్రమంలో బాధితుని భార్య భాగ్యలక్ష్మి ఈ చెక్కు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్క పేదవాడు అనారోగ్యంతో బాధపడకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సహాయం అందచేస్తున్నారన్నారు. ఈ సొమ్మును బిడ్డల భవితకు వినియోగించాలన్నారు. అనంతరం వి.కొండారెడ్డి, ఆర్.లక్ష్మిరెడ్డి, సీహెచ్ చినహజరత్‌రెడ్డి, జయంతిరెడ్డిల ఆధ్వర్యంలో 30 మంది కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి దేశం పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. జిల్లాలో రూ.270 కోట్లతో 440 గ్రామాలకు తాగునీటి సరఫరాకు నిధులు త్వరలో మంజూరవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ పీవీ నారాయణరెడ్డి, వై.రామచంద్రారెడ్డి, కె.నాగిరెడ్డి, కె.శ్రీనివాసులునాయుడు, ఎం.శ్రీనివాసులనాయుడు, షేక్ ఖాజావలి, ఎం.శ్రీనివాసులయాదవ్, పి.మాల్యాద్రి, జి.రామ్మోహన్‌రావు, కె.రమేష్‌చౌదరి, బి.శ్రీనివాసులయాదవ్, సుబ్బారెడ్డి తదితరులున్నారు.


సీఎం సహాయనిధి చెక్కు అందచేస్తున్న ఎమ్మెల్యే బొల్లినేని

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు


వివిధ వేషధారణల్లో విద్యార్థులు

ఉదయగిరి రూరల్: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని గానుగపెంటపల్లి గ్రామంలో సర్పంచ్ గానుగపెంట ఓబులరెడ్డి, గండిపాళెంలో ఉప సర్పంచ్ రెడ్డిబత్తిన నరసింహారావు, పుల్లాయపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ జెండాలు ఎగురవేయడంతోపాటు విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలతో అలంరించారు. గ్రామానికి చెందిన పి.ప్రభాకర్‌రెడ్డి విద్యావలంటీర్ వేతనం రూ.4 వేల నగదు చెక్కు అందచేశారు.


జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ జనార్దన్‌రెడ్డి

సీతారామపురంలో

మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతోపాటు పాఠశాలలు, వసతిగృహాలు, పోలీస్‌స్టేషన్ తదితర చోట్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో మహనీయులు చేపట్టిన సేవల గురించి కొనియాడారు. ప్రతిఒక్కరు వారిని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి జనార్ధన్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షులు సీహెచ్‌వీ సుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు పీసీ అల్లూరురాజు, ఉపాధ్యక్షులు తిరుపతయ్య, టీడీపీ నాయకులు వెంకటయ్య, వెంకటేశ్వర్లు, వెంకటసుబ్బయ్య, అధికారులు పాల్గొన్నారు.


జెండా ఎగురవేస్తున్న గురవారెడ్డి

దుత్తలూరులో

మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధ్యక్షురాలు బండారు సుశీల, ఆదర్శ పాఠశాలలో జడ్పీటీసీ చీదర్ల మల్లికార్జున, సొసైటీ కార్యాలయంలో చైర్మన్ వెంగళరెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ వెంకటరాజేష్, దుత్తలూరు ఉన్నత పాఠశాలలో మండల టీడీపీ కన్వీనర్ ఉండేల గురవారెడ్డి, నర్రవాడ, నందిపాడు పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు మేకపాటి మాలకొండ్రాయుడు, మండ్ల శివలు జాతీయ జెండాలు ఎగురవేశారు. ఎందరో అమరవీరుల త్యాగఫలమే స్వాతంత్ర్యం వచ్చిందని పలువురు నాయకులు పేర్కొన్నారు. దుత్తలూరు సెంటర్ బారీ జాతీయ జెండాతో స్థానిక సిద్ధార్థ, విశ్వతేజ పాఠశాలల విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. అమరవీరులకు జోహర్లంటూ నినాదాలు చేశారు. సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

సంకల్పపత్రంపై ప్రతిజ్ఞ


ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

వింజమూరు: స్థానిక పంచాయతీ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సంకల్పపత్ర ప్రతిజ్ఞ చేయించారు. ప్రస్తుతం మన దేశాన్ని పట్టిపీడిస్తున్న అపరిశుభ్రతను, పేదరికాన్ని, అవినీతిని, తీవ్రవాదాన్ని, కులతత్వాన్ని, మతతత్వాన్ని దేశం నుంచి తరిమికొట్టడంలో రాజీలేని పోరాటం చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నట్లు చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలకృష్ణారెడ్డి, ఈవో కె.రామారావు, ఎం.లక్ష్మిప్రసాదరెడ్డి, షేక్ మస్తాన్ పాల్గొన్నారు.


మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి నుంచి అవార్డు అందుకొంటున్న ఇండియన్ గ్యాస్ నిర్వాహకులు సుదాకర్‌బాబు

దినఫలాలు

అదృష్ట సంఖ్యలు: 5,7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులకు అడ్మిషన్లు లభిస్తాయి. ఫలితాలు ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమలు ఫలిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఇల్లు, స్థల సేకరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆనుకున్న డబ్బు సకాలంలో చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యా సంస్థల్లో ప్రవేశంపై ఒక నిర్ణయానికి వస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం. వాహనాల కొనుగోలుకు అనుకూల సమయం. కీలకమైన మెయిల్స్, పత్రాలు అందుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒత్తిడి తగ్గుతుంది. వేడుకలు, శుభకార్యాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఫొటోగ్రఫీ, గ్రానైట్, గ్రాఫిక్స్, రచనా రంగాల వారికి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు, పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. శుభకార్యాలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సహకార సంఘాలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. బృంద కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వివాహాది శుభకార్యాలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఆర్థికపరమైన వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రుణాలు, పెట్టుబడుల విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రుణాలు మంజూరవుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి. సంస్మరణల్లో పాల్గొంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల నుంచి శుభ సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ రంగాల వారికి శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వ్యవసాయం, వ్యాపార రంగంలోని వారికి నిధులు సర్దుబాటవుతాయి. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగుల నియామకాలకు అనుకూలం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రేమానుబంధాలు బలపడతాయి. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెట్టుబడులు లాభిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): గృహారంభ, ప్రవేశాలకు అనుకూలం. వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. సీట్లు, స్థలం మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తిచేస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

అంతర్జాతీయ స్థాయి బుకీల కోసం వేట

● శరత్‌చంద్ర, సుభాష్‌ల కోసం గాలింపు ● నేడు పోలీసు కస్టడీకి 'కావలి' బుకీలు

నెల్లూరు, (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : క్రికెట్ బుకీ కృష్ణసింగ్ అంతర్జాతీయ స్థాయిలో పలువురు బుకీలతో పరిచయాలు పెంచుకుని వారి ద్వారా బెట్టింగ్‌లు నడిపేవాడని పోలీసుల విచారణలో వెల్లడైంది. హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు నడిపే నలుగురు అంతర్జాతీయ బుకీలకు కృష్ణసింగ్‌తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తేలడంతో వారి కోసం పోలీసులు అన్వేషిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా క్రికెట్ బుకీలు, బెట్టింగ్‌లపై ప్రభుత్వం సీరియస్ కావడంతో ఆయా జిల్లాల ఎస్పీలు వారి జిల్లాలో ఉన్న బుకీలను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఒకరికొకరు లింకులతో ఈ బెట్టింగ్‌లు నడిపారని తేలడంతో ఆయా జిల్లాల ఎస్పీలు కూడా వారివద్ద ఉన్న సమాచారాన్ని ఒకరికొకరు పంచుకుంటూ విచారణ కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ బుకీలు ఆ నలుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని భావిస్తున్నారు. ఇప్పటికే కృష్ణసింగ్, బుకీలు ఎనిమిది మంది అందించిన సమాచారాన్ని క్రోడీకరించి వివరాలు రాబడుతున్నారు. బెట్టింగ్‌లలో రూ. కోట్లతో పందేలు కాసేవారని, ఇదంతా హవాలా ద్వారా నగదు మార్పిడి జరిగేది. పలు బడా సంస్థలు, వ్యాపారుల పేర్లతోనే రూ. కోట్లు ఇతరులకు బ్యాంకుల ద్వారా పంపేవారని, ఆ సమాచారాన్ని కూడా పోలీసులు సేకరించారు. కొందరు రాజకీయ నేతల పేర్లు కూడా ఇందులో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. కృష్ణసింగ్ కన్నా ఎక్కువ ఆర్థిక లావాదేవీలు జరిపిన ఆ నలుగురు బుకీలను పట్టుకుంటే మరింత కీలక సమాచారం లభిస్తుందన్నది పోలీసులు భావిస్తున్నారు.

ఇక జిల్లాకు చెందిన శరత్‌చంద్ర, ఆయన తనయుడు సుభాష్‌లను అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. కొందరు నేతలతో శరత్‌చంద్ర చర్చలు జరిపినా తాము గట్టి హామీ ఇవ్వలేమని వచ్చి ఎస్పీ దగ్గర సరెండర్ కావడమే ఉత్తమమని సలహాలు ఇవ్వడంతో ఆ ఇద్దరు మరింత అజ్ఞాతంలోకి వెళ్లినట్లు సమాచారం.

కృష్ణసింగ్ మరో నలుగురిని అదుపులోకి తీసు కున్న పోలీసులు వారి నుంచి సమాచారాన్ని సేకరిం చుకుని తిరిగి సోమవారం సాయంత్రం కోర్టులో హాజ రుపరచి జ్యూడీషియల్ రిమాండ్‌కు తరలించారు. కావలి పోలీసులు అరెస్టు చేసిన రిమాండ్‌కు పంపిన నలుగురు బుకీలను పోలీసు కస్టడీకి తీసుకునేందుకు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బుధవారం ఈ పిటిషన్ విచారించి కోర్టు ఆ నలుగురిని పోలీసు కస్టడీకి అప్పగించే అవ కాశాలు ఉన్నాయి. ఇక సేకరించిన వివరాలకు మరి కొంత సమాచారాన్ని జోడించి క్రికెట్ బెట్టింగ్‌లు, బుకీలపై పలు అభియోగాలతో త్వరలో చార్జిషీట్ దాఖలు చేసి కోర్టుకు సమర్పించనున్నట్లు సమాచారం.

మోగింది కల్యాణ వీణ !

● ఐదు రోజుల్లో ఐదు వేల పెళ్లిళ్లు ● కళకళలాడుతున్న దుకాణాలు ● 20 శాతంపైగా పెరిగిన ధరలు



నెల్లూరు (సాంస్కృతికం) : జిల్లాకు శ్రావణ శోభతో పాటు కల్యాణ శోభ చేకూరింది. శ్రావణ మాసం అంటేనే వివాహ ముహూర్తాలకు శుభ మాసం. కానీ, ఈ నెల 19వ తేదీ తర్వాత శుభముహూర్తాలు లేకపోవడంతో రానున్న ఐదు రోజుల్లో జిల్లాలో ఐదు వేలకుపైగా పెళ్లిళ్లు జరగనున్నాయి. దీంతో కల్యాణ మండపాలు, వివాహ సామగ్రికి డిమాండ్ ఏర్పడింది.

నెల్లూరులోని వేణుగోపాలస్వామి, శ్రీకృష్ణధర్మరాజుల ఆలయాలు, జొన్నవాడ కామాక్షితాయి, వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి, పెంచలకోన నరసింహస్వామి, బిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయాలతోపాటు ప్రముఖ క్షేత్రాల్లో అధిక సంఖ్యల్లో కల్యాణాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. సత్రాలు, చిన్న ఆలయాలు సైతం కల్యాణ వేదికలుగా మారుతున్నాయి. వీటితోపాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ఖాళీ స్థలాలను పెళ్లి మండపాలను చేస్తున్నారు. ఒక్కసారిగా వేలాది వివాహాలు జరుగుతుండడంతో పురోహితులు, వాద్య కళాకారులు, హైరర్స్, డెకరేటర్లు, పూలు, ఫర్నీచర్, టాక్సీలు, బస్సులు, మినీ వ్యాన్లు, క్యాటరింగ్ వారికి డిమాండ్ ఏర్పడింది. దీంతో వీటి ధరలు 20 శాతంపైగా పెంచారు. దీంతో కొందరు నిర్వాహకులు తమిళనాడు, కర్ణాటక నుంచి పురోహితులు, షామియానాలు, వాద్యకారులను పిలిపిస్తున్నారు.

బంగారానికి ఊపు

కరువు, పెద్దనోట్ల రద్దు, జీఎస్‌టీతో కుదేలైన బంగారు వ్యాపారం వివాహాల సందర్భంగా బాగా పుంజుకుంది. దీంతో స్వర్ణ దుకాణాలు కొనుగోలుదారులతో కళకళలాడుతున్నాయి. బంగారు వ్యాపారులు కూడా వినియోగదారులను ఆకట్టుకునేందుకు భారీ ఆఫర్లు ప్రకటించారు. అలాగే, వస్త్ర వ్యాపారులు జీఎస్‌టీ ప్రభావంతో జరిపిన ఆందోళనలు, బంద్‌లతో ఏర్పడిన వ్యాపార లోటును ఈ పెళ్లిళ్ల సీజన్‌లో పూడ్చుకుంటున్నారు. సరికొత్త స్టాక్, డిస్కౌంట్లతో కస్టమర్లను ఆకర్షిస్తున్నారు.

సామాన్యుడు విలవిల

ముహూర్తాలు ఐదు రోజులే ఉండడం, వేలాదిగా వివాహాలు జరుగుతుండడంతో సామాన్యులు తమ బిడ్డలకు పెళ్లి చేయడానికి అవస్థపడుతున్నారు. మధ్యతరగతి కుటుంబం సాదాసీదాగా వివాహం జరిపించాలంటే కట్నకానుకలు కాకుండా వివాహ ఖర్చులే రూ.4 లక్షల నుంచి రూ.5లక్షలు అవుతోంది. ఇందులో పన్నుల వాటా కూడా భారీగా ఉంటోంది. అయినా, జీవితంలో ఒక్కసారే కల్యాణ వేడుక జరుగుతుంది కనుక ఎంత భారమైనా భరించి వివాహం జరిపించేందుకు సిద్ధమయ్యారు.

రెండు మిలియన్ జతల బూట్ల తయారీయే లక్ష్యం



మాట్లాడుతున్న అపాచీ పరిశ్రమ సీఈవో గెవిన్‌చాంగ్

తడ : రెండు మిలియన్ (20 లక్షలు) జతల బూట్ల తయారీ లక్ష్యంగా పరిశ్రమ ముందుకు వెళ్తున్నదని మాంబట్టు సెజ్‌లోని అపాచీ పరిశ్రమ సీఈవో గెవిన్‌చాంగ్ తెలిపారు. మంగళవారం అపాచీ పరిశ్రమలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం నెలకు ఒక మిలియన్ (10 లక్షలు) జతల బూట్లను తయారుచేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం 130 ఎకరాలలో ఈ పరిశ్రమ ఏర్పాటైఉందని, పరిశ్రమ వృద్ధిలో భాగంగా మరో 100 ఎకరాలు 2006 ఎంవోయూ ప్రకారం పరిశ్రమ పేరుతో బదిలీ కావాల్సి ఉందని ఆయన తెలిపారు. ఈ స్థలాన్ని ప్రభుత్వం అప్పగించగానే మూడో ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తామని, తద్వారా వెయ్యిమందికి ఉపాధి దొరుకుతుందన్నారు. అలాగే కార్మికుల పిల్లల కోసం రీజర్‌పార్క్ (ఆటస్థలం) 7 ఎకరాలలో ఏర్పాటు చేయాలనుకున్నామని, అలాగే మరో రెండు ఎకరాలలో కిండర్‌గార్డెన్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో పరిశ్రమ మేనేజర్ ముత్తు, పీఆర్‌వో సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ యువతకు శిక్షణ, ఉపాధి

నాయుడుపేట : మైనార్టీలైన ముస్లిం, క్రిస్టియన్ నిరుద్యోగ యువతకు వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణతోపాటు ఉపాధి కల్పించనున్నట్లు టీపీసీ మెంబరు, 786 సేవాసంఘం అధ్యక్షుడు షేక్. రఫీ తెలిపారు. నాయుడుపేటలోని 786 సేవాసంఘం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 18 నుంచి 30ఏళ్లలోపు ఉన్న నిరుద్యోగ మైనార్టీ యువతీ, యువకులకు ఎలక్ట్రికల్, హోంఅప్లయన్స్ (మిక్సీ, వాషింగ్‌మిషన్, గ్రీజర్ తదితర గృహోపకరణాల రిపేర్లు) మహిళలకు టైలరింగ్‌లో 3 నెలలపాటు ఉచిత శిక్షణ ఇస్తామన్నారు. నిరుద్యోగ యువతకు శిక్షణ కాలంలో 1500 స్టైఫండ్ ఇస్తామన్నారు. మరెన్ని వివరాలకు 90108 32173 సెల్‌నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

బంగారం, వెండి ధరలు

22 క్యారెట్స్ బంగారం

గ్రాము ధర	-	2,778
సవర (8 గ్రాములు)	-	22,224
వెండి కిలో ధర	-	42,000
వెండి గ్రాము ధర	-	42.00

చికెన్ ధరలు



వెన్‌కాబ్..

బాయిలర్ రైతు ధర	82
లేయర్	82
స్కిన్ చికెన్	136
స్కిన్‌లెస్ చికెన్	160
లేయర్ మాంసం	140

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్..

బాయిలర్ లైవ్	90
లేయర్ లైవ్	82
స్కిన్ చికెన్	148
స్కిన్‌లెస్	174
లేయర్	140

నిమ్మ ధరలు (బస్తా) గూడూరు

పచ్చివి: రూ.2,700 నుంచి రూ. 3,300 వరకు

పండ్లు: రూ.1,500 నుంచి రూ.2,200 వరకు

జలాశయాల్లో నీటిమట్టాలు

సోమశిల

పూర్తి సామర్థ్యం:	78 టీఎంసీలు
ప్రస్తుత నీటినిల్వ:	6.283 టీఎంసీలు
ఇన్‌ఫ్లో :	------------
అవుట్‌ఫ్లో :	200 క్యూసెక్కులు
ఆవిరి :	59 క్యూసెక్కులు

సంగం ఆనకట్ట

నీటిమట్టం :	-------------
కనిగిరికాలువ :	-------------
ఎడమ కాలువ :	-------------
కనుపూరు కాలువ:	-------------
బీపీఆర్ కాలువ :	------------
నెల్లూరుచెరువుకాలువ :	-----------





భలే బబుల్స్

హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్... సాయంత్రం సమయం. సందర్శకులతో ఆ ప్రాంత మంతా సందడిగా ఉంది. కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందా అని అందరి ముఖాల్లో ఒకటే టెన్షన్. ఆ సమయం రానే వచ్చింది. ఒక్కసారిగా కొన్ని లక్షల గాలి బుడగలతో హార్బర్ మొత్తం నిండిపోయింది. సందర్శకుల ఆనందాలకు అవధులు లేవు. పిల్లలైతే గాలి బుడగలను పట్టుకుంటూ కేరింతలు కొట్టారు. పెద్దలు ఆ సుందరదృశ్యాన్ని తమ మొబైల్‌లో బంధించారు.

గాలి బుడగలను చూస్తే బాల్యం గుర్తొస్తుంది. సరిగ్గా ఆ బాల్యస్మృతులు గుర్తు చేయాలనే ఆలోచనతోనే ఈ బబుల్స్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కొన్ని వేల గాలి (నీటి) బుడగలను గాలిలోకి వదిలే ఈ ప్రాజెక్టుకు 'మెమోరియల్ రీబర్త్' అని పేరు పెట్టారు. హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్ కేంద్రంగా దీన్ని చేపట్టారు. మూడు మీటర్ల పొడవుండే ఒక ప్రత్యేక యంత్రంపై 50 బబుల్స్‌ను వదిలే పరికరాలను అమర్చారు. వాటిని రకరకాల డైరెక్షన్లలో అమర్చారు. ఈ యంత్రాన్ని హార్బర్ సమీపంలోని సెంటర్‌లో అమర్చారు. ఈ యంత్రంతో ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్‌ను గాలిలోకి వదిలారు. కొన్ని నిమిషాల్లోనే కొన్ని లక్షల బబుల్స్‌తో హార్బర్ మొత్తం నిండిపోయింది. అంతే.... ఆ ప్రాంతమంతా సందర్శకుల కేరింతలతో హడావిడిగా మారింది. ఒక్కసారిగా సందర్శకులు తమ ఫోన్‌లకు పనిచెప్పారు. సెల్ఫీలు దిగుతూ, ఫొటోలు తీస్తూ ఆనందంగా గడిపారు. హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్‌ను చూస్తూ సందర్శకులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు.

- ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్ గాలిలోకి వదిలారు. అంటే 20 నిమిషాల్లో లక్షల గాలి బుడగలు గాలిలో చేరాయి.
- హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్ కనిపించేలా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం కనువిందుగా మారింది.
- కొన్ని లక్షల బబుల్స్ వదలడంతో హార్బర్ సిటీ మాల్ మొత్తం బబుల్స్‌తో నిండిపోయింది.
- ప్రతి 15-20 నిమిషాలకొకసారి 35 లీటర్ల నీటిని కలిపి బబుల్స్ వదిలారు.

ఎవరిదీ ఆలోచన?

జపాన్‌కు చెందిన 47 ఏళ్ల ఒహమాకీ ఆలోచన ఇది. "నా ఎగ్జిబిషన్‌లోని స్పేస్ మొత్తం బబుల్స్‌తో నింపాలనుకున్నాను. సందర్శకులకు కొత్తగా ఏదైనా అందించాలని అనుకున్నాను. ఆ ఆలోచన రూపమే ఈ బబుల్స్. ఒకవేళ బబుల్ మాదిరిగా ప్రపంచం అదృశ్యమైపోతే ఎలా ఉంటుంది? అన్న ఆలోచన రేకెత్తించాలన్నది కూడా కారణమే. పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ బబుల్స్‌ను వదిలే ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం" అన్నారాయన..



'మెమోరియల్ రీబర్త్' ప్రాజెక్ట్ ఒక్కరోజు మాత్రమే చేస్తున్నారనుకుంటే పొరపాటే. ఆగస్టు 2న ప్రారంభించిన ఈ కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుంది. అందరు సందర్శకులకూ అవకాశం కల్పించాలని బబుల్స్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వదిలే బబుల్స్ అన్నీ ఒకేలా ఉండవు. దాదాపు 20 రకాల బబుల్స్ వదులుతుంటారు. రంగు రంగుల బబుల్స్‌తో పిల్లా పెద్దా తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేస్తున్నారట. ఇలా లక్షల కొద్దీ బబుల్స్‌ను గాలిలోకి వదలడం ఇదే మొదటిసారి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించలేదట. రోజూ బబుల్స్ వదిలే సమయానికి హార్బర్ ప్రాంతమంతా సందర్శకులతో కిటకిట లాడుతోందట!

చకచకా చెప్పండి

బిరబిర పారే నీటిలో గిరగిరా తిరిగే సుళ్లు
సురసుర కాగే నూనెలో కరకర లాడే మురుకులు

జంతర్‌మంతర్

1. గసంతి ▸ ....
2. విషంశే ▸ ....
3. ఊలయ ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. USOP ▸ ....
2. OULD ▸ ....
3. OKBO ▸ ....

పదాలు కనుక్కోండి

E	D	E	P	T	I	G	D	L	O
T	N	R	E	Q	P	N	D	L	S
A	A	O	O	U	I	G	L	S	B
C	E	T	S	F	H	B	F	B	S
S	D	M	C	T	O	O	R	O	R
L	O	R	A	N	U	F	P	T	V
H	W	M	N	C	Q	T	E	S	O
N	W	H	X	O	V	R	P	L	S
D	O	I	A	Z	A	G	U	T	I
L	B	S	T	T	Z	M	A	K	C

FIND FOR FUN CAME CAN CAR AND ARE TOO WHAT

జతపరచండి



- Fire Truck
- Crane
- Ambulance
- Car
- Glider
- Airplane

చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. Whoever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan


చెప్పగలరా?

వరుడులో ఉన్నా కానీ గురుడులో లేను
మధులో ఉన్నా కానీ మత్తులో లేను
ఆవులో ఉన్నా కానీ ఆవలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?

మనం ప్రతి ఏటా 19.4 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ చెత్తను సముద్రంలోకి వదులుతున్నాం.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

టీచర్ : స్వెటర్‌ను అలా విసిరి పారేస్తున్నావు. దాని విలువ తెలుసా రా నీకు?

చింటూ : నాకు తెలియదు టీచర్!

టీచర్ : ఒక స్వెటర్ అల్లాలంటే మూడు గొర్రెలు కావాలి తెలుసా?

చింటూ : అవునా టీచర్! గొర్రెలు స్వెటర్లు అల్లుతాయని నాకిప్పటి వరకూ తెలియదు.

టీచర్ : !!!!!!!!

మిస్టర్ మేధావి : రాంబాబూ! నీ పిల్లలు బాగా ఎదిగిపోయారు! ఏరా రాము, సోము మీరు ఏం చేస్తున్నారు ఇప్పుడు?

రాము : నేను ఎస్ఎమ్ఎస్ చేస్తున్నా.

సోము : నేను ఎమ్ఎమ్ఎస్ చేస్తున్నాను.

మిస్టర్ మేధావి : ఎంత ఇబ్బందైనా పిల్లల్ని బాగా చదివిస్తున్నావు రా!

రాంబాబు : !!!!!!!!

దారి కనుక్కోండి



జవాబులు

చెప్పగలరా? : వధువు
జంతర్‌మంతర్ : 1. సంగతి 2. విశేషం 3. ఊయల
జంబ్లింగ్ వర్డ్స్ : 1. SOUP 2. LOUD 3. BOOK

సాంకేతిక రంగంలో

ఇస్రో ఓ రోల్ మోడల్

● స్వాతంత్ర్య సంబరాలలో షార్ డైరెక్టర్ కున్హికృష్ణన్



షార్‌లో జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న షార్ డైరెక్టర్ కున్హికృష్ణన్

శ్రీహరికోట,(సూళ్లూరుపేట) : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సాంకేతిక రంగంలో ఓ రోల్‌మోడల్‌గా రూపొందిందని శ్రీహరికోట సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం డైరెక్టర్ కున్హికృష్ణన్ సగౌరవంగా చెప్పారు. శ్రీహరికోట కేంద్రీయ పాఠశాల మైదానంలో మంగళవారం జరిగిన 71వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా పతాకావిష్కరణ చేసి షార్ భద్రతా విభాగం సీఐఎస్ఎఫ్ బలగాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అవినీతి రహిత భారత్ ఆవిష్కరణకు మేము సైతం అంటూ అధికారులతో కలసి ప్రతిజ్ఞ చేశారు. తదుపరి ఆయన ప్రసంగిస్తూ 104 ఉపగ్రహాలను ఒకే రాకెట్‌తో రోదసిలోకి చేరవేసి దేశానికే ఇస్రో గర్వకారణంగా నిలిచిందన్నారు. దేశ అంతరిక్ష ప్రయోగాలలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన ప్రాంతం శ్రీహరికోట దీవి అని కున్హికృష్ణన్ అభిప్రాయపడ్డారు. 44వేల ఎకరాల ఈ దీవిని సీఐఎస్ఎఫ్ బలగాలు కంటికి రెప్పలా కాపాడుతున్నాయని అభినందించారు.



చరిత్రను యువత తెలుసుకోవాలి : దేశం అభివృద్ధిలో దూసుకుపోయేందుకు నాటి స్వాతంత్ర్యసమరయోధులే కారణమని వారి త్యాగాల ఫలితంగానే దేశానికి బానిససంకెళ్లు విడిపోయాయని కున్హికృష్ణన్ అన్నారు. ప్రపంచాన్నే విస్తుపరిచేలా దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. దేశంలోని ప్రతి యువతి, యువకుడు స్వాతంత్ర్య సమరయోధులను గురించి తెలుసుకోవాలన్నారు. అనంతరం ఉత్తమ పెరేడ్ కమాండర్ జీఈఎల్‌ఎల్‌ఎన్ రావు, ఉత్తమ ప్లేటోన్ ఎస్సై రాహుల్‌కుమార్ యాదవ్ బీకే సింగ్ ఉత్తమ ఎన్‌సీసీ క్యాడెట్ సయ్యద్ కెత్వాన్‌లకు బహుమతులు అందజేశారు. అలాగే స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా షార్ ఉద్యోగులకు జరిగిన వివిధ పోటీలలో విజేతలైన పి.అనిల్‌కుమార్ శివనాథరెడ్డి, కె. మహేష్, కరుణాకర్, పి. నరసింహామూర్తి, ఇ, భారతీలకు బహుమతులు పంపిణీ చేశారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు : సీఐఎస్ఎఫ్ సిబ్బంది ప్రదర్శించిన అస్సామి నృత్యం బాహు, సీఐఎస్ఎఫ్ బ్లాక్ కమెండోల ఆయుధ రహిత ప్రదర్శనలు, కేంద్రీయ పాఠశాల విద్యార్థుల మదర్‌ఇండియా నృత్యం, చాణిక్యనాటకం అలరింప చేశాయి. షార్ సీఐఎస్ఎఫ్ కమాండెంట్ వైభవ్‌కుమార్ దుబే, షార్ మేనేజ్‌మెంట్ గ్రూపు డైరెక్టర్ గోపీకృష్ణ, పీఆర్‌వో పాముల విశ్వనాథశర్మ, కేంద్రీయ పాఠశాల ప్రిన్సిపాల్ సుందర రాజు, ఇతరశాఖల అధికారులు, శాస్త్రవేత్తలు, షార్ ఉద్యోగుల కుటుంబాలు, విద్యార్థులు స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్నారు.



సీఐఎస్ఎఫ్ బలగాల గౌరవవందనం స్వీకరణ

జీఎస్‌టీ అమలులో

బాలారిష్టాలు

● కొత్త చట్టంలో వేబిల్లుల సమస్య

● జనరేట్ కాక వ్యాపారుల అవస్థలు

● అక్టోబర్ వరకు ఇబ్బందులు తప్పవన్న ఆడిటర్లు

నెల్లూరు, (ఆంధ్రజ్యోతి): జీఎస్‌టీ అమలులో ఇంకా బాలారిష్టాలు తొలగలేదు. ప్రస్తుతం వేబిల్లుల సమస్య వ్యాపారులను నానా ఇబ్బందులకు గురిచేస్తున్నది. జీఎస్‌టీ చెల్లిస్తున్నా వేబిల్లులు ఆన్‌లైన్‌లో జనరేట్ కావడం లేదు. దీంతో సరుకును ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తీసుకెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. కాగా జూలై నుంచి జీఎస్‌టీ అమల్లోకి వచ్చింది. ఈ చట్టం ప్రకారం ప్రస్తుతం రాష్ట్రంలో అమల్లో ఉన్న 17 చట్టాలు ఇందులో విలీనమయ్యాయి. దీని ప్రకారం ఇప్పటి వరకు వ్యాట్ పేరుతో చెల్లిస్తున్న టాక్స్‌కు స్వస్థి పలికి ఇక జీఎస్‌టీ కింద పన్నులు చెల్లించాలి. ఈ బాధ్యతలు రాష్ట్రం నుంచి కేంద్రానికి బదిలీ అయ్యాయి. గతంలో వ్యాట్ ఉన్నప్పుడు రాష్ట్ర పరిధిలోనే వేబిల్లులు ఇచ్చే వారు. రాష్ట్రంలోని అందరి వ్యాపారుల వివరాలు వ్యాట్‌లో నమోదవడం, ఆ వివరాలు రాష్ట్ర అధికారుల వద్ద అందుబాటులో ఉండడంతో వే బిల్లులు జనరేట్ చేసే విషయంలో ఇబ్బందులుండేవి కావు. అయితే జీఎస్‌టీ అమల్లోకి రావడంతో వ్యాట్‌లో ఉన్న వారంతా అందులోకి మారాల్సి వచ్చింది. కొత్తగా వ్యాపారాలు ప్రారంభించే వారు కూడా నేరుగా జీఎస్ టీలోనే నమోదయ్యేవారు. దీంతో ఎవరెవరు జీఎస్‌టీ కింద నమోదయ్యారన్న వివరాలు రాష్ట్ర అధికారుల వద్ద లేవు. కాగా వ్యాట్ బదులు జీఎస్‌టీ రావడంతో వ్యాపారులకు ఇబ్బందులు ఉండ కూడదన్న ఉద్దేశంతో మొదటి నెల వే బిల్లులు లేక పోయినా సరుకు రవాణా చేసుకోవచ్చని కేంద్రం వెసులుబాటు కల్పించింది. అయితే ఈ నెల నుంచి కచ్చితంగా వేబిల్లులు ఉండాల్సిందేనని స్పష్టం చేసింది. కానీ అక్టోబర్ నుంచి దేశస్థాయిలో జీఎస్‌టీ వేబిల్లులు అమల్లోకి వస్తాయి. అప్పటి వరకూ ఆయా రాష్ట్రాలే వే బిల్లులు ఇచ్చే బాధ్యతను తీసు కోవాలని సూచించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ అధికారులు వే బిల్లులు ఇచ్చే బాధ్యతలు చూస్తున్నారు. జీఎస్‌టీ చెల్లించి ఆ నంబర్‌తో ఆన్‌లైన్‌లో వే బిల్లు జనరేట్ చేసుకోవచ్చు. కానీ కొత్తగా వ్యాపారాల్లోకి వచ్చి వ్యాట్ కాకుండా నేరుగా జీఎస్‌టీలో నమోదు చేసుకున్నవారికి ఇలా వే బిల్లులు జనరేట్ చేసుకోవడం ఇబ్బందిగా మారింది. వే బిల్లు లేకుండా రవాణా చేస్తే మధ్యలో ఎవరైనా అధికారులు పట్టుకుంటే సమస్యగా మారుతోందని పలువురు వ్యాపారులు వాపోతున్నారు. నెల్లూరుకు చెందిన మురళి అనే వ్యాపారి హైదరాబాద్‌లో ట్రాన్స్‌ఫార్మర్లకు సంబంధించిన మెటీరియల్‌ను రూ.4 లక్షలకు కొనుగోలు చేశాడు. 18 శాతం జీఎస్‌టీ చెల్లించాడు. అయితే అతనికి వే బిల్లు మాత్రం జనరేట్ కావడం లేదు. హైదరాబాద్ నుంచి నెల్లూరుకు ట్రాన్స్‌పోర్టు వాహనాన్ని అద్దెకు మాట్లాడుకొని పెట్టుకున్నాడు. రెండు రోజుల పాటు సమస్యను పరిష్కరించుకొనేందుకు పలువురు ఆడిటర్లను సంప్రదించాడు. కానీ లాభం లేకుండా పోయింది. అక్టోబర్ వరకు ఇటువంటి సమస్యలు తప్పవని ఆడిటర్లు సమాధానమిచ్చారు. దీంతో డబ్బులు చెల్లించి కూడా మెటీరియల్‌ను తీసుకెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఇలా అనేక మంది వ్యాపారులు వే బిల్లుల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. చట్ట ప్రకారం పన్నులు చెల్లిస్తున్నా ఏమిటీ సమస్యని వారు ప్రశ్నిస్తున్నారు.

● కృష్ణావతారంలో పెంచల నరసింహుడు

● ఆడంబరంగా ఉట్టి మహోత్సవం



కోనలో కృష్ణాష్టమి వేడుకలు

రాపూరు: మండలంలోని పెంచలకోన క్షేత్రంలో మంగళవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెంచల నరసింహుడు కృష్ణావతారంలో శేషవాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. శేషవాహనంపై దేవేరులతో స్వామి వారిని కొలువుదీర్చి ప్రత్యేక హోమాలు, అభిషేకాలు, విశేష పూజలు చేశారు. అనంతరం కోన వీధుల్లో క్షేత్రోత్సవం గావించారు. ఈ సందర్భంగా భక్తుల గోవింద, పెంచల నామస్మరణ మార్మోగాయి. ఆలయ చైర్మన్ తానంకి నానాజీ, ఆలయ ట్రస్టీలు సోమయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కృష్ణ జయంతి పురస్కరించుకుని నిర్వహించిన ఉట్టి మహోత్సవం ఉత్సాహంగా జరిగింది. దేవాదాయశాఖాధికారులతోపాటు ఆలయ అర్చకులు, స్థానికులు, భక్తులు ఉత్సాహంగా ఉట్టి కొట్టారు. ఉట్టి మహోత్సవంతో కోనలో సందడి వాతావరణం నెలకొంది. యువత రంగులు పూసుకుని ఉట్టి మహోత్సవంలో ఉట్టి కొట్టేందుకు పోటీపడ్డారు.

దేశరక్షణకు యువ చైతన్యం రావాలి

● సురేంద్రకుమార్ జైన్

నెల్లూరు (సాంస్కృతికం): ఉగ్రవాదం నుంచి, చైనా నుంచి దేశం ఎదుర్కొంటున్న ఒత్తిడులను తట్టుకోవాలంటే యువతలో దేశభక్తి, చైతన్యం రావాలని విశ్వహిందూ పరిషత్ అంతర్రాష్ట్ర సంయుక్త మహామంత్రి సురేంద్రకుమార్ జైన్ తెలిపారు. మంగళవారం నెల్లూరు వీఆర్‌సీ మైదానంలో విశ్వహిందూ పరిషత్, రంగనాథ కోలాట భజన మండలి, భజంగ్‌దళ్ తదితర సంస్థలు నిర్వహించిన గోకులంలో శ్రీకృష్ణలీల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశానికి వెన్నెముక అయిన యువత సెల్‌ఫోన్లు, సినిమాలు, ఇంటర్నెట్‌లకు బందీలై నిర్వీర్యమై పోతున్నారని తెలిపారు. వీరిలో చైతన్యం, దేశభక్తిని ప్రేరేపించేందుకు ధర్మాచార్యుల పిలుపు మేరకు దేశవ్యాప్తంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. నెల్లూరులో జరిగిన గోకులంలో శ్రీకృష్ణలీలలకు అనూహ్య స్పందన వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుండా ఆంజనేయులు కల్యాణమండపం నుంచి ఏసీ బొమ్మ, ట్రంకు రోడ్డు, గాంధీబొమ్మల మీదుగా శోభాయాత్ర జరిగింది. ఈ యాత్రలో చిన్నారులు గోపికా కృష్ణులు, సప్తరుషులు, చారిత్రక, జాతీయ నేతల వేషధారణలతో పాల్గొన్నారు. ఇందులో భారతీయ జానపద నృత్యాలు, పండరి భజనలు, ఇతర సాంస్కృతిక బృందాల గానాలతో ఆధ్యాత్మికతత్వం ఉట్టిపడింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సురేంద్రరెడ్డి, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి మెంటారామ మోహనరావు, డాక్టర్ విజయలక్ష్మి, డేగా మల్లారెడ్డి, పాదర్తి బాలాజీ, మిద్దె శ్రీనివాసులు, ఏవీఆర్ మోహనరావు, బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ దాని అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న సురేంద్రకుమార్ జైన్



ర్యాలీ నిర్వహిస్తున్న వీహెచ్‌పీ కార్యకర్తలు

ఉత్తమ ఇన్‌చార్జి తహసీల్దారు నాగరాజుకు అవార్డు

ఏఎస్‌పేట: మండలంలో ఇన్‌చార్జి తహసీల్దారుగా పనిచేస్తున్న నాగరాజుకు ఉత్తమ సేవా అవార్డు లభించింది. గత కొన్ని నెలలుగా ఇన్‌చార్జి తహసీలా ్దరుగా మండలంలో సేవలు అందించడంతో ఆయన్ను ఉత్తమ ఇన్‌చార్జి తహసీల్దారుగా ఎంపిక చేసి మంగళవారం ప్రసంశాపత్రాన్ని అందచేశారు. దీంతో ఆయనకు కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

ప్రజల భాగస్వామ్యంతో
ప్రగతి పరుగులు

- రెండంకెల వృద్ధిరేటును సాధించాం.. రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో జిల్లా
- పరిశ్రమల రాకతో యువతకు ఉపాధి
- 71వ స్వాతంత్ర్య దిన వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి అమరనాథ్‌రెడ్డి


మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి అమరనాథ్‌రెడ్డి

నెల్లూరు, (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : ప్రజల భాగస్వామ్యంతో జిల్లాలో ప్రగతిని పరుగులు పెట్టిస్తామ ని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి ఎన్. అమరనాథ్‌రెడ్డి హామీ ఇచ్చారు. పోలీసు కవాతు మైదానం లో మంగళవారం జరిగిన 71వ స్వాతంత్ర్య దినవేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిం చారు. అనంతరం జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. రెండంకెల వృద్ధి రేటును సాధించి రాష్ట్రంలోనే జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని ఆ యన హర్షం వ్యక్తం చేశారు. పారిశ్రామిక కారిడార్ల ద్వారా వస్తున్న పరిశ్రమల ద్వారా యువతకు మరిన్ని ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించి జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకెళతామని పేర్కొన్నారు. ఈ ఏడా దిని విద్యానామ సంవత్సరంగా ప్రకటించి పదిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. నగదు రహిత లావాదేవీలకే ప్రాధాన్యత ఇచ్చే విధంగా తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. మంత్రి తన ప్రసంగంలో ఏమన్నారంటే.. ● సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో జిల్లా అభివృద్ధికి, అన్ని రంగాలను సమన్వయం పరచడాని కి 7 మిషన్లు, 5 గ్రిడ్‌లు, ఐదు ప్రచార కార్యక్రమాలను ప్రారంభించాం. జన్మభూ మి కార్యక్రమం ద్వారా ప్రజల భాగస్వామ్యంతో ప్రణాళికలు తయారు చేసుకుని 20 రాజీలేని సూచికలను వంద శాతం సాధించేందుకు స్మార్ట్ గ్రామాలు, స్మార్ట్ వార్డులు కార్యక్రమం అమలు పరుస్తున్నాం. ● క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలు ఏ మేరకు అమలవుతున్నాయో పర్యవేక్షణకు రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు, అధికారులు గ్రామాలకు పంపి 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టాం. ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన ఎం.వెంకయ్యనాయుడుకు జిల్లా అభి వృద్ధికి ఎంతో తోడ్పాటు అందించినందుకు జిల్లా ప్రజల తరపున ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నాం. కొడవలూరు మండలం బొడ్డువారిపాళెం వద్ద మిథానీ కర్మాగారం, వెంక టాచలంలో జాతీయ విద్య పరిశోధనా శిక్షణ మండలి, నెల్లూరులో ప్రాంతీయ పాస్‌పోర్టు సేవా కేంద్రం, కొత్తూరులో ఎఫ్‌ఎం రేడియో స్టేషన్, దగదర్తి వద్ద విమానాశ్రయం, జువ్వలదిన్నె వద్ద హార్బర్ నిర్మాణ పను లు త్వరలో ప్రారంభిస్తున్నాం. ● జిల్లా స్థూల ఉత్పత్తి ముందస్తు అంచనాల ప్రకారం 2016-17కి రూ. 46,310 కోట్లకుగానూ, స్థిర ధరల ప్రకారం రూ. 36,558 కోట్లు అంచనా వేయడయమైనది. తలసరి ఆదాయం రూ.1,37,159 చేరాం. ఇది వృద్ధి రేటులో 12.35 శాతం జిల్లా సాధించగా, రాష్ట్ర వృద్ధి రేటు 11.61 శాతం మాత్రమే ఉంది. అంటే రాష్ట్ర వృద్ధి రేటును జిల్లా అధిగమించి ప్రథమ స్థానంలో నిలిచింది. ● కుటుంబ వికాసం, సమాజ వికాసం అనే ఇతివృత్తంతో అన్ని పంచాయతీ ల్లోనూ జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించాం. గత సంవత్సరం 64 శాతం తక్కువ వర్షపాతం లోటు కొనసాగడంతో ప్రాజెక్టుల్లో నీరు లేక ఈ ఖరీఫ్‌లో 33వేల హెక్టార్లు మాత్రమే సాగు చేయగలిగాం. శాస్త్రీయ పద్ధతిలో రైతు లకు అవగాహన కల్పించే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. ఉద్యాన శాఖ ద్వారా పండ్ల తోటల సంరక్షణకు, బిందు తుంపర్లు, సేద్యం అమలు చేస్తు న్నాం. దేశవాళి పశు సంతతి కోసం కామధేను ప్రాజెక్టులో ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాం. మత్స్య శాఖ ద్వారా మత్స్యకారులకు రాయితీతో వలలు, ఐస్ బాక్సులు, సైకిళ్లు అందించాం. ● ఎన్టీఆర్ భరోసా ద్వారా 2.60 లక్షల మందికి పెన్షన్ల కోసం రూ.29 కోట్లు, 13లక్షల అసంఘటిత కార్మికులకు చంద్రన్న బీమా పథకం కింద నమోదు చేశాం. స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.250 కోట్లను పసుపు, కుంకుమ కింద అందించాం. ఉపాధి హామీ పథకం ద్వారా 1.28 లక్షల మందికి పని దినాలు కల్పించి రూ. 345 కోట్లు ఖర్చు చేశాం. దీంతో రాష్ట్రంలోనే జిల్లా ప్రథమంగా నిలి చింది. ఈ ఏడాది రూ. 28 కోట్ల సబ్సిడీతో 5,600 ఉచిత వ్యవసాయ సర్వీసులను రైతులకు అం దించాం. ● నెల్లూరు నగరాభివృద్ధికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. తాగునీటి కోసం రూ. 513 కోట్లు, భూగర్భ డ్రైనేజీకి రూ.580 కోట్లు, అమృత్ పథకం ద్వారా రూ.82 కోట్లు ఖర్చు చేస్తు న్నాం. నుడాను కొత్తగా ఏర్పాటుచేసి పాలకవర్గాన్ని నియమించాం. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పేదలకు మెరుగైన వైద్యం ఈ సంవత్సరాన్ని విద్యానామ సంవత్సరంగా ప్రకటించి పదో తరగతి ఫలితాలు మెరుగ్గా సాధిం చేందుకు కృషి చేస్తున్నాం. పారిశ్రామిక కారిడార్ల ద్వారా పలు పరిశ్ర మలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. ● మీ భూమికి భరోసా ద్వారా భూ సమస్యలు పరిష్కరించే బృహుత్తర కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టాం. ప్రభుత్వ పాలనలో పారదర్శకత, వేగం, ఖచ్చితత్వం, జవాబుదారీతనం కోసం ఈ- ఆఫీసు విధానాన్ని 197 ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రవేశపెట్టి కాగిత రహిత పాలనకు శ్రీకారం చుట్టాం.

● 4 నిమిషాలు ముందుగానే..

మంగళవారం ఉదయం 9 గంటలకు వేడుకలు ప్రారంభించాల్సి ఉండగా, మంత్రి అమరనాథ్‌రెడ్డి నాలుగు నిమిషాల ముందే జెండా ఆవిష్కరించారు. ఉదయం 8.50 నిమిషాలకు కలెక్టర్, ఎస్పీ పోలీస్ మైదానానికి రాగా, సరిగ్గా 8.56 నిముషాలకు వచ్చిన మంత్రి అమరనాథ్ రెడ్డి వెంటనే పతాకావిష్కరణ పూర్తిచేశారు. మంత్రి ప్రసంగం, శకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పూర్తయ్యాక 473 మంది అధికారులు, ఉద్యోగులకు మంత్రి ప్రశంసా పత్రాలు అందచేశారు. అనంతరం వివిధ పథకాల లబ్ధిదారులకు రూ. 51 కోట్ల విలువైన ఆస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో కలెక్టర్ రేవు ముత్యాలరాజు, ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ, అదనపు జేసీ వెంకటసుబ్బారెడ్డి, డీఆర్వో వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దిన వేడుకలు


జెండా వందనం చేస్తున్న ఆర్డీవో బాపిరెడ్డి


డిఎస్పీ సుబ్బారెడ్డి


మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాగి వనమ్మ,

ఆత్మకూరు: నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడు కలను మంగళవారం వైభవంగా నిర్వహిం చారు. ప్రభుత్వ కార్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, విద్యాసంస్థల్లో మువ్వన్నల జెండాలు ఎగురవేశారు. జాతీయగీతాలు ఆలపించారు. ఆత్మకూరు పట్టణంలోని ఆర్డీవో కార్యాల యంలో ఆర్డీవో టి.బాపిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ నేతల త్యాగాలతో సాధించిన స్వాతంత్ర్య ఫలాలు నిరుపేదలకు అందాలని ఆయన పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యా లయంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాగి వనమ్మ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు ఉత్తమ ప్రసంశా పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వి.శ్రీనివాసరావు, వైస్ ఛైర్మన్ తుమ్మలచంద్రారెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, మాజీ వైస్‌ఛైర్మన్ షేక్ సంధాని, కౌన్సిలర్లు చిల్లూరు మంజూష, షేక్‌ఖాదర్‌బాషా, దోర్నాదుల సురేష్‌బాబు, రేష్మా, జి.నాగభూషణమ్మ, కము జుల ప్రసాద్, ఇన్‌చార్జి మేనేజర్ షేక్ షాజ హాన్, పెళ్ళకూరు రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నివాసంలో

వైసీపీ నేతలు, కార్యకర్తలు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు మండల వైసీపీ కన్వీనర్ చిట్టమూరి రవీంద్రారెడ్డి జెండాను ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మిరియం, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు కొండా వెంకటేశ్వర్లు, వైసీపీ నేతలు నోటి వినయ్‌కుమార్, కేతా వేణు గోపాల్‌రెడ్డి, వశీం, పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న రవీంద్రారెడ్డి

డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ కెఎస్‌ఎస్‌వి సుబ్బారెడ్డి, పోలీసుస్టేషన్‌లో సీఐ ఖాజావలీ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తహసీ ల్దారు కార్యాలయం ఎదుట ఉన్న గాంధీజి విగ్రహానికి తహసీల్దారు బీకే వెంకటేశ్వర్లు, వీఆర్‌వోలు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. పట్టణంలోని శివాజీ సెంటర్‌లో బీజేపీ పట్టణాధ్యక్షులు కరటంపాటి సుధాకర్ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వాసు, ఎంపీడీవో కార్యాలయంలో మండల వైస్‌ప్రెసిడెంట్ తోట కృష్ణయ్య, ఎక్సైజ్ కార్యాల యంలో ఎస్‌ఐ ప్రభా కర్, ప్రభుత్వ బాలికల కాలేజి హాస్టల్‌లో హెచ్‌డబ్ల్యువో వంద పడ కల ప్రభుత్వవైద్యశాలలో సూపరిండెంట్ డాక్టర్ చెన్నయ్య, అటవీ శాఖ, ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం, విద్యుత్ శాఖ కార్యా లయం వద్ద, ఐకెపీ కార్యాలయం, సబ్‌రిజి స్ట్రార్, ట్రెజరరీ, తదితర ప్రభుత్వ కార్యాలయా ల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంఈవో కార్యాలయం వద్ద ఎంఈవో నజీర్‌బాష, ఆంధ్ర ఇంజనీరింగ్ కాలేజిలో కరస్పాండెంట్ వసంత్, ప్రిన్సిపల్ సి.మధుసూదన్‌రావు, ఎస్‌ఆర్‌జె డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ కె.మోహన్‌రావు, శ్రీచైత న్య ట్యాలెంట్‌స్కూల్‌లో శ్రీచైతన్యవిద్యాసంస్థల అధినేత ఈగ భాస్కర్‌రెడ్డి, ప్రగతి ఇంగ్లీష మీడియం స్కూల్‌లో కరస్పాండెంట్ రామ్మో హన్‌రావు, రవీంద్రభారతి స్కూల్‌లో ప్రిన్సిపల్ కె.రాఘవేంద్రరావు జాతీయ జెండాను ఆవిష్క రించారు. అదేవిధంగా మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

భజరే నందగోపాల హారే..!

- కన్నులపండువగా వేణుగోపాలుని కళ్యాణం
- కిటకిటలాడిన కృష్ణమందిరాలు


పూజల్లో పాల్గొన్న టీడీపీ పట్టణాధ్యక్షులు డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య దంపతులు

ఆత్మకూరు: నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం శ్రీకృష్ణాష్టమి వేడు కలు ఘనంగా నిర్వహించారు. రుక్మిణి, స త్యభామ సమేత శ్రీకృష్ణుల కళ్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆత్మకూరు ప ట్టణంలో యాదవవీధిలోని కృష్ణమందిరంలో, టీడీపీ పట్టణా ధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, మున్సిపల్ కౌన్సిలర్ చిల్లూరు మంజూష దంపతులు ప్రత్యేక పూజలు చేపట్టారు. కళ్యాణం ఉభయదాతలు తోడేటి వెంకటయ్య-మాధవిలత ఉభయకలశం, పూజా సామగ్రి, పట్టువస్త్రాలను మంగళవాయిద్యాలు, మేళాతా ళాల నడుమ పురవీధుల గుండా ఊరేగిం పుగా యాదవవీధిలోని కృష్ణమందిరానికి చేరు కున్నారు. కళ్యాణ మహోత్సవానికి పెద్దఎ త్తున భక్తులు తరలివచ్చారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసా దం ఏర్పాటు చేశారు. స్వామివార్లకు పూల అలంకరణ దాతలుగా డాక్టర్ జి.మస్తానయ్య -మమత దంపతులు ఉభయకర్తలుగా వ్యవ హరించారు. సాయంత్రం ఏర్పాటు చేసిన ఉట్టి మహోత్స వం ఉత్సాహంగా నిర్వహిం చారు. ఈ కార్య క్రమంలో పలువురు పురప్రముఖులు, యాదవసోదరులు పాల్గొన్నారు.

పట్టణంలోని రెయిన్‌బో ఇంగ్లీష మీడియం స్కూల్, ప్రగతి ఇంగ్లీష మీడియం స్కూల్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులు కృష్ణాష్టమి వేడుకలను కన్నుల పండువగా జరుపుకొన్నారు. మండలంలోని చెర్లోయడవల్లి, బట్టేపాడు, తదితర గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.


దాతలు తోడేటి వెంకటయ్య దంపతులు

విద్యతోనే ప్రగతి సాధ్యం

ఆత్మకూరు: విద్యతోనే ప్రగతి సాధ్య పడుతుందని, ఉత్తమ భావిభారత పౌరులు గా ఎదిగేందుకు విద్యార్థి దశలో అలవర్చు కున్న క్రమశిక్షణే తొలి మెట్టు అని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు షేక్ కరీమ్‌బాష, కామిరెడ్డిపాడు దత్తత స్వీకర్త వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ విద్యార్థుల ఉజ్వల భవితకు ఉపాధ్యా యులు తమ సొంత నిధులను ఖర్చు చేస్తుండడం హర్షదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి

ఏఎస్‌పేట: అనుమసముద్రం, చిరమన, పెద్దఅబ్బీపురం, హసనాపురం, తదితర గ్రామాల్లో మంగళవారం ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఆలయా ల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. చిన్నారులు శ్రీకృష్ణవేషధారణలో ఆకట్టుకున్నారు. ఏఎస్ పేట కృష్ణమందిరంలో మంగళవారం కన్నులపండువగా రాధాకృష్ణుల కళ్యాణాన్ని కమిటీ నిర్వాహకులుప్రత్యేకంగా రాధాకృ ష్ణుల విగ్రహాలను ఏర్పాటు చేసి పూలుపట్టువస్త్రాలు ధరింప జేసి ఘనంగా కళ్యాణమహోత్సవం చేపట్టా రు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.

ఆంధ్రజ్యోతి
ఆత్మకూరు జోన్
బుధవారం, 16 ఆగస్టు 2017

పాఠశాలకు వాటర్‌కూలర్ వితరణ

చేజర్ల: మండలంలోని తూర్పుకంభంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 71వ స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురష్కరించుకుని గ్రామానికి చెందిన నెలకొండ ఓబయ్య నాయుడు జ్ఞాపకార్థం ఆయన తమ్ముడు శ్రీనివాసులు నాయుడు వాటర్‌కూలర్‌ను వితరణగా మంగళవారం అందచేశారు. గత 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు దాతల సహాయంతో బహుమతులు అందచేశారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా 10వ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు కనపరిస్తే ఆకర్షణీయమని బహుమతులు అందచేస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

నిర్మించారు.. వదిలేశారు..!

● లక్షలాది రూపాయల ప్రజాధనం వృథా ● పట్టించుకోని ఉన్నతాధికారులు


శిథిలావస్థకు చేరిన మర్రిపాడు ఆరోగ్యకేంద్ర భవనాలు

మర్రిపాడు: మండలాభివృద్ధితో పాటు గ్రామాల అభివృద్ధి కొరకు పలు శాఖలకు సంబంధించి ప్రభుత్వం లక్షలాది రూపాయలను విడుదల చేస్తూ తగిన భవనాలను నిర్మిస్తుంది. ఈ తరుణంలో అధికారుల నిర్లక్ష్యం వలన ఆ నిర్మాణాలు నిరూపయోగంగా ఉన్నాయి. దీంతో ప్రజాధనం వృధా అవుతుంది. సంబంధిత ఉన్నతాధికారులకు ఈ విషయం తెలిసినప్పటికీ కూడా పట్టించుకోవడం లేదు.

మండల కేంద్రమైన మర్రిపాడులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని భవనాలు శిథిలావస్థకు చేరాయి. వాటికి మరమ్మతులు చేసి వినియోగంలోకి తెస్తే మండలంలోని ఎంతో మంది వ్యాధిగ్రస్తులకు విశ్రాంతగదులుగా ఉపయేగ పడుతాయి. కానీ వాటి గురించి పట్టించు కునే వారు లేకపోవడంతో ఆ భవనాలు నిరుపయోగంగా మారాయి. అలాగే గత ఐదేళ్ళ నుంచి గృహనిర్మాణశాఖ కార్యాలయా నికి సంబంధించి భవనాన్ని నిర్మించారు. అప్పటి నుంచి నేటికీ అది పూర్తికాలేదు. దీంతో ఆ భవనం కూడా నిరుపయోగంగా మారింది. దీంతో పాటుగా తహ సీల్దారు కార్యాలయం పక్కనే ఉపయోగం లేని చోట బస్‌షెల్టర్‌ను లక్షల రూపాయలు ఖర్చు చేసి నిర్మించి వదిలేశారు. ఇలా ఉపయోగంలేని బస్‌షెల్టర్లు మండల పరిధిలోని నందవరం కూడలి, చుంచు లూరు ఎస్సీకాలనీ, తదితర గ్రామాల్లో దర్శనమిస్తూ నిరుపయోగంగా ఉన్నాయి. బస్‌షెల్టర్లు లేక కొన్ని గ్రామాల వద్ద రోడ్డుపక్కన నిలబడి ప్రయాణం చేయాల్సి వస్తుందని పలువురు వాపోతున్నారు. వీటితో పాటు మండల పరిధిలోని బాట, నెర్ధనంపాడు, పి.కండ్రిగ, ఎపిలగుంట, తదితర గ్రామాల్లో మంచినీటి పథకాలను లక్షల రూపాయలు ఖర్చు చేసి నిర్మించారే తప్ప వినియోగంలోకి తేలేదు. నిర్మించినప్పటి నుంచి వాటిని పట్టించుకోకపోవడంతో ఆయా గ్రామాల్లో ఆ వాటర్‌ట్యాంక్‌లు అలంకార ప్రాయంగా దర్శనమిస్తున్నాయి. ఇలా మండలంలో పలు శాఖలకు సంబంధించి భవనాలు లక్షల రూపాయలు ఖర్చు చేసి నిర్మించినప్పటికీ వాటిని పూర్తిగా వదిలేయడంతో కొన్ని నిరుపయోగంగాదర్శమిస్తుండగా, మరికొన్ని శిథిలావస్థకు చేరాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ప్రజా. దనాన్ని, శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని నిరుపయోగంగా మారిన భవనాలను వినియో గంలోకి తేవడంతో పాటు శిథిలావస్థకు చేరిన భవనా లకు మరమ్మతులు చేయించాలని మండల ప్రజలు కోరుతున్నారు.


పూర్తికాని గృహనిర్మాణశాఖ కార్యాలయం


అలంకారప్రాయంగా వాటర్‌ట్యాంక్

వైభవంగా విగ్రహ ప్రతిష్ట


హోమం చేస్తున్న నిర్వాహకులు

సంగం: మండలంలోని సిద్దీపురంలో నూతనంగా నిర్మించిన పోలేరమ్మ ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమములో భాగంగా మంగళవారం గణపతి పూజ, హోమం తదితర పూజలు నిర్వహించారు. నూతన విగ్రహాలను జలాధివాస పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజలల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించారు. బుధవారం విగ్రహ ప్రతిష్ట వైభవంగా జరగనున్నదని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమము ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పూర్వ విద్యార్థుల దాతృత్వం


పూర్వ విద్యార్థులు అందజేసిన స్టడీ ఛైర్స్‌లో విద్యార్థులు

సంగం: మండలంలోని కొరిమెర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల పట్ల దాతృత్వం ప్రదర్శించారు. మంగళవారం జరిగిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో 2003- 04 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు టి యానదయ్య ఆధ్వర్యంలో తమ సొంత నిధులతో ప్రస్తుతం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు చదువుకునేందుకు వీలుగా స్టడీ ఛైర్స్, ప్యాడ్, డిక్షనరీ, స్పోకన్ ఇంగ్లీషు పుస్తకాలను పంపిణీ చేశారు. అందేవిధంగా గత సంవత్సరం పదవ తరగతి ఫలితాలల్లో ప్రథమ స్థానంలో సాధించిన వినయ్‌కుమార్‌కు ఐదువేల రూపాలు ద్వితీయ, తృతీయ స్థానాలల్లో నిలిచిన పది మంది విద్యార్థులకు వెయ్యి రూపాయల చొప్పున ప్రొత్సాహ బహుమతులు అందజేశారు. ఇందుకు గ్రామానికి చెందిన రమణయ్యానాయుడు ఐదువేల రూపాయలు అందజేశారు. సాఫ్ట్‌బాల్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన పూజారి సాగర్ అనే విద్యార్థికి రూ. 1116 లు బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమములో ప్రధానోపాధ్యాయులు జానికిరామయ్య, సర్పంచ్ ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమాధికారి మస్తానయ్య, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్ ఏఈ కి ఉత్తమ అవార్డు అందజేత

సంగం: మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ రాజ్ ఏఈగా పనిచేస్తున్న డిఎస్‌హెచ్ మల్లిఖార్జునరావుకు ఉత్తమ అవా ర్డు అందజేశారు. ఆ మేరకు మంగళవారం నెల్లూరులో జరిగిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు, ఎస్పీ రామకృష్ణ చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు. మండలంలో పంచాయతీ రాజ్‌శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలల్లో ఆయన చేసిన సేవలను గుర్తించి అవార్డు అందజేశారు. దీంతో ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.


ఉత్తమ అవార్డు అందుకొంటున్న పీఆర్ ఏఈ మల్లిఖార్జునరావు

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు


జాతీయ జెండా ఎగురవేస్తున్న ఇన్‌చార్జి తహశీల్దారు

సంగం: మండలంలోని ప్రభుత్వ, పంచాయితీ కార్యాలయాలలో మంగళవారం స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాధికారులు జాతీయ జెండాలు ఎగురవేశారు. తహశీల్దారు కార్యాలయంలో ఇన్‌చార్జి తహశీల్దారు షఫీమాలిక్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కామాక్షమ్మ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ వేణు, ప్రభుత్వ వైద్యశాలలో వైద్యాధికారి రాగిణి, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో హనుమయ్య, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ మన్మధరావు, ఇరిగేషన్ కార్యాలయంలో ఏఈ శివకుమార్‌రెడ్డి, పంచాయితీ కార్యాలయాలల్లో ఆయా గ్రామ సర్పంచ్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. దీంతో ప్రతి కార్యాలయంలో మువ్వవెన్నెల జాతీయజెండాలు రెపరెపలాడాయి. అనంతరం జాతీయ గీతాలు ఆలపించి మిఠాయిలు పంచిపెట్టారు.

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో...

:మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలల్లో మంగళవారం 71వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయా పాఠశాలల ప్రధానోధ్యాయులు జాతీయ జెండాలను ఎగురవేశారు. సంగంలోని ఐటిఐ కళాశాలలో ప్రిన్సిపాల్ మురళీధర్‌రావు జాతీయ జెండాలను ఎగురవేశారు. జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ఆయా కళాశాల ప్రిన్సిపాల్స్ జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ గీతాలను ఆలపించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. తరువాత విద్యార్థులకు మిఠాయిలు, చాకెట్లు పంపిణీ చేశారు.


జెండా వందనం చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

సోలార్‌ప్లాంట్‌లో ...

చేజర్ల: మండలంలోని చిత్తలూరు గ్రామ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న సోలార్ విద్యుత్‌ప్లాంట్‌లో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం జీఎం శ్రీహరి, రవీంద్ర వల్లూరి జాతీయ పతాకావిష్కరణ చేసి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగఫలం ఈ నాడు తమ అనుభవిస్తున్న స్వాతంత్ర్యమన్నారు. వారిని ఏటా స్మరించుకోవాలని కంపెనీ జనరల్ మేనేజర్ శ్రీహరి పేర్కొన్నారు. అనంతరం కార్మికులకు మిఠాయిలు పంచిపెట్టారు.

నవోదయ పాఠశాలలో
జెండా పండుగ


జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ ఎన్.పి.రాజన్

మర్రిపాడు: జిల్లాలోని మర్రిపాడు మండలం కృష్ణాపురం గ్రామంలో ఉన్న జవహర్ నవోదయ విద్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను విద్యాలయ ప్రిన్సిపల్ ఎన్.పి.రాజన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాలయంలో విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువుర్ని ఆకట్టుకున్నాయి. జాతీయ జెండా వందనంతో మొదలైన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు విద్యార్థులు చేసిన నృత్యాలు, ఉపన్యాసాలు, సమావేశాలతో ముగిశాయి. ఈ కార్యక్రమంలో విద్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సాగరంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

అనంతసాగరం: మండలంలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కమతం శోభ, ఎంఈవో చలమయ్య, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు చెంచుకృష్ణమ్మ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతసాగరం పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐ రఘునాధరావు, సోమశిల పోలీసు స్టేషన్‌లో ఇన్‌చార్జి ఏఎస్‌ఐ శ్రీనివా సులు, సోమశిల పంచాయతీ కార్యాలయం, హైస్కూల్‌లో సర్పంచ్ ఉప్పల విజయకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోమశిల పాఠశాల విద్యార్థులకు బహుమతులు అంద చేశారు. హెచ్‌ఎం చందన, ఉపాధ్యా యులు పాల్గొన్నారు. సోమశిల డివిజన్ కార్యాలయం వద్ద డీఈ ఎస్‌విరావు, ఉద్యోగస్తులు జాతీయ వందనం చేశారు. శాంతినికేతన్ పాఠశాలలో డైరెక్టర్ గోలి ప్రభాకర్, వికాస్ పాఠశాలలో హెచ్‌ఎం ఖాజావలి, వికాస్ కళాశాలలో ప్రిన్సిపల్ నరసింహులు మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు.


జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, ఎంఈవో

బాధితులను ఆదుకుంటాం: ఎమ్మెల్యే పాశం

గూడూరు: స్థానిక పాతబస్టాండులో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక బస్టాండులో అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతాన్ని చైర్‌పర్సన్ పొనక దేవసేనతో కలిసి పరిశీలించి బాధితులను పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ నక్కల వారిని ఆదుకుంటామన్నారు. అధికారులు, నాయకులు తదితరులు ఉన్నారు


మువ్వన్నెల జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, తదితరులు


విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పాశం, ఆర్డీవో అరుణ్‌బాబు


స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పాశం, తానంకి నానాజీ, ఆర్డీవో


జెండా వందనం చేస్తున్న ఇన్‌చార్జి 7వ అదనపు జిల్లా జడ్జి సాల్మన్


సబ్‌జైల్‌లో ఖైదీలకు పండ్లు, రొట్టెలు అందజేస్తున్న ఎమ్మెల్యే పాశం, తానంకి నానాజీ, ఆర్డీవో


విద్యార్థులకు క్రికెట్ బ్యాట్‌లు అందజేస్తున్న హెచ్‌ఎం రామరాజు

త్యాగధనుల ఫలితమే స్వాతంత్ర్యం

గూడూరు: ఎందరో త్యాగధనుల ఫలితమే ఈ స్వాతంత్ర్యమని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. స్థానిక ఏఏ రెడ్డి స్టేడియంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, ఆర్డీవో అరుణ్‌బాబు, చైర్‌పర్సన్ పొనకా దేవసేన, ఎంపీపీ పిట్టి రావమ్మ, జడ్పీటీసీ బొమ్మిరెడ్డి పద్మ, వైస్‌ఎంపీపీ మట్టం శ్రావణి విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎందరో మహానుభావులు ఎన్నో త్యాగాలు చేసి మనకు స్వాతంత్ర్యం తీసుకొచ్చారన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా యువత ముందడుగు వేసి దేశాభివృద్ధికి కృషిచేయాలన్నారు. ఆర్డీవో అరుణ్‌బాబు మాట్లాడుతూ డివిజన్‌లోని పరిశ్రమలు ప్రగతికి చిహ్నాంలా ఎదుగుతున్నాయన్నారు. చైర్‌పర్సన్ పొనకా దేవసేన మాట్లాడుతూ సాయుధ పోరాటం ద్వారా కాకుండా శాంతియుత మార్గంలో సత్యగ్రహాల ద్వారా మహాత్మాగాంధీ మన దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకు వచ్చారన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య సమరయోధుడు పధ్మనాభయ్యను సన్మానించారు. అదేవిధంగా పలు స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులను సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం స్టాల్స్, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నూతనంగా అందుబాటులోకి వచ్చిన పరికరాలు, ఫొటో ఎగ్జిబిషన్‌లను ఎమ్మెల్యే పాశం, తానంకి నానాజీ, ఆర్డీవో, చైర్‌పర్సన్ పరిశీలించారు. అనంతరం వివిధ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు వెంకటేశ్వర్లు, కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీవో భవాని, వివిధ శాఖల అధికారులు శివనాయక్, నాగమోహన్‌రావు, స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు పేరం శ్రీలక్ష్మి, డాక్టర్ రోహిణి, వాటంబేడు శివకుమార్, పులిమి శ్రీనివాసులు, కొండూరు వెంకటేశ్వర్లు రాజు, గోను శివకుమార్, పీడీలు మోహన్‌రాజు, సుబ్రహ్మణ్యం, ఎస్‌ఐలు బాబి, అంకమ్మ, కొండూరు కొదండరామయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

● ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ● వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

● ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఘనంగా స్వాతంత్ర్య దిన వేడుకలు

● ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

గూడూరు టౌన్: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ పొనకా దేవసేన పతాకావిష్కరణ చేపట్టారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పాల్గొన్నారు. సబ్‌కలెక్టర్ కార్యాలయం, సబ్‌జైలులో ఆర్డీవో అరుణ్‌బాబు, డీఎస్పీ కార్యాలయంలో సీఐ సుబ్బారావు, రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ బాబి, పట్టణంలోని వివిధ ప్రైవేటు, ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జెండా అవిష్కరించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కాంతయ్య పాఠశాలలో జెండా అవిష్కరించి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక కోర్టు ఆవరణంలో ఇన్‌చార్జి 7వ అదనపు జిల్లా జడ్జి సాల్మన్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు రామ కృష్ణారావు, జయలక్ష్మి, లావణ్య, ఏపీపీ వసంత్, బార్ అసోసియేషన్ ప్రతినిధులు గోపీకృష్ణ, విజయరామరాజు తదితరులు పాల్గొన్నారు. స్థానిక పీఆర్ క్లబ్ ఆవరణంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎల్లసిరి గోపాల్‌రెడ్డి జెండా వందనం చేశారు. కార్యక్రమంలో రఘురామయ్య గౌడ్, ఇండ్ల సురేంద్ర, ఇండ్ల హేమచంద్ర, సుధాకర్ నాయుడు, శ్రీనివాసులు, జమళ్ల రమేష్, జ్ఞానచంద్, మెట్టా రాధారెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక సబ్‌జైల్‌లో, ఏరియా అసుపత్రిలో పెంచలకోన ఆలయ ట్రస్ట్ చైర్మన్ తానంకి నానాజీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, ఆర్డీవో అరుణ్‌బాబు ఖైదీలకు, రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు.

గూడూరురూరల్: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాసులు, విజయ్‌కుమార్, శీనయ్య, గిద్దలూరు రమణయ్య, నిమ్మకాయల రవి, హజ్‌మత్‌ఖాన్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని వేములపాళెం ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం కొండూరు రామరాజు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి యువతకు క్రికెట్ బ్యాట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కవిత, వెంకాద్రి, నాగలక్ష్మి, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు. పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలో జండా వందన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే నారాయణ జూనియర్ కళాశాలలో స్వాతంత్ర్య దిన వేడుకలు నిర్వహించారు.

చిల్లకూరు : స్థానిక మండల కార్యాలయం వద్ద ఎంపీపీ వీరుబోయిన రమాదేవి, పోలీస్ స్టేషన్ వద్ద సిబ్బంది, సర్పంచులు నెల్లూరు రామ్మూర్తి, మన్నెం శ్రీనివాసులు జెండా ఆవిష్కరించారు. పలు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, కర్మాగారాలు, కార్యాలయాలలో జెండా వేడుకలు నిర్వహించారు.


గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

ఉత్తమ ఉద్యోగిగా డీటీ మల్లికార్జున్‌రావు

వాకాడు: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వాకాడు మండల డిప్యూటీ తహసీల్దారు మల్లికార్జున్‌రావు ఉద్యోగపరంగా చేసిన సేవలను గుర్తించిన ప్రభుత్వం మంగళవారం నెల్లూరులో మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, కలెక్టర్ ముత్యాలరాజు చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందజేశారు. అయితే మల్లికార్జున్ వరుసగా మూడోసారి ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక కావడంపై తహసీల్దారు లావణ్య, తోటి రెవెన్యూ సిబ్బంది ఆయనను అభినందించారు. ఇలాంటి అవార్డులు మరెన్నో అందుకోవాలన్నారు.


మంత్రి నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న మల్లికార్జున్‌రావు

వైభవంగా శ్రీకృష్ణుడి గ్రామోత్సవం

గూడూరు(రూరల్): శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా స్థానిక ఇందిరానగర్‌లోని ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మండల పరిధిలోని చెన్నూరు బజారు వీధిలో ఉన్న శ్రీకృష్ణ మందిరంలో ఉన్న స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామోత్సవం జరిపారు.


స్వామి వారి గ్రామోత్సవం

వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రారంభోత్సవం

వాకాడు: మండల పరిధిలోని కొండూరుపాళెంలో ఆ గ్రామ నాయకులు సన్నారెడ్డి చంద్రభూషన్‌రెడ్డి సుమారు రూ.50 లక్షల సొంత నిధులతో నూతన శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించారు. ఈ క్రమంలో మంగళవారం నుంచి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాలు 3 రోజుల పాటు జరుగనున్నాయి. మొదటి రోజులో భాగంగా స్వామి వారి విగ్రహాలకు గ్రామోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ చుట్టుపక్కల ప్రజలు భారీగా హాజరైయ్యారు. బుధవారం హోమం, గురువారం విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీసీ అధ్యక్షుడు పనబాక కృష్ణయ్య, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


హాజరైన పనబాక కృష్ణయ్య తదితరులు

వైభవంగా లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

చిల్లకూరు: మండల పరిధిలోని కలువకొండ గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మంగళవారం ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామి వారికి సుప్రభాతసేవ, విశ్వేక్సేనారాధన, పుణ్యాహవాచనం, బేరి పూజ, దేవతాహ్వానం, నిత్యహోమం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం స్వామి వారు శేష వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉభయదాతలుగా ఔకు బాలచంద్రారావు, జయలక్ష్మీ, నరసింహరావు, వినీల, శ్రీకాంత్‌రావు, పుష్పలత, ఉడుతా శ్రీనివాసులు, సుభాషిణి, నెల్లూరు అచ్చయ్య, మంగమ్మ, ఉడుతా వెంకటేశ్వర్లు, విజయమ్మ తదితరులు వ్యవహరించారు.

అళఘుమల్లారికృష్ణస్వామి ఆలయంలో కృష్ణాష్టమి



ఉత్సవమూర్తికి తిరుమంజనం

సూళ్లూరుపేట : మన్నారుపోలూరు అళఘుమల్లారికృష్ణస్వామి ఆలయంలో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయాత్పూరం మూలవరులకు అభిషేకం పెద్ద ఎత్తున జరిగింది. రాత్రి ఆలయంలో ఉత్సవ మూర్తులకు టీటీడీ అర్చకులు తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. శ్రీసిటీ రవీంద్రసన్నారెడ్డి తండ్రి రాజగోపాల్‌రెడ్డి, రవిసన్నారెడ్డి సతీమణి మమతమ్మ పాల్గొన్నారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు ఆలయం వద్ద ఉట్టి ఉత్సవం జరగనుంది. అనంతరం సాయంత్రం మాడవీధుల్లో స్వామివారి ఉత్సవం జరుపనున్నారు.



ఉట్టి మహోత్సవంలో..

ఉట్టి ఉత్సవం : మన్నారుపోలూరు వేణుగోపాలస్వామి వీధి (లొక్కువీధి)లో మంగళవారం సాయంత్రం ఉట్టి ఉత్సవం వైభవంగా జరిగింది. అదేవిధంగా సూళ్లూరుపేట షార్ బస్టాండ్ వద్ద ఉన్న ప్రసన్నవెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారంసాయంత్రం ఉట్టి ఉత్సవం కోలాహలంగా జరిగింది. పలువురు భక్తులు ఉట్టి కొట్టారు.

వైభవంగా కుంకుమార్చన

నాయుడుపేటరూరల్ : శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకుని రాజగోపాలపురంలోని రామాలయంలో మంగళవారం సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు జరుగ్గా, సాయంత్రం ఉట్టి మహోత్సవం, రాత్రి పండరీభజనలు, కోలాటాం, నగరోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవసంక్షేమ సంఘ నాయకులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఉభయకర్తలు



కొండూరుపాళెంలో భారతదేశ చిత్రపటంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు



గురుకుల విద్యార్థులు వేసిన దేశ చిత్రపటం



కోటలో మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్ కృష్ణమోహన్‌రావు తదితరులు



కర్లపూడిలో విద్యా సామగ్రి అందజేస్తున్న రాంబాబు

దేశ భవిష్యత్తు యువతపైనే

కోట : దేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడిందని.. యువత ఆ దిశగా అడుగు ముందుకు వేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాలు, విద్యాసంస్థలలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కేఎం రోజ్‌మాండ్, మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ విస్తరణ అధికారి కల్పన, కోట పంచాయతీ కార్యాలయంలో ఎంపీపీ నల్లపురెడ్డి వినోద్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో వాకాడు సీఐ సత్యనారాయణ, విద్యానగర్ ఎన్‌బీకేఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ కృష్ణమోహన్‌రావు, డీఎడ్ కళాశాలలో ప్రిన్సిపాల్ చెంచుకృష్ణయ్య, ఇంజనీరింగ్ కళాశాలలో డైరెక్టర్ డాక్టర్ విజయకుమార్‌రెడ్డి జాతీయ జెండాలు ఆవిష్కరించారు. అదేవిధంగా తిన్నెలపూడి, వెంకన్నపాళెం పాఠశాలల్లో సర్పంచ్ శ్రీనివాసులు, పనబాక విజయలక్ష్మి జాతీయ జెండాలు ఎగురవేశారు. అదేవిధంగా కర్లపూడిలోని ప్రాథమిక పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలోని 70మంది చిన్నారులకు కర్లపూడి రాంబాబు విద్యా ఉపకరణాలు పంపిణీ చేశారు. మద్దాలి కండ్రిగ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు చిట్టమూరు మండలం మెట్టు గ్రామానికి చెందిన, హైదరాబాద్ శాట్‌వాక్ సాఫ్ట్‌వేర్ కంపెనీ అధినేత ఇలుపూరు జయకుమార్‌రెడ్డి దాతృత్వంతో రెండు కంప్యూటర్‌లను చిన్నారులకు అందజేశారు. జయకుమార్‌రెడ్డి తరపున సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రతినిధుల ద్వారా విద్యా సామగ్రి అందజేశారు. అలాగే మండల పరిధిలోని విద్యానగర్, ఎన్‌బీకేఆర్ సైన్స్‌అండ్ ఆర్ట్స్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఆయా కళాశాలల్లో కోఆర్డినేటర్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, మాధవయ్య, పీడీలు మల్లిఖార్జున్‌రెడ్డి, శోభారాణిలతో పాటు డైరెక్టర్ డాక్టర్ విజయకుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కృష్ణమోహన్‌రావు, కోఆర్డినేటర్ డాక్టర్ రాజా, డాక్టర్ శ్రీహరిరెడ్డి, విద్యార్తులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, రమాదేవి, సుజన, మాలకొండయ్య, అమ్మాజీ ఉన్నారు.

వాకాడు: వాడవాడలా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు లావణ్య, మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధ్యక్షులు పాపారెడ్డి పురుషోత్తమరెడ్డి, ఎంపీడీవో ప్రమీలరాణి, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ అబ్దుల్‌జలీల్, గురుకుల పాఠశాలలో జిల్లా కోఆర్డినేటర్ హేమలత, వైస్ ప్రిన్సిపల్ ఏ.వెంకటేశ్వర్లు, కొండూరుపాళెంలో సర్పంచ్ దోసకాయల కృష్ణమూర్తి, ఎంపీటీసీ కడూరు భాస్కర్, తదితర ప్రాంతాలలో నాయకులు, అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి, విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. గురుకులంలో, కొండూరుపాళెం పాఠశాలలో విద్యార్థులు ఉప్పుతో వేసిన భారతదేశ చిత్రపటాలు ఆకర్షణగా నిలిచాయి. అదేవిధంగా జిల్లా కోఆర్డినేటర్ హేమలతను పాఠశాల సిబ్బంది సన్మానించారు.

అవార్డు అందుకున్న 108 సిబ్బంది

గూడూరు(టౌన్): నెల్లూరులో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా మంగళవారం 108 సిబ్బంది సునీల్, మురళీ కలెక్టర్ ముత్యాలరాజు చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా వీరిని పలువురు అభినందించారు.



అవార్డు అందుకుంటున్న 108 సిబ్బంది

దుగరాజపట్నం పోర్టుపై వదంతులు మానాలి

వాకాడు: మండలంలోని దుగరాజపట్నంలో రూ.10 వేల కోట్లతో నిర్మించతలపెట్టిన దుగరాజపట్నం పోర్టుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న వదంతులు మానాలని డీసీసీ అధ్యక్షుడు పనబాక కృష్ణయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొండూరుపాళెంలో జరుగుతున్న ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు నష్టం వాటిల్లకూడదన్న ఉద్దేశంతో గత కాంగ్రెస్ ప్రభుత్వం దుగరాజపట్నం పోర్టును విభజన బిల్లులో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కొన్ని అనివార్య కారణాల వల్ల శంకుస్థాపన చేయలేకపోయినప్పటికీ, అనంతరం అధికారంలోకి వచ్చిన ఎన్‌డీఏ ప్రభుత్వం మూడేళ్లు గడుస్తున్నా పోర్టుపై ఎలాంటి చర్యలు చేపట్టకపోగా ఈ ప్రాంతంలో పోర్టు నిర్మాణ చేపట్టడం కుదరదన్న వదంతులు పుట్టించడం సరికాదన్నారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం కూడా సహకరించడం బాధాకరంగా ఉందన్నారు. 8 వేల మందికి ఉపాధి కల్పించే ఈ ప్రాజెక్టు ఏర్పాటు చేయకపోతే జిల్లాతో పాటు రాష్ట్రానికి కూడా తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వాకాడు, కోట, చిట్టమూరు మండలాల అధ్యక్షులు దేవారెడ్డి సురేంద్రరెడ్డి, దువ్వూరు మధుసూదనరెడ్డి, బుజ్జిలురెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పనబాక కృష్ణయ్య

నైతిక విలువలు పెంచేందుకే పార్టీ ఆవిర్భావం

కోట: రాజకీయ రంగంలో నైతిక విలువలు పెంపొందించేందుకు ఇండియన్ సోషలిస్టు పార్టీని ప్రారంభించినట్లు ఆ పార్టీ అధ్యక్షుడు ఇంగిలాల రామచంద్రయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తిన్నెలపూడి గ్రామంలో బహిరంగ సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రంలో రాజకీయ పార్టీలలో పతనమయ్యాయన్నారు. 2019 రెండు ఎమ్మెల్యే సీట్లు గెలుపే లక్ష్యంగా పార్టీ పనిచేస్తుందన్నారు కార్యక్రమంలో ఎర్రబోతు సుబ్రహ్మణ్యం, పుచ్చలపల్లి కోటయ్య, యశ్వంత్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్‌తో ప్రాణ రక్షణ

చిల్లకూరు: మండల పరిధిలోని అపెక్స్ పరిశ్రమలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఆర్ మేనేజర్ రఫీ పలువురికి హెల్మెట్లు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచు మన్నెం శీనయ్య, పీఆర్వో శశికిరణ్, వినోద్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో దుప్పి మృతి

చిల్లకూరు: మండల పరిధిలోని చేడిమాల గ్రామ సమీపంలో మంగళవారం కుక్కల దాడికి చుక్కల దుప్పి మృతి చెందింది. గ్రామ సమీపంలోని ఆటవీ ప్రాంతం నుంచి చుక్కల దుప్పి జనారణ్యంలోకి వచ్చింది. దీంతో గ్రామంలోని కుక్కలు ఒక్కసారిగా దుప్పిపై దాడి చేసి గాయపరిచాయి. స్థానికులు దుప్పిని రక్షించేలోగా మృతి చెందింది. సమాచారం అందుకున్న ఆటవీ శాఖ అధికారులు గ్రామానికి చేరుకుని వివరాలు నమోదు చేసుకుని దుప్పిని ఖననం చేశారు.



జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఆర్డీవో శీనానాయక్



స్వాతంత్ర్యదిన వేడుకల్లో
చైర్ పర్సన్ శోభారాణి, విజయభాస్కర్‌రెడ్డి, తదితరులు



చిట్టమూరు: జెండా వందనం చేస్తున్న ఎంపీపీ, తదితరులు



తడ : గౌరవ వందనం స్వీకరిస్తున్న
సూళ్లూరుపేట సివిల్ జడ్జి హరిత

8 మందికి ప్రశంసాపత్రాలు

నాయుడుపేటరూరల్ : నాయుడుపేట రెవెన్యూ డివిజన్ పరిధిలో 8 మంది రెవెన్యూ ఉద్యోగులు ప్రశంసాపత్రాలు అందుకున్నారని ఆర్డీవో శీనానాయక్ తెలిపారు. వీరందరూ జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, కలెక్టర్ ముత్యాలరాజు చేతులమీదుగా నెల్లూరులో మంగళవారం అందుకున్నట్లు ఆయన తెలిపారు. రెవెన్యూ పాలనలో సమయభావంతోపాటు ఉత్తమ సేవలు అందించినవారు వారిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఆమేర నాయుడుపేట ఆర్డీవో కార్యాలయంలో డీటీగా పనిచేస్తున్న రాగిణిదేవి, సీనియర్ అసిస్టెంట్ రాజామణి, సూళ్లూరుపేట తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐగా పనిచేస్తున్న ప్రవీణ్‌రాయల్, దొరవారిసత్రం తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సెల్వరాజ్, సూళ్లూరుపేట తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోగా పనిచేస్తున్న కేఎం వెంకటరత్నం, పెళ్లకూరు తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వో టి. మాధవి, నాయుడుపేట తహసీల్దార్ కార్యాలయంలో సర్వేయర్‌గా పనిచేస్తున్న మల్లికార్జున్‌రావు, నాయుడుపేట ఆర్డీవో కార్యాలయంలో పనిచేస్తున్న గోవర్ధన్‌కు ఉత్తమసేవా అవార్డులు ప్రదానం చేసినట్లు ఆర్డీవో తెలిపారు.

చిరంజీవి అభిమానుల రక్తదానం

సూళ్లూరుపేట : సూళ్లూరుపేటలో మెగాస్టార్ చిరంజీవి అభిమానులు మంగళవారం రక్తదానం చేశారు. చిరంజీవి జన్మదినం వారోత్సవాలు సందర్భంగా ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు హేమంత్ కుమార్ తెలిపారు. మొత్తం 45 మంది రక్తదానం చేశారని చెప్పారు. మాబాషా, హరిబాబు తదితరులు రక్త శిబిరాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు.

మద్యానికి కటకట

నాయుడుపేట : స్వాతంత్ర్యదినోత్సవానికి డ్రైడే కావడంతో మంగళవారం మద్యానికి మందుబాబులు కటకటలాడారు. ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారులు పూర్తి స్థాయిలో పనిచేయడంతో మద్యం అమ్మకాలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో మద్యం కోసం మందు బాబులు కటకటలాడారు.



మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సురేష్‌బాబు, పరమేశ్వరి, గోవర్ధన్, కృష్ణ

ప్రతిభకు పురస్కారం

విధి నిర్వహణలో అధికారుల మన్ననలు పొందిన పలువురికి జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, కలెక్టర్ ముత్యాలరాజు నెల్లూరులో అందుకున్నట్లు ప్రశంసాపత్రాలు అందజేశారు. వీరిలో ఎం సురేష్‌బాబు (చిట్టమూరు ఎంపీడీవో), పరమేశ్వరి (ఏఎస్సై), గోవర్ధన్ (రెవెన్యూ ఉద్యోగి), కృష్ణ (సాక్షరభారత్ కోఆర్డినేటర్) ఉన్నారు. వీరందికి ఆయా శాఖాల అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

వారి త్యాగాలు మరవొద్దు

- ఘనంగా స్వాతంత్ర్యదిన సంబరాలు

నాయుడుపేట : నాటి మహనీయులు స్వాతంత్ర్యసమరయోధుల త్యాగాలను మరవొద్దని చైర్ పర్సన్ మైలారి శోభారాణి అన్నారు. నగర పంచాయతీ కార్యాలయంలో మంగళవారం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగఫలమే ఈ స్వాతంత్ర దినమని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆవినేని ప్రసాద్, ఏఎంసీ, సీడీసీ మాజీ చైర్మన్‌లు విజయభాస్కర్‌రెడ్డి, రఘునాధరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మాధవరెడ్డి, తదితరలు పాల్గొన్నారు. అదేవిధంగా ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శీనానాయక్, జూనియర్ సివిల్ కోర్టులో జడ్జి సరస్వతి జాతీయ జెండా ఎగురవేసి వందనం చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కన్నెమ్మ, ఎంపీడీవో శివయ్య, ఎంఈవో శ్రీనివాసులు, తహసీల్దార్ మైత్రేయ, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ రత్తయ్య, ఎస్‌ఐ రవినాయక్, ట్రాన్స్‌కో డీఈ ఆదిశేషయ్య వారి కార్యాలయాల్లో జెండాను ఎగురవేశారు. గాంధీమందిరం వద్ద మహాత్మవిగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఏబీవీపీ నాయకులు, జనసేన నాయకులు గాంధీజీకి ఘన నివాళులు అర్పించారు. జువ్వలపాళెం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ నాగిరెడ్డి కల్పన, తంబిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. మైలారి రాజశేఖర్, జి. లక్ష్మయ్య, జీవీఆర్‌నాయుడు, నాగభూషణం, లోకయ్య, చిరువెళ్ళ మునిరాజ, సంజయ్, శేషం మునిగోపీ, రేవతి, లీలావతి, మంజీర శశి, నాగిరెడ్డి నారాయణరెడ్డి, కొప్పోలు సుబ్రహ్మణ్యం, కౌన్సిలర్లు నవోదయలో ఇ. పద్మనాభరెడ్డి, శ్రీవేమలో మనోహర్‌రెడ్డి, విశ్వంలో కాశీవిశ్వనాథ్, వేమలో సునీతవేణుగోపాల్, విశ్వభారతిలో గోపాల్‌నాయుడు, విజన్‌లో సురేష్‌రెడ్డి, సీవీరామన్‌లో ఖాదర్ బాషా, శ్రీచైతన్యలో అంబటి రవీంద్ర, నారాయణలో శ్రీనివాసులురెడ్డి, ఎల్ఏ సాగరంలో గురుకులంలో జిల్లా కన్వీనర్ టి. హేమలత, పుదూరు గురుకులంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సూరిబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు.



దొరవారిసత్రం: విద్యార్థులతో కలసి జెండా వందనం చేస్తున్న పోలీసులు

స్థానిక ఎస్‌వీటీ థియేటర్ వద్ద సీడీసీ మాజీ చైర్మన్ గూడూరు రఘునాధరెడ్డి జాతీయ జెండా ఎగురవేసి పలువురికి దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెడిచర్ల సునీల్‌కుమార్‌రెడ్డి, మల్లెమాల మురళీరెడ్డి, గూడూరు సుధీర్‌రెడ్డి, కస్తూర్‌రెడ్డి, టీడీపీ యువత జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ శ్రీపతి బాబు, బ్రాహ్మణ కార్పోరేషన్, కోఆర్డినేటర్ అవధానం సుధీర్, బాను, కిషోర్, సురేష్ ప్రొడక్షన్స్ మేనేజర్ సంఘమేశ్వరరెడ్డి, సుకుమార్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నాయుడుపేట మండలం మేనకూరులో మంగళవారం స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకొని ఏరేస్ ఆగ్రో లిమిటెడ్ సహకారం ద్వారా నిమ్మ పరిశోధనల శాస్త్రవేత్త డాక్టర్ గోవిందరాజు, కంపెనీ ప్రతినిధి జయప్రదీప్ కలసి జామ, దానిమ్మ, మామిడి, కొబ్బరి, నిమ్మ, తదితర పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీరాం ప్రసాద్, సుబ్రహ్మణ్యం, సుందరరాజు, రత్నయ్య, ఎ. సురేంద్ర, పి. రాధాకృష్ణ, ఎస్. రోమాకర్ పాల్గొన్నారు.

నాయుడుపేటరూరల్ : నాయుడుపేట మండలం పెరికలంపాటికండ్రిగ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం చిన్నారులకు నుడా డైరెక్టర్ దయాకర్‌రెడ్డి, గాధంశెట్టి ప్రభాకర్‌లు ప్లేట్‌లు, గ్లాసులు పంపిణీ చేశారు. అలాగే పట్టణంలోని జనరల్ స్కూల్‌లో 5వ తరగతి విద్యార్థి మౌనికకు బీజేపీ నాయకులు నార్నేపాటి శివప్రసాద్‌శర్మ 1000 రూపాయల నగదు అందజేశారు.

పెళ్లకూరు : స్థానిక తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో 71వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే మండలంలోని పాఠశాలల్లో, ఆయా గ్రామాల్లోని సర్పంచ్‌లు జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులకు మిఠాయిలు పంచారు. మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డితోపాటు సూపరింటెండెంట్ సురేష్‌బాబు, సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజలక్ష్మి, సిబ్బంది, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ వెంకటరమణ, ఆయన సిబ్బంది జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మారాబత్తిన సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

దొరవారిసత్రం: స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు మంగళవారం దొరవారిసత్రం మండలంలో మువ్వెన్నెల జెండా రెపరెపలాడింది. తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈవో మస్తానయ్య వారి కార్యాలయాల్లో పతాకావిష్కరణచేశారు. ఏకొల్లు ఉన్నత పాఠశాల విద్యార్థులు, పోలీస్ సిబ్బందితో కలసి పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ కోటిరెడ్డి పతావిష్కరణ చేశారు. అలాగే బీసీ గురుకుల పాఠశాల, కేజీబీ పాఠశాలలతో పాటు ఆరు ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మావిళ్లపాడు మోడల్ స్కూల్‌లో జరిగిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో సర్పంచ్, టీడీపీ మండల అధ్యక్షుడు వేనాటి సతీష్‌రెడ్డి అతిథిగా పాల్గొని జాతీయ పతాకాని ఆవిష్కరించి జెండావందనం చేశారు. అనంతరం ఆయన పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. పాఠశాలలో ప్రతిభవంతులైన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రిన్సిపల్ సౌజన్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే పోలిరెడ్డిపాళెం పాఠశాలలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఉపాధ్యాయులు నిర్వహించారు. ఆ గ్రామానికి చెందిన రాజరెడ్డి సౌజన్యంతో విద్యార్థులకు బ్యాగులు, నోట్‌పుస్తకాలు, పెన్నులు అందించారు. ఎంఈవో మస్తానయ్య ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందించారు.

చిట్టమూరులో రెపరెపలాడిన జాతీయ జెండా

చిట్టమూరు: 71వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండలపరిపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఉక్కు జనార్దన్ జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటసునీల్, ఆరూరు, అరవపాళెం, మల్లాం, గునపాడు, ఈశ్వరవాక, యాకశిరి, మెట్టు, చిట్టమూరు, మొలకలపూడి ఉన్నత పాఠశాలల్లో ఎంపీపీ ఉక్కు జనార్దన్, జడ్పీటీసీ సభ్యురాలు దువ్వూరు భారతమ్మ జాతీయ జెండాను ఎగురవేశారు. అరవపాళెం ఉన్నత పాఠశాలలో పీఈటీ మహిపతి ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ విన్యాసాలు చేశారు. వివిధ రకాల రంగు చీరలతో కుల, మత తేడాలు లేవంటూ చేసిన బాలికల విన్యాసం ఎంతగానో ఆకట్టుకుంది. ఆరూరు, టిఎంఆర్ ఉన్నత పాఠశాలలో విద్యార్దులు పలు జాతీయ గీతాలు ఆలపించారు. అనంతరం గత యేడాది పదిలో మంచి మార్కులు సాదించిన విద్యార్దులకు ప్రోత్సాహ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గణపర్తి కిశోర్ నాయుడు, ఎంఈవో కృష్ణయ్య, టీడీపీ నేతలు గుంపర్ల చిన్నారావు, వెదనపర్తి గోపాల్‌రెడ్డి, దువ్వూరు శరత్‌చంద్రారెడ్డి, టీఎంఆర్ కరస్పాండెంట్ మనోహర్‌రెడ్డి, ఎంపిటిసిలు,సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

ఓజిలిలో మురిసిన మువ్వన్నెల జెండా

ఓజిలి: మండలంలో మంగళవారం వాడవాడలా మువ్వన్నెల జెండా రెవరెపలాడింది. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ, ఆసుపత్రి, పోలీస్టేషన్ తదితర శాఖల అధికారులు జాతీయజెండాను ఎగురవేసి వందనం చేశారు. ఈసందర్భంగా విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను గుర్తుచేశారు. ఆయా కార్యక్రమాలలో ఎంపీపీ రమేష్, తహసీల్దారు సత్యవతి, ఎంపీడీవో నారాయణ, హెడ్‌కానిస్టేబుల్ సుబ్రమణ్యం, ప్రధానోపాధ్యాయులు, సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఓజిలి ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులకు విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు జాన్‌సంత్‌కుమార్ నగదు అందించారు.

తాగునీటి బోరుకు శంకుస్థాపన

చిట్టమూరు : మండలపరిధిలోని యాకశిరి రోడ్డు సమీపంలో ఉన్న శ్రీచెంగాళమ్మ మాను వద్ద మంగళవారం తాగునీటి బోరుకు శంకుస్థాపన జరిగింది. గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ సహకారంతో తాగునీటి బోరు ఏర్పాటు చేశారు. ప్రతి ఆదివారం భక్తులు ఈ మానువద్దకు వచ్చి పూజలు చేసుకొని నైవేద్యాలు సమర్పిస్తున్న దృష్ట్యా ఇక్కడ నీటి వసతి లేకపోవడంతో ఎమ్మెల్యే మరో బోరు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎంపీపీ ఉక్కు జనార్దన్, టీడీపీ మండల కన్వీనర్ గణపర్తి కిశోర్‌నాయుడు, మండల ప్రధానకార్యదర్శి గుంపర్ల చిన్నారావులు చేతులమీదుగా శంకుస్థాపన చేశారు.

ప్రజల భాగస్వామ్యంతో

ప్రగతి పరుగులు

- రెండంకెల వృద్ధిరేటును సాధించాం.. రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో జిల్లా
- పరిశ్రమల రాకతో యువతకు ఉపాధి
- 71వ స్వాతంత్ర్యదిన వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి అమరనాథ్‌రెడ్డి



మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి అమరనాథ్‌రెడ్డి

నెల్లూరు, (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : ప్రజల భాగస్వామ్యంతో జిల్లాలో ప్రగతిని పరుగులు పెట్టిస్తామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి ఎన్. అమరనాథ్‌రెడ్డి హామీ ఇచ్చారు. పోలీసు కవాతు మైదానంలో మంగళవారం జరిగిన 71వ స్వాతంత్ర్య దినవేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. రెండంకెల వృద్ధి రేటును సాధించి రాష్ట్రంలోనే జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. పారిశ్రామిక కారిడార్ల ద్వారా వస్తున్న పరిశ్రమల ద్వారా యువతకు మరిన్ని ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించి జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకెళతామని పేర్కొన్నారు. ఈ ఏడాదిని విద్యానామ సంవత్సరంగా ప్రకటించి పదిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. నగదు రహిత లావాదేవీలకే ప్రాధాన్యత ఇచ్చే విధంగా తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. మంత్రి తన ప్రసంగంలో ఏమన్నారంటే.. ● సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో జిల్లా అభివృద్ధికి, అన్ని రంగాలను సమన్వయం పరచడానికి 7 మిషన్లు, 5 గ్రిడ్‌లు, ఐదు ప్రచార కార్యక్రమాలను ప్రారంభించాం. జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజల భాగస్వామ్యంతో ప్రణాళికలు తయారు చేసుకుని 20 రాజీలేని సూచికలను వంద శాతం సాధించేందుకు స్మార్ట్ గ్రామాలు, స్మార్ట్ వార్డులు కార్యక్రమం అమలు పరుస్తున్నాం. ● క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలు ఏ మేరకు అమలవుతున్నాయో పర్యవేక్షణకు రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు, అధికారులు గ్రామాలకు పంపి 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాం. ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన ఎం.వెంకయ్యనాయుడుకు జిల్లా అభి వృద్ధికి ఎంతో తోడ్పాటు అందించినందుకు జిల్లా ప్రజల తరపున ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నాం. కొడవలూరు మండలం బొడ్డువారిపాళెం వద్ద మిథానీ కర్మాగారం, వెంకటాచలంలో జాతీయ విద్య పరిశోధనా శిక్షణ మండలి, నెల్లూరులో ప్రాంతీయ పాస్‌పోర్టు సేవా కేంద్రం, కొత్తూరులో ఎఫ్‌ఎం రేడియో స్టేషన్, దగదర్తి వద్ద విమానాశ్రయం, జువ్వలదిన్నె వద్ద హార్బర్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తున్నాం. ● జిల్లా స్థూల ఉత్పత్తి ముందస్తు అంచనాల ప్రకారం 2016-17కి రూ. 46,310 కోట్లకుగానూ, స్థిర ధరల ప్రకారం రూ. 36,558 కోట్లు అంచనా వేయడమైనది. తలసరి ఆదాయం రూ.1,37,159 చేరాం. ఇది వృద్ధి రేటులో 12.35 శాతం జిల్లా సాధించగా, రాష్ట్ర వృద్ధి రేటు 11.61 శాతం మాత్రమే ఉంది. అంటే రాష్ట్ర వృద్ధి రేటును జిల్లా అధిగమించి ప్రథమ స్థానంలో నిలిచింది. ● కుటుంబ వికాసం, సమాజ వికాసం అనే ఇతివృత్తంతో అన్ని పంచాయతీల్లోనూ జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించాం. గత సంవత్సరం 64 శాతం తక్కువ వర్షపాతం లోటు కొనసాగడంతో ప్రాజెక్టుల్లో నీరు లేక ఈ ఖరీఫ్‌లో 33వేల హెక్టార్లు మాత్రమే సాగు చేయగలిగాం. శాస్త్రీయ పద్ధతిలో రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. ఉద్యాన శాఖ ద్వారా పండ్ల తోటల సంరక్షణకు, బిందు తుంపర్లు, సేద్యం అమలు చేస్తున్నాం. దేశవాళి పశు సంతతి కోసం కామధేను ప్రాజెక్టులో ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాం. మత్స్య శాఖ ద్వారా మత్స్యకారులకు రాయితీతో వలలు, ఐస్ బాక్సులు, సైకిళ్లు అందించాం. ● ఎన్టీఆర్ భరోసా ద్వారా 2.60 లక్షల మందికి పెన్షన్ల కోసం రూ.29 కోట్లు, 13లక్షల అసంఘటిత కార్మికులకు చంద్రన్న బీమా పథకం కింద నమోదు చేశాం. స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.250 కోట్లను పసుపు, కుంకుమ కింద అందించాం. ఉపాధి హామీ పథకం ద్వారా 1.28 లక్షల మందికి పని దినాలు కల్పించి రూ. 345 కోట్లు ఖర్చు చేశాం. దీంతో రాష్ట్రంలోనే జిల్లా ప్రథమంగా నిలిచింది. ఈ ఏడాది రూ. 28 కోట్ల సబ్సిడీతో 5,600 ఉచిత వ్యవసాయ సర్వీసులను రైతులకు అందించాం. ● నెల్లూరు నగరాభివృద్ధికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. తాగునీటి కోసం రూ. 513 కోట్లు, భూగర్భ డ్రైనేజీకి రూ.580 కోట్లు, అమృత్ పథకం ద్వారా రూ.82 కోట్లు ఖర్చు చేస్తున్నాం. నుడాను కొత్తగా ఏర్పాటుచేసి పాలకవర్గాన్ని నియమించాం. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పేదలకు మెరుగైన వైద్యం ఈ సంవత్సరాన్ని విద్యానామ సంవత్సరంగా ప్రకటించి పదో తరగతి ఫలితాలు మెరుగ్గా సాధించేందుకు కృషి చేస్తున్నాం. పారిశ్రామిక కారిడార్ల ద్వారా పలు పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. ● మీ భూమికి భరోసా ద్వారా భూ సమస్యలు పరిష్కరించే బృహత్తర కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టాం. ప్రభుత్వ పాలనలో పారదర్శకత, వేగం, ఖచ్చితత్వం, జవాబుదారీతనం కోసం ఈ- ఆఫీసు విధానాన్ని 197 ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రవేశపెట్టి కాగిత రహిత పాలనకు శ్రీకారం చుట్టాం.

● 4 నిమిషాలు ముందుగానే..

మంగళవారం ఉదయం 9 గంటలకు వేడుకలు ప్రారంభించాల్సి ఉండగా, మంత్రి అమరనాథ్‌రెడ్డి నాలుగు నిమిషాల ముందే జెండా ఆవిష్కరించారు. ఉదయం 8.50 నిమిషాలకు కలెక్టర్, ఎస్పీ పోలీస్ మైదానానికి రాగా, సరిగ్గా 8.56 నిముషాలకు వచ్చిన మంత్రి అమరనాథ్‌రెడ్డి వెంటనే పతాకావిష్కరణ పూర్తిచేశారు. మంత్రి ప్రసంగం, శకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పూర్తయ్యాక 473 మంది అధికారులు, ఉద్యోగులకు మంత్రి ప్రశంసాపత్రాలు అందచేశారు. అనంతరం వివిధ పథకాల లబ్ధిదారులకు రూ. 51 కోట్ల విలువైన ఆస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో కలెక్టర్ రేవు ముత్యాలరాజు, ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ, అదనపు జేసీ వెంకటసుబ్బారెడ్డి, డీఆర్వో వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



సూళ్లూరుపేట: షార్‌లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన



తడ; జాతీయజెండాలను చేతబూనిన చిన్నారులు

జాతీయ పతాక రెపరెపలు

సూళ్లూరుపేట : సారేజహాసే అచ్చా.. అంటూ దేశ భక్తి గేయాలతో స్వాతంత్ర్యదినోత్సవ సంబరాలు సూళ్లూరుపేటలో ఘనంగా జరిగాయి. మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్ పర్సన్ నూలేటి విజయలక్ష్మి పతాకావిష్కరణ చేశారు. అక్కడి గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వైస్ చైర్ పర్సన్ గరిక ఈశ్వరమ్మ, కమిషనర్ రాజగోపాల్ రావు, కౌన్సిలర్లు, బాలికోన్నత పాఠశాల చాంపియన్ స్కూల్, నారాయణ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

షార్ మెరైన్ పోలీస్ స్టేషన్‌లో : షార్ మెరైన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ నీలాసురేష్ బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎస్ఐ ప్రభాకర్‌వర్ధన్, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే సూళ్లూరుపటే రోటరీహాల్ వద్ద స్థానిక రోటరీ నిర్వాహకులు పతాకావిష్కరణ చేసి స్వాతంత్ర్యదినోత్సవాన్ని నిర్వహించారు. రోటేరియన్‌లు జీవీ సుబ్బారావు, ప్రతిమ, శాంతకుమారి, ఎంఎం శ్రీనివాసులు, కుమారస్వాములు తదితరులు పాల్గొన్నారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో, ఎంపీడీవో కార్యాలయాలలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు జరిగాయి.

మన్నారుపోలూరులో : మన్నారుపోలూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో చైర్ పర్సన్ నూలేటి విజయలక్ష్మి, ఎస్ఐ సమరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. టైనీటాట్స్ స్కూల్‌లో వేనాటి ధనంజయరెడ్డి పతాకావిష్కరణ చేసి స్వాతంత్ర్యసమరయోధుల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

బీజేపీ ఆధ్వర్యంలో : బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు స్వాతంత్ర్యవేడుకలు జరిగాయి. పతాకావిష్కరణ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఇమ్మానేని చెన్నకేశవరావు, పి. శ్రీనివాసులురెడ్డి, వి. మనోహర్, కోటయ్యగౌడ్, ఆదినారాయణ, ఎన్. శ్రీనివాసులు, ఎ. సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

పాన్‌బ్రోకర్స్ అసోసియేషన్ నివాళి : సూళ్లూరుపేట జ్యూయలర్స్, పాన్‌బ్రోకర్స్ అసోసియేషన్స్ నూతన కార్యవర్గం ఎంపిక మంగళవారం జరిగింది. అధ్యక్షుడిగా కె. భాస్కర్ ఆచారి, ఉపాధ్యక్షుడిగా సీహెచ్ శ్రీనివాసులు, కార్యదర్శిగా పి. చంద్రశేఖర్, ఉపకార్యదర్శిగా వేణు ఆచారి, కోశాధికారిగా హరిలు నియమితులయ్యారు. ఈ సందర్భంగా బస్టాండ్‌లోని గాంధీ విగ్రహానికి కార్యవర్గం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

● షార్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ చెంగయ్య పతాకావిష్కరణచేశారు.

● సీపీఐ కార్యాలయంలో మోదుగుల రమణయ్య, ఓకృష్ణ, కె. మణి, ఆనంద్‌బాబు, తదితరులు పతాకావిష్కరణచేసి మిఠాయిలు పంచిపెట్టారు.



గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న చైర్‌పర్సన్ నూలేటి, తదితరులు

● స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ ధర్మపోరాటసమితి స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు నిర్వహించింది. వై. సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నూలేటి విజయలక్ష్మి, వైస్ చైర్ పర్సన్ గరిక ఈశ్వరమ్మ, బద్దెపూడి వేణుగోపాల్‌రెడ్డి, మాలమహానాడు ఆవుల ప్రసాద్, బీటీపీ నేత కన్నంబాక మునస్వామి, ఎడీపీఎస్‌కు చెందిన కుదిరి గోపీ, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

● రైతు సేవాసహకారసంఘంలో జరిగిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో చైర్మన్ టి. పట్టాభిరెడ్డి పతాకావిష్కరణ చేశారు. హర్షవర్ధన్‌రెడ్డి, దేవారెడ్డి సుధాకర్‌రెడ్డి, జెట్టి వేణు, ఆబాక రమేష్ పాల్గొన్నారు.

● అగ్నిమాపకశాఖ కార్యాలయంలో ఫైర్ ఆఫీసర్ సుధాకర్ పతాకావిష్కరణ చేశారు.

● గురుకులపాఠశాలలో ప్రిన్సిపల్ పెంచల లక్ష్మి పతాకావిష్కరణచేసి స్వాతంత్ర్య సమరయోధుల గురించి విద్యార్థులకు వివరించారు.

జాతీయ జెండాకు తైవాన్ దేశస్థుల వందనం

తడ : 71వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు వాడవాడలా అంగరంగవైభవంగా జరిగాయి. అపాచీ పరిశ్రమలో సీఈవో, తైవాన్ దేశస్థుడు గెచిన్‌చాంగ్ జాతీయ జెండా ఎగురవేసి వందనం చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం, పున్నమి అతిథిగృహం వద్ద తహసీల్దార్ ఏడుకొండలు జెండా ఆవిష్కరించగా డిప్యూటీ తహసీల్దార్ జయజయరావు పున్నమి అతిథిగృహం మేనేజర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయంలో, బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో ఎంఈవో పూర్ణచంద్రరావు ముఖ్య అతిథిగా పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఆయనతోపాటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుప్రియ తదితరులు పాల్గొన్నారు. కస్తూర్బాగాంధీ విద్యాలయంలో గత 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపరచిన ముగ్గురు విద్యార్థులకు నగదు పోత్సాహకాలను అందించారు. వీటిని ప్రముఖకాంట్రాక్టర్ బిఎన్‌రాజు సమకూర్చారు. వీరితోపాటు ఎస్ఐ వెంకటేశ్వరరావు, ఉపమండల అధ్యక్షులు రామకృష్ణ పాల్గొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జెండాను మండల అధ్యక్షురాలు సెల్వీరమేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు. అలాగే రామాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి త్రివంగ పతాక ఆకారంలో ఉన్న కేక్‌ను కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షురాలు సెల్వీ రమేష్, టీడీపీ నేతలు టికె శ్రీనివాసన్, జయపాల్, ప్రధానోపాధ్యాయురాలు జానకి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, ఇతర విద్యాసామాగ్రితో పాటు స్వీట్‌లను పంచిపెట్టారు. అలాగే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో స్వాతి రెస్టారెంట్ వద్ద జరిగిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో ఎస్ఐ వెంకటేశ్వరరావు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుణసుందరి రామమూర్తి, స్వాతి రెస్టారెంట్ ఎండీ రమణారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీసిటీలో : శ్రీసిటీలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో సూళ్లూరుపేట సివిల్ జడ్జి సి. హరిత ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. శ్రీసిటీ సెక్యూరిటీ సిబ్బంది గౌరవవందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ రమేష్‌కుమార్, జనరల్ మేనేజర్ సన్యాసిరావు, సెక్యూరిటీ చీఫ్ ఆల్తాఫ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు పోత్సాహకాలు : మండల పరిధిలోని చిన్నమాంబట్టు ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వాతంత్ర్యదినోత్సవం వేడుకలు 10వ తరగతి సాధించిన విద్యార్థిని ఎం. హర్షిణికి సర్పంచ్ వేనాటి రాజారెడ్డి రూ.5వేల నగదు అందజేశారు.



జెండా వందనం చేస్తున్న అపాచీ పరిశ్రమ సీఈవో

మద్యం గొలుసు దుకాణంపై దాడి

మనుబోలు : స్థానిక కోదండరామపురంలోని ఓ మద్యం గొలుసు దుకాణంపై మంగళవారం ఎక్సైజ్ పోలీసులు దాడి చేశారు. గూడూరు ఎక్సైజ్ సీఐ ప్రసాద్‌రెడ్డి అందిన ముందస్తు సమాచారం మేరకు డ్రైడే సందర్భంగా పల్లెలో తనిఖీల్లో భాగంగా కోదంమరాపురం గొలుసుదుకాణంపై దాడి చేశారు. ఎనిమిది మద్యం సీసాలు స్వాధీనం చేసున్నారు. దుకాణ నిర్వాహకుడు తోకలపూడి భాస్కర్‌ను అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న సీసాలపై ఈఐఎల్ నెంబర్లు చించివేయడంతో మద్యం ఏ లైసెన్సు దుకాణంనుంచి తెచ్చారనేది తెలియలేదు.

వీరుల త్యాగఫలం.. స్వాతంత్ర్యదినం

పొదలకూరు: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో మంగళవారం స్వాతంత్ర్యదినోత్సవాన్ని ప్రజలు జరుపుకున్నారు. పాఠశాలల్లో తివర్ణ పతాకాన్ని ఎగురవేసి పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అన్నదాల నిర్మలానందబాబా, పోలీస్‌స్టేషన్‌లో సీఐ ఏ శివరామకృష్ణారెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కోనం బ్రహ్మయ్య, పంచాయతీ కార్యాలయంలో సర్పంచు తెనాలి నిర్మల, డాన్‌బోస్కో ఇంగ్లీషు మీడియం పాఠశాలలో విశ్రాంత ఉపాధ్యాయుడు వాకాటి వెంకురెడ్డి, గాయత్రీ విద్యామందిర్‌లో కరస్పాండెంట్ చైతన్యకుమార్, శ్రీసాయినాథ్ హైస్కూల్‌లో కరస్పాండెంట్ మురళీకృష్ణారెడ్డి, చైతన్యస్కూల్‌లో కరస్పాండెంట్ పార్వతీసుధాకర్‌రాజు జాతీయ జెండాను ఎగురవేశారు. నాగార్జున హైస్కూల్‌లో ప్రిన్సిపాల్ ఎన్ లక్ష్మీదుర్గ, తాటిపర్తి జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రవిప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేసి సంబరాలు చేసుకున్నారు. స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురష్కరించుకొని విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నిర్మలానందబాబా మాట్లాడుతూ వీరుల ప్రాణత్యాగ ఫలమే నేటి ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యం అన్నారు.

పొదలకూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్యదినోత్స వేడుకల్లో భాగంగా జడ్పీ కో-ఆప్షన్ మెంబర్ షేక్ చాంద్‌బాషా జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి ప్రధానోపాధ్యాయురాలు జాయిస్ జులియా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషోద్యమ సమితి అధ్యక్షుడు అచ్యుత మణి తదితరులు పాల్గొన్నారు.

విరువూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆ గ్రామ సర్పంచు బచ్చల సురేష్‌కుమార్‌రెడ్డి జాతీయజెండారు ఎగురవేశారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహింరాఉ. పాఠశాల నుంచి 2017 మార్చి నెలలో జరిగిన పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బట్టంశెట్టి వెంకటకృష్ణయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, కోడలు బట్టంశెట్టి వెంకటేశ్వర్లు, వరలక్ష్మీ మూడువేల నగదు ప్రోత్సాహకాన్ని అందించారు.

బిరదవోలు ప్రాథమికోన్నత, బ్రాహ్మణపల్లి ప్రాథమిక పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రావుల దశరథరామయ్యగౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, విశ్రాంత ఉపాధ్యాయుడు షేక్ జిలానీబాషా, బడుగు రమణయ్య, రావుల ఆనంద్‌గౌడ్, కోసూరు పెంచలయ్య, నక్కా మూర్తి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ప్రభగిరిపట్నంలో శ్రీశాంతిమార్గ సొసైటీ నిర్వాహకులు డాక్టర్ శ్యామ్‌థన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

పొదలకూరు మండలంలోని నావూరుపల్లి ఎస్సీ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అమెరికాలోని షేక్ మునీర్‌బాషా సౌజన్యంతో విద్యార్థులకు గ్రామ సర్పంచు తలచీరు అరుణాప్రసాద్ ద్వారా దుస్తులు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా ఎంఈవో బాలకృష్ణారెడ్డి జాతీయజెండాను ఎగురవేశారు. విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగడమే జాతీయ నాయకులకు నిజమైన నివాళి అని ఎంఈవో అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని షేక్ మమూల, ఉపాధ్యాయులు ఎన్ మహదేవయ్య, షేక్ సుభాన్, ఎస్ఎంసీ చైర్మన్ ఎన్ పెంచలనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.


పొదలకూరులో తహసీల్దార్ జెండా ఆవిష్కరణ


టీపీగూడూరులో ఎంపీడీవో హేమలత


మనుబోలులో తహసీల్దారు లీలారాణి

తోటపల్లిగూడూరు : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో హేమలత, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు పుల్లయ్య, పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ రాజు, స్టేట్‌బ్యాంకులో మేనేజర్ వెంకటేశ్వర్లు జాతీయ జండాను ఎగురవేశారు. మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాలలో ప్రధానోపాధ్యాయులు, కార్యదర్శులు జాతీయ జెండా ఎగరవేసి పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు. తహసీల్దారు మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల ఫలమే మన స్వేచ్ఛ, స్వతంత్రం అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు మన్నెం చిరంజీవిగౌడ్, టీడీపీ మండల అధ్యక్షుడు బొమ్మి సురేంద్ర, నాయకులు చిల్లకూరు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, గండవరపు సేతు రామిరెడ్డి, పాకం వెంకయ్య, కొణతం రఘుబాబు, ఇంగిరాల శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ తహసీల్దారుగా పుల్లయ్య

స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ తహసీల్దారుగా తోటపల్లిగూడూరు తహసీల్దారు పుల్లయ్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్‌ప్రాసెసింగ్, అగ్రిబిజినెస్, కామర్స్ అండ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ మంత్రి ఎన్. అమరనాథ్‌రెడ్డి నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో కెల్లా తోటపల్లిగూడూరు మండలం ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దడంలో తహసీల్దారు కృషికి ఈ గౌరవం దక్కింది. కోడూరు పంచాయితీ బిట్ -2 రెవెన్యూ గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు ఉత్తమ వీఆర్‌వోగా అవార్డు అందుకున్నారు.

వెంకటాచలం: స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలల్లో జాతీయ జండాను ఆవిష్కరించారు. పరస్పర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. మిఠాయిలను పంచుకున్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అరుణ జెండా ఎగురవేశారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు సోమ్లానాయక్, పోలీసు స్టేషన్‌లో సీఐ శ్రీనివాసులురెడ్డి, స్వర్ణభారత్ ట్రస్టులో ఆ సంస్థ డైరెక్టర్ కోటేశ్వర్రావు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. సర్వేపల్లి, పూడిపర్తి జడ్పీ హైస్కూల్స్ విద్యార్థుల స్వాతంత్ర్య సమర యోధుల వేషాలు అలరించాయి.

మనుబోలు : ఎందరో మహానుభావుల త్యాగపలమే ఈ స్వాతంత్ర్యమని తహసీల్దార్ బీ లీలారాణి అన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవం నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లీలారాణి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అనితమ్మ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ. శ్రీనివాసరెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఏడుకొండలు, పంచాయతీ కార్యాలయంలో సర్పంచు పద్మమ్మ మువ న్నెల జెండాను ఆవిష్కరించారు. అధికారులు స్వాతంత్ర సమరయోధులు దేశానికి అందించిన సేవలు, స్వాతంత్రం తెచ్చిన విధానాన్ని వివరించారు. చిన్నారులు దేశభక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో ముజిబున్నీసా, వీఆర్‌వోలు నాగార్జునరెడ్డి, శ్రీనివాసులు నాయుడు, చంద్రశేఖర్, ఉప సర్పంచు దండు చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వెంకటాచలంలో ఎస్ఐ శ్రీనివాసులురెడ్డి



ముత్తుకూరులో కేఎస్ఎస్‌పీఎల్ సెక్యూరిటీ సిబ్బంది

శ్రీకృష్ణ సత్యభామ రుక్మిణీ కల్యాణం

ముత్తుకూరు: ముత్తుకూరు కృష్ణమందిరంలో మంగళవారం శ్రీకృష్ణ సత్యభామ, రుక్మిణీ కల్యాణం వైభవంగా నిర్వహించారు. కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా టీఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్, ముత్తుకూరు యాదవ యూత్ ఆధ్వర్యంలో కళ్యాణోత్సవం వేడుకగా జరిపారు. స్వామి వారిని పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కల్యాణోత్సవ అనంతరం ఊరేగింపు నిర్వహించారు. భజన, కోలాటాల ప్రదర్శనతో ఆలయ ప్రాంగణం కోలాహలంగా మారింది. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఈదూరు రామమోహన్‌రెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు. కృష్ణపట్నం కృష్ణమందిరంలో కల్యాణోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు.

యువత అభివృద్ధితోనే దేశప్రగతి

ముత్తుకూరు: యువత అభివృద్ధి చెందినప్పుడే దేశ ప్రగతి సాధ్యమని కృష్ణపట్నం కోస్టుగార్డు కమాండెంట్ పీఆర్ లోచన్ పేర్కొన్నారు. ముత్తుకూరు మండలం గోపాలపురంలోని కేఎస్ఎస్‌పీఎల్ ప్రాంగణంలో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. యువతకు అవసరమైన నైపుణ్య శిక్షణ ఇస్తూ, మెరుగైన ఉపాధి అవకాశాలను పొందేలా కృష్ణపట్నం పోర్టు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. దేశ నాయకులు, సరిహద్దు జవానుల త్యాగం వల్లే మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామన్నారు. కృష్ణపట్నం పోర్టు సీఈవో అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పోర్టు సీఈవో అనిల్‌కుమార్ పిలుపునిచ్చారు. కోస్టుగార్డు కమాండెంట్ పీఆర్ లోచన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సీవీఆర్ ప్రాంగణంలో పోర్టు సెక్యూరిటీ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కేఎస్ఎస్‌పీఎల్ ఆధ్వర్యంలో సిబ్బంది, శునకాల విన్యాసాలు అబ్బురపరిచాయి. ఈ వేడుకల్లో రాజేంద్రప్రసాద్, ఆశీష్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాష్టమి వేడుకలు

పొదలకూరు: స్థానిక గీతామందిరంలో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకష్ణ జన్మాష్టమి నిర్వహించారు. గోపూజ చేశారు. భజనలు, విష్ణుసహస్రనామ పారాయణం చేశారు. స్వామి వారికి పల్లకీసేవ జరిపించారు. రాత్రికి గ్రామోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో లక్కాకుల ఆనందరావు, చింతగింజల చినసుబ్రహ్మణ్యం, రాచపూటి ధనుంజయరావు, గంగవరపు వేణుగోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. విరువూరులో మార్కేండేయ స్వామి ఆశ్రమంలో కృష్ణాష్టమి సందర్భంగా విశేష పూజలు హోమాలు నిర్వహించారు.

ఆటోలపై అక్రమ కేసులు తగదు

మనుబోలు : జిల్లాలో ఆటోకార్మికులపై అక్రమ కేసులు బనాయించి వేధిస్తున్నారని జిల్లా ఆటో కార్మిక సంఘం అధ్యక్షుడు వీవీ రమణయ్య అన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో వీరంపల్లి ఆటో స్టాండ్ కార్మికులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ఒక ఆటో 60 కి.మీ దూరం ప్రయాణించవచ్చున్నారు. జాతీయరహదారిపై తిరగవద్దంటున్నారని, అక్రమ కేసులు పెట్టి అపరాధ రుసుము వసూలు చేస్తున్నారన్నారు. ఈ సమస్యపై ఇప్పటికే కలెక్టర్‌తో చర్చించామన్నారు. అయినప్పటికీ పరిస్థితిలో మార్పు లేదన్నారు. ఆర్టీసీ నష్టాలకు ఆటోలు కారణమనడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి రమేష్, ఆటో కార్మిక సంఘం నాయకుడు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ముత్తుకూరు ఉపాధ్యాయుడికి అవార్డు

ముత్తుకూరు: కళారంగంలో కృషికి గుర్తింపుగా ముత్తుకూరుకు చెందిన ఉపాధ్యాయుడు సోమా పద్మారత్నం అవార్డు అందుకున్నారు. ఏడాదిలో వందకు పైగా సూక్ష్మ చిత్రాలతో సామాజిక, సాంస్కృతిక అంశాలపై అవగాహన కల్పించిన చిత్రకారుడు పద్మారత్నాన్ని కలెక్టరు ముత్యాలరాజు అభినందించారు.

విద్యాభివృద్ధికి కృషి

విద్యాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ముత్తుకూరు జడ్పీటీసీ సభ్యుడు నెల్లూరు శివప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం బ్రహ్మదేవం జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, కొత్తపల్లి రమేషకుమార్, దీనయ్య, సుబ్రమణ్యం, ఆలిముత్తు, తదితరులు పాల్గొన్నారు. ముత్తుకూరు మండలంలోని అన్ని పాఠశాలల్లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

ప్రతిభ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు

కలువాయి : గత ఏడాది పదో తరగతిలో 9 పైగా జీపీఏ సాధించిన 31 మంది విద్యార్థులకు స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేశారు. జడ్పీటీసీ బి.అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ ఎస్.సంపూర్ణమ్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు టీపీ.నరసింహులు, అరుణకుమారి, ఇషాక్‌లను సన్మానించారు. ఎంఈవో సుధీర్‌బాబు, హెచ్‌ఎం. ఎస్.జనార్దన్ రెడ్డి, సర్పంచు చల్లా ఇందిర, ఎంపీటీసీ భాగ్యమ్మ పాల్గొన్నారు.


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సర్పంచు వేపమాను చెంచమ్మ

డక్కిలి: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పోలంరెడ్డి వెంకటరెడ్డి, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు సయ్యద్ మునీర్‌బాషా, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ మరిదినాయుడు, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి కమిటీ ఛైర్మన్ చెలికం బాస్కరరెడ్డి, డీవడ్డిపల్లి హైస్కూల్లో సర్పంచు వేపమాను చెంచమ్మ, డక్కిలి హైస్కూల్లో జడ్పీటీసీ ఏలేశ్వరం రామచంద్రయ్యనాయుడు, వెంబులూరు ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం దూడల పెంచలయ్య, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ జయభారతి, కమ్మపల్లి హైస్కూల్లో వెంకటమ్మ జండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. అలాగే డీ వడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచు వేపమాను చెంచమ్మ జండా ఆవిష్కరించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం ఈ పాఠశాల నుంచి బదిలీ అయిన 8 మంది ఉపాధ్యాయులను సర్పంచు సన్మానించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్యం కోసం పలువురు చేసిన పోరాటాలు, త్యాగాలను కొనియాడారు.


చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు


వెంకటగిరి: జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కురుగొండ్ల


వెంకటగిరి: జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినుల నృత్య ప్రదర్శన


వెంకటగిరి: వంద మీటర్ల జాతీయ జెండా ప్రదర్శిస్తున్న శ్రీ చైతన్య విద్యార్థులు

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

- వాడవాడలా స్వాతంత్ర్య వేడుకలు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- దేశభక్తి చాటిన విద్యార్థులు

వెంకటగిరి: నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో 71వ స్వాతంత్ర్య దిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఆయా మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జెండా ఎగురవేశారు. పలుచోట్ల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా అవి ఎంతోగానో ఆకట్టుకున్నాయి. దేశభక్తి గీతాలాపనలు చేశారు. అలాగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలతో పాటు కృష్ణాష్టమి వేడుకలను కూడా అత్యంత వైభవంగా జరుపుకొన్నారు.

వెంకటగిరి పట్టణంలోని మార్కెటింగ్ కార్యాలయం వద్ద, జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కురుగొండ్ల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జాతీయ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. భారతీయులకు స్వాతంత్ర్యం తీసుకువచ్చిన వీరుల త్యాగాలను వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ ఛైర్మన్ పులుకొల్లు రాజేశ్వరరావు, కేవీకే ప్రసాద్ నాయుడు, జడ్పీటీసీ దట్టం గురునాధం, నాయకులు మంకు ఆనంద్, శ్రీరామదాసు గంగాధర్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పుల్లయబడిలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ దొంతు శారద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు వంద మీటర్ల జాతీయ జండాను ప్రదర్శించారు.


రాపూరు : విద్యార్థుల విన్యాసాలు

రాపూరు: స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదుట పోలీసులు కవాతు నిర్వహించారు. పెంచలకోన క్షేత్రంలో ఆలయ ట్రస్టీ సోమయ్యయాదవ్ జెండాను ఎగురవేశారు. ట్రస్టీ పాయసం గోపాల్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు. బండేపల్లిలో పాఠశాలలో సేవా భారత్ అధినేత బండికృష్ణారెడ్డి సమదుస్తులు అందించారు. గోనుపల్లి పాఠశాలలో సర్పంచు [illegible] శారదమ్మ విద్యార్థులకు ఉచితంగా పెట్లు, గ్లాసులు అందించారు. కండలేరు గురుకులంలో విద్యార్థుల విన్యాసాలు అలరించాయి. జేప పురంలో సాహసం సంస్థ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. టెంకాయల చిరు వ్యాపారి నాగార్జున త్రివర్ణపతాక దుస్తుల్లో ఆకట్టుకున్నాడు.


జెండా వందనం చేస్తున్న నళినమ్మ

కలువాయి : మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండా ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఎస్.సంపూర్ణమ్మ, జడ్పీ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ బి.అనిల్‌కుమార్‌రెడ్డి, పంచాయతీ కార్యాలయంలో సర్పంచు చల్లా ఇందిర, కుల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సర్పంచు బూపతి కొండయ్య జెండా ఎగురవేశారు. మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరం సతీమణి నళినమ్మ పంచాయతీ పరిధిలోని అన్ని పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కుల్లూరు మెయిన్ ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయురాలు రమణమ్మను నళినమ్మ సన్మానించారు. కలువాయి జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన జండా వందనం చేశారు. కలువాయి ఎస్సీ బాలుర, బాలికల ప్రభుత్వ వసతి గృహాల్లో పొదలకూరు ఏఎస్‌డబ్ల్యూ డి.నరసింహారెడ్డి జెండా ఎగురవేశారు.

షార్ట్‌సర్క్యూట్‌తో గోదాము దగ్ధం

వెంకటగిరి(టౌన్): పట్టణంలోని రాజావీధిలో ఉన్న మహారాజా బేకరి గోదాములో మంగళవారం జరిగిన షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైంది. రోజు మాదిరిగానే స్వీట్స్ తయారీ చేస్తున్నారు. సిబ్బంది వారి వారి పనుల్లో ఉన్నారు. అయితే పొగ గొట్టాల మధ్య ఎలుకలు కరెంటు తీగలను కొరికివేయడంతో షార్ట్‌సర్క్యూట్ అయి ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపులోకి తెచ్చారు. సుమారు రూ. 60 వేల నష్టం ఉంటుందని బాధితులు పేర్కొన్నారు.

పారిశుధ్య మెరుగునకు ఏకగ్రీవ తీర్మానం

డక్కిలి: గ్రామంలో పారిశుధ్యం మెరుగుపర్చేందుకు ఏకగ్రీవ తీర్మానం చేశారు. మంగళవారం వెంబులూరు గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో పారిశుధ్యం, మరుగుదొడ్ల నిర్మాణం వంటి అంశాలపై ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో వ్యక్తిగత పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్మించుకోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుకి మంచి స్వచ్ఛమైన పాలనను అందిస్తామని పంచాయతీ కార్యదర్శి అపర్ణ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, స్థానిక నేతలు పాయసం ఈశ్వరయ్య, ఆలూరు దామోదరనాయుడు గ్రామస్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. నీరు-చెట్టు పథకం ద్వారా చేపట్టే పనులు నాణ్యతగా జరిగేలా గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం చేశారు.

ఉత్తమ వైద్యుడిగా డాక్టర్ పెంచలయ్య


అవార్డు అందుకుంటున్న పెంచలయ్య

వెంకటగిరి: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ పెంచలయ్యకు రాష్ట్ర మంత్రి అమర్‌నాథరెడ్డి, కలెక్టర్ ముత్యాలరాజు చేతుల మీదుగా ఉత్తమ వైద్యులుగా మంగళవారం అవార్డు అందుకున్నారు. నెల్లూరులో జరుగుతున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా డాక్టర్ పెంచలయ్య అందించిన ఉత్తమ వైద్యసేవలు పురస్కరించుకొని ఆయన అవార్డు అందుకోవడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు.

వెంకటగిరి(టౌన్): మండల పరిధిలోని 9వ బెటాలియన్‌లో అడిషనల్ కమాండెంట్ ఈవీ రమణారావు ఆధ్వర్యంలో జాతీయ పతాకం ఎగురవేశారు. వెలమపాళెంలోని గాంధీ విగ్రహానికి వైసీపీ పట్టణ కన్వీనర్ గుమ్మళ్లపు డిల్లీబాబు ఆధ్వర్యంలో పూలమాల వేసి, జాతీయ పతకాన్ని ఎగుర వేశారు. తూర్పువీధిలోని గ్రంథాలయం వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి మేరువ సురేంద్ర ఆధ్వర్యంలో పూలమాలలు వేసి స్వాతంత్ర్యం గురించి కొనియాడారు. కర్రకమ్మ వీధిలోని బ్రాహ్మణ సేవా సంఘంలో ఆధ్వర్యంలో జెండా ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ పీఎన్‌డీ ప్రసాద్, వైసీపీ నాయకులు నక్కా వెంకటేశ్వర్లు, గిరిరెడ్డి, కళ్యాణి, మధు, రాజామణి, రాజారెడ్డి, వెంకటేశ్వర్లు, చిరంజీవి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


జెండా ఎగురవేస్తున్న అడిషనల్ కమాండెంట్ రమణారావు

సైదాపురం: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మునిలక్ష్మి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో విజయకుమార్, తురిమెర్ల గ్రామ జడ్పీ హైస్కూల్‌లో జడ్పీ వైస్‌ఛైర్‌పర్సన్ పొట్టెళ్ల శిరీషా, సైదాపురం, గ్రిద్దలూరు పీహెచ్‌సీల్లో పీహెచ్‌సీల అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌లు మేకల కృష్ణంనాయుడు, పాములూరు శ్రీనివాసులు నాయుడు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఏడుకొండలు జాతీయ జెండా విష్కరణ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. తురిమెర్ల గ్రామ జడ్పీ హైస్కూల్‌లో 10వ తరగతిలో పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన మొదటి బహుమతి గుణశేఖర్‌కు రూ. 2 వేలు నగదు, రెండో బహుమతి వంశీకృష్ణకు రూ.1,000 జడ్పీ వైస్ ఛైర్‌పర్సన్ శిరీషా చేతుల మీదుగా అందజేశారు. సైదాపురం జడ్పీ హైస్కూల్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు వైకాపా జిల్లా ట్రేడ్ యూనియన్ కార్యదర్శి నోటి రమణారెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు.


విద్యార్థికి నగదు బహుమతి అందిస్తున్న జడ్పీ వైస్ ఛైర్‌పర్సన్ శిరీషా

బాలాయపల్లి: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు స్థానిక తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయం, జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఎంపీపీ శింగం శెట్టిబాస్కర్‌రావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ నాగరాజు, ప్రైవేటు కళాశాలల్లో ఎస్సీ బాలికల వసతి గృహంలో సర్పంచు రాయి మాస్తాన్‌నాయుడు, పీహెచ్‌సీలో సీహెచ్‌వో డాక్టర్ ప్రసాద్, తదితర కార్యాలయాల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై. వెంకటేశ్వర్లురావు, తహసీల్దార్ పీ.రాంబాబు, వైస్ ఎంపీపీ రాయి రమేష్‌చౌదరి, ఎంఈవో చలపతి రావు, ఆర్‌డబ్ల్యూ ఏఈ వెంకటేశ్వర్లు, హెచ్ఎం స్వరాజ్యలక్ష్మి, ఆర్ఐ శిరీషా పాల్గొన్నారు.

పోలేరమ్మ సేవలో బెంగళూరు సిటీ జేసీ

వెంకటగిరి: వెంకటగిరి గ్రామశక్తి పోలేరమ్మను మంగళవారం బెంగళూరు సిటీ జేసీ రంగనాథ్ దర్శంచుకొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మాజీ ఛైర్మన్ పులిప్రసాద్‌రెడ్డి ఆయనను శాలువాతో సత్కరించారు.


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న బెంగళూరు సిటీ జేసీ రంగనాథ్

గీతా పారాయణం

సైదాపురం: మండల పరిధిలోని ఊటుకూరులో జరుగుతున్న గీతా మందిరంలో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా మంగళవారం గీతా పారాయణం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు హరేరామ హరేకృష్ణ అంటూ భజనలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.